ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం 15.04.2026 | సంపుటి : 12 సంచిక : 266 | పేజీలు : 12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370
హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

సామాన్యుని స్వరం
JANAMSAKSHI TV



## ఏకపక్ష నిర్ణయానికి మేం ఒప్పుకోం

డీలిమిటేషన్‌పై రాష్ట్రంలోని ప్రతి కుటుంబం వీధుల్లోకి వచ్చి పోరాటం చేస్తుంది

తమిళనాడు సీఎం స్టాలిన్ వార్నింగ్

ఉత్తరాది, దక్షిణాది అంటూ

## విభేదాలు సృష్టించడం సరికాదు

ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా?

సీఎం రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి

జగిత్యాల కాంగ్రెస్ ముఖ్య నాయకులతో

## సీఎం భేటీ

- మేం ఎప్పుడూ జీవన్ రెడ్డిని తక్కువ చేసి చూడలేదు
- 2023 ఎన్నికల్లో ఆయన గెలుపు కోసం అంతా కష్టపడ్డామని వెల్లడి

వివరాలు 2వ పేజీలో..

# డీలిమిటేషన్‌పై అఖిలపక్షం ఏర్పాటు చేయండి

ప్రోరాటా పద్ధతిలో పెంచే ప్రాతిపాదనతో దక్షిణాదికి నష్టం

"గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసింది. గతంలో చేసిన అప్పులు చెల్లిస్తూ తప్పులు సరిదిద్దుతూ పాలన సాగిస్తున్నాం. వెనుక నుంచి గోతులు తవ్వేవారిని మీరే ఏదో ఒకటి చేయకపోతే నష్టం జరుగుతుంది. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోంది"

- సీఎం రేవంత్ రెడ్డి,



- మహిళా బిల్లుతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దు
- మహిళా బిల్లులను తక్షణమే అమలు చేయాలి
- డీ లిమిటేషన్‌పై విస్తృత చర్చ జరపాలి
- ప్రధాని మోడీకి సీఎం రేవంత్ బహిరంగ లేఖ
- కలిసి పోరాడుదాం
- దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక,కేరళ,ఏపీ, పుదుచ్చేరి ముఖ్యమంత్రులకు సీఎం రేవంత్ లేఖలు

**హైదరాబాద్(జనంసాక్షి):** లోక్‌సభ సీట్లను ప్రోరాటా పద్ధతిలో పెంచే ప్రతిపాదన దక్షిణాది రాష్ట్రాలకు నష్టం చేస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రధాన మంత్రి తో పాటు దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలు రాశారు. దక్షిణాది రాష్ట్రాలు కలిసి కట్టుగా దీనికి వ్యతిరేకంగా నిలబడాలని తమిళనాడు, కర్ణాటక, ఏపీ, కేరళ, పుదుచ్చేరి ముఖ్యమంత్రులకు లేఖలు రాశారు. లోక్‌సభ సీట్లను ప్రోరాటా పద్ధతిలో పెంచే ప్రతిపాదన దక్షిణాది రాష్ట్రాలకు నష్టం చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాలు దీనికి వ్యతిరేకంగా నిలబడాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ కు లేఖ రాశారు. మహిళల రిజర్వేషన్, డిలిమిటేషన్, లోక్‌సభ సీట్ల పెంపు అనే మూడు వేర్వేరు అంశాలను


మిగతా 2లో..



## అంబేడ్కర్ ఆశయాలే మా ప్రభుత్వ విధానాలు

- పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసింది
- గతంలో చేసిన అప్పులు చెల్లిస్తూ తప్పులు సరిదిద్దుతూ పాలన సాగిస్తున్నాం
- దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు
- బలమైన దేశంగాఎదగడానికి బాబాసాహెబ్ కృషి
- తెలంగాణలో దళితులు అభ్యున్నతికి పెద్దపీట
- డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి

2 లో..



# లోక్‌సభ స్థానాలు 850కు పెంపు!

డీలిమిటేషన్‌పై కమిషన్ ఏర్పాటు చేయనున్న కేంద్రం

- మహిళా రిజర్వేషన్ల అమలుకు కేంద్రం సిద్ధం
- దేశంలోని చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు
- 2011 జనాభా లెక్కల ప్రకారమే ఎంపీ సీట్ల పెంచాలని బిల్లులో ప్రతిపాదించిన కేంద్రం
- 16న లోక్‌సభలో ప్రవేశపెట్టనున్న కేంద్రం



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** దేశంలో మహిళా రిజర్వేషన్లను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే మూడు కీలక బిల్లులను ఈనెల 16న లోక్‌సభలో ప్రవేశపెట్టనుంది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్ 131వ రాజ్యాంగ చట్ట సవరణ బిల్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ బిల్లుల ద్వారా లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల సీట్ల పునర్విభజన జరగనుంది. లోక్‌సభలో ప్రస్తుతం 543 స్థానాలు ఉండగా ఆ సంఖ్యను గరిష్టంగా 850కి పెంచే అవకాశం ఉంది. ఇందులో రాష్ట్రాలకు 815 స్థానాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మరో 35 సీట్లు కేటాయించనున్నారు. తర్వాత ఈ చట్ట ప్రకారం లోక్‌సభ నియోజకవర్గాలపై డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేయనుంది. సుప్రీం కోర్టు ప్రస్తుత లేదా మాజీ న్యాయమూర్తి స్థాయి వ్యక్తి ఛైర్మన్‌గా ఈ కమిషన్ ఏర్పాటు కానుంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ లేదా ఆయన ప్రతినిధి, సంబంధిత రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రతినిధి సభ్యులుగా ఉంటారు. కమిషన్‌కు సహయ, సహకారాలను అందించేందుకు ప్రతి రాష్ట్రం నుంచి 10 మందిని సభ్యులుగా తీసుకుంటారు. ఆ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించే ఐదుగురు లోక్‌సభ సభ్యులు, ఐదుగురు శాసనసభ సభ్యులను సంబంధిత సభల

మిగతా 2లో..

# సమ్మెయోచన విరమించండి

- చర్చలకు తలుపులు తెరిచే ఉన్నాయి
- ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం వినతి



**హైదరాబాద్(జనంసాక్షి):** ఆర్టీసీ పరిరక్షణ – ప్రజల ప్రయోజనాల దృష్ట్యా సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించు కుందామని సంస్థ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సమస్యలు చెప్పుకోవడానికి తమ తలుపులు తెరిచే ఉన్నాయి.. ఎవరైనా వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చునని ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల అంశాలు ప్రభుత్వ పరిధిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్టీసీ విలీనానికి సంబంధించి ఏర్పాటు చేసిన కమిటీ పని చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమ డిమాండ్ల నెరవేరని పక్షంలో ఏప్రిల్ 22వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు

మిగతా 2లో..



## ట్రంప్‌కు మోదీ ఫోన్

- 40 నిమిషాల పాటు సాగిన చర్చలు
- పశ్చిమాసియాలో తాజా పరిస్థితులపై చర్చ
- ఇరువురి మధ్య ఫలవంతమైన సంభాషణ
- అమెరికా రాయబారి సెర్గియో గోర్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** అమెరికా–ఇరాన్ మధ్య శాంతి చర్చల కోసం ప్రయత్నాలు జరుగుతున్న వేళ ప్రధాని నరేంద్ర మోదీ, అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఫోన్లో మాట్లాడారు. సుమారు 40 నిమిషాల పాటు ట్రంప్‌తో పలు అంశాలపై చర్చించారు. పశ్చిమాసియాలో పరిస్థితులపై మోదీ మాట్లాడారు. అమెరికా–ఇరాన్ కాల్పుల విరమణ తర్వాత ట్రంప్‌తో మోదీ ఫోన్లో మాట్లాడటం ఇదే తొలిసారి. ట్రంప్ తనకు ఫోన్ చేసినట్టు ప్రధాని మోదీ ఎక్స్?లో పోస్ట్ చేశారు. 'నా మిత్రుడు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి నాకు ఫోన్ కాల్ వచ్చింది. వివిధ రంగాలలో మన ద్వైపాక్షిక సహకారంలో సాధించిన గణనీయమైన

మిగతా 2లో..

శాంతి చర్చలకు సంబంధించి


# బాల్ ఇంకా ఇరాన్ కోర్టులోనే



- భవిష్యత్తు చర్చలపై జేడీ వాన్స్ కీలక వ్యాఖ్యలు
- త్వరలోనే మరోసారి చర్చలు: పాకిస్తాన్
- అమెరికా– ఇరాన్ మధ్య మధ్యవర్తిత్వానికి సిద్ధం: రష్యా
- అమెరికా దిగ్బంధనాన్ని తప్పించుకొని.. హర్మూజ్ దాటిన రెండు వేర్వేరు దేశాల నౌకలు

**వాషింగ్టన్(జనంసాక్షి):** ఇరాన్‌తో శాంతి చర్చలపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తు చర్చలకు సంబంధించి బాల్ ఇరాన్ కోర్టులోనే ఉందన్నారు. పాకిస్థాన్‌లో ఇరుదేశాల మధ్య ఇటీవల జరిగిన చర్చలు విఫలమైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తదుపరి చర్చలకు తలుపులు ఇంకా తెరిచే ఉన్నాయని వాన్స్ స్పష్టం చేశారు. జేడీ వాన్స్ ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. 'ఇప్పుడు బంతి పూర్తిగా ఇరాన్ కోర్టులోనే ఉంది. చర్చలకు సంబంధించి తర్వాత ఏం జరగాలనేది వారే నిర్ణయిస్తారని నేను నమ్ముతున్నా' అని అన్నారు. ఇటీవల జరిగిన చర్చలు సానుకూలమైనవిగా అభివర్ణించారు. చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడంతో సహా యూఎస్ ప్రాధాన్యతల గురించి స్పష్టం చేసేందుకు అవి సహాయపడ్డాయన్నారు. ఇందులో తాము గణనీయమైన పురోగతి సాధించామన్నారు. ఇరాన్ ప్రతినిధులు ఒక ఒప్పందాన్ని ఖరారు చేయలేకపోవడంతో చర్చలు అర్ధంతరంగా ముగిశాయన్నారు. ఇస్లామాబాద్ చర్చల నేపథ్యంలో ఇరాన్‌లో ఎవరు పెత్తనం చెలాయిస్తున్నారనే దానిపై తమకు ఓ అవగాహన వచ్చిందన్నారు. చర్చలకు వచ్చిన ఇరాన్ బృందం ఒప్పందానికి సంబంధించి తుది నిర్ణయం తీసుకోలేరని స్పష్టమైందన్నారు. తమ ప్రతిపాదనలను వారి సుప్రీం నేత దృష్టికి తీసుకెళ్లేందుకు వారు టెహ్రాన్‌కు తిరిగి వెళ్లాల్సి వచ్చిందన్నారు. భవిష్యత్తు చర్చలు ఇరాన్ చేతిలోనే ఉన్నప్పటికీ.. సైనికపరంగా అమెరికానే పైచేయి సాధించిందన్నారు.

మిగతా 2లో..



## ఇరాన్,చైనా ద్వైపాక్షిక సంబంధాల్లో జోక్యం చేసుకోవద్దు

- అమెరికాకు చైనా స్ట్రాంగ్ వార్నింగ్
- పశ్చిమాసియా ఉద్రిక్తతలు తగ్గడానికి చైనా నాలుగు పాయింట్ల ప్రతిపాదన
- అబుదాబి క్రౌన్‌ప్రిన్స్ మహమ్మద్ బిన్ జాయేద్‌తో జిన్‌పింగ్ భేటి

**బీజింగ్(జనంసాక్షి):** అమెరికాకు చైనా స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఇరాన్‌తో తమకున్న ద్వైపాక్షిక సంబంధాల విషయంలో జోక్యం చేసుకో వద్దని హెచ్చరించింది. ఇదే క్రమంలో హర్మూజ్ జలసంధిని దిగ్బంధిం చాలన్న అగ్రరాజ్యం నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుబట్టింది.

మిగతా 2లో..

## ఇజ్రాయెల్‌తో చర్చలు వద్దు

లెబనాన్‌కు హెజ్‌బొల్లా సూచన

2 లో..

# తారెత్తిస్తున్న ఎండలు

తెలంగాణలో 42 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు

ఉదయం 9 గంటల నుంచే భానుడు భగభగ • పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే భానుడు భగభగమంటున్నాడు. రాష్ట్రంలో వివిధ చోట్ల 42 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇవాళ ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్‌తోపాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్ జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఇవాళ ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్.. బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్‌తోపాటు నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉంది. గురువారం నుంచి ఎండలు మరింత తారెత్తించే అవకాశమున్నట్లు వాతావరణశాఖ తెలిపింది. కాగా రాష్ట్రంలో ఎండల తీవ్రత విపరీతంగా పెరుగుతోంది. ఉదయం 9 దాటితే బయటకు రావడం కష్టంగా మారింది. ఎండల్లో బయటకు రావొద్దని ప్రజలకు తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. రాష్ట్రంలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశర చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటకు రావొద్దని



పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల మధ్య పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. బయటకు వస్తే టోపీ, తలపాగా తప్పనిసరిగా ధరించాలని దిశానిర్దేశం చేశారు. ఎండదెబ్బ ప్రమాదమని.. ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. అధికారులు గ్రామాలు, పట్టణాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ స్థాయిలో తాగునీటి సౌకర్యాలను కల్పించాలని అధికారులకు

మిగతా 9లో..



## బీహార్ నూతన ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ

సీఎం నీతీశ్ కుమార్ రాజీనామా

**పట్నా(జనంసాక్షి):** బిహార్‌లో భాజపా శాసనసభాపక్ష నేతగా సమ్రాట్ చౌధరీ ఎంపికయ్యారు. నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అంతకుముందు సీఎం పదవికి నీతీశ్‌కుమార్ రాజీనామా చేశారు. 1990లో ఆర్జేడీలో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన.. అనంతరం జేడీయూలో

మిగతా 2లో..

## రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజాప్రభుత్వం



- దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్
- అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు
- విపక్షాల తీరుపై మండిపడ్డ భట్టి విక్రమార్క
- పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల కోట్ల దోపిడీ
- కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పి తీరాలి
- కేటీఆర్ పాదయాత్రలు చేసినా ప్రజలు నమ్మరు
- కాంగ్రెస్ కమిటీ బాధ్యత స్వీకారంలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**ఖమ్మం(జనంసాక్షి):** దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు.

మిగతా 2లో..



## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

- వేదాంత పవర్ ప్లాంట్లో బాయిలర్ పేలుడు
- 10 మంది కార్మికులు మృత్యువాత

**రాయపూర్(జనంసాక్షి):** ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సక్తి జిల్లాలోని వేదాంత పవర్ ప్లాంట్లో బాయిలర్ పేలడంతో 10 మంది కార్మికులు మృతి చెందగా, సుమారు 40 మంది గాయపడ్డారు. ఈ ఘటన అకస్మాత్తుగా బాయిలర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. సంఘటన సమయంలో అక్కడ పనిచేస్తున్న కార్మికులు

మిగతా 9లో..

## బాల్ ఇంకా ఇరాన్ కోర్టులోనే

హర్మూజ్ మీదుగా ఇరాన్ చమురు ఎగుమతులను దిగ్బంధించి.. వారిపై ఆర్థిక ఒత్తిడి పెంచామన్నారు. ఈ సందర్భంగా ఆ దేశం అణ్వాయుధం తయారుచేయకూడదనే డిమాండ్‌కు తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. అమెరికా- ఇరాన్ మధ్య తదుపరి దశ చర్చలు త్వరలోనే జరగవచ్చని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ పేర్కొన్నారు. ఇస్లామాబాద్‌లో ఇటీవల జరిగిన చర్చల్లో సానుకూలమైన పురోగతి సాధించామన్నారు. ఎలాంటి ఒప్పందం కుదరనప్పటికీ ఆ తర్వాత ఎలాంటి ప్రతికూల పరిణామాలు చోటుచేసుకోలేదన్నారు.

అమెరికా- ఇరాన్ మధ్య మధ్యవర్తిత్వానికి సిద్ధం: రష్యా

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రమవుతోన్న నేపథ్యంలో.. అమెరికా- ఇరాన్ మధ్య మధ్యవర్తిత్వానికి రష్యా ముందుకొచ్చింది. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీతో రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ ఫోన్‌లో మాట్లాడారు. ఈ క్రమంలో ఉద్రిక్తతలు మళ్లీ పెరగకుండా నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని లావ్రోవ్ పిలుపునిచ్చారు. ఈమేరకు రష్యా విదేశాంగశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. సాయుధ ఘర్షణలు పునరావృతం కాకుండా చూసుకోవాలని లావ్రోవ్ పిలుపునిచ్చారు. సంక్షోభాన్ని పరిష్కరించడంలో చేతనైనంత సాయం చేసేందుకు రష్యా సిద్ధంగా ఉందని పునరుద్ఘాటించారు. ఇరాన్, దాని పొరుగుదేశాల చట్టబద్ధమైన ప్రయోజనాలను గౌరవిస్తామన్నారు. ఈ సంఘర్షణను ముగించేందుకు, పశ్చిమాసియాలో దీర్ఘకాల శాంతి కోసం చేస్తున్న దౌత్య ప్రయత్నాలను మాస్కో స్వాగతిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఇస్లామాబాద్‌లో ఇటీవల అమెరికాతో జరిగిన శాంతి చర్చలకు సంబంధించిన వివరాలను అరాగ్చీ లావ్రోవ్‌కు వివరించారని రష్యా విదేశాంగశాఖ తెలిపింది.అణ్వస్త్రాన్ని వీడేందుకు ఇరాన్ నిరాకరించడంతో అమెరికాతో జరిగిన శాంతిచర్చలు విఫలమైన సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఇరాన్ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని రష్యా పునరుద్ఘాటించింది. అమెరికాతో భవిష్యత్తులో కుదిరే శాంతిఒప్పందంలో భాగంగా ఈ చర్యకు సిద్ధమైనట్లు క్రెమ్లిన్ పేర్కొంది. 'అమెరికా, ప్రాంతీయ నాయకులతో జరిపిన చర్చల్లో అధ్యక్షుడు పుతిన్ ఈ ప్రతిపాదన చేశారు. ఈ ప్రతిపాదన ఇప్పటికీ అలాగే ఉంది. కానీ, దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు' అని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా హర్మూజ్ జలసంధిని దిగ్బంధిస్తామంటూ ట్రంప్ బెదిరింపులకు పాల్పడటాన్ని తప్పుబట్టారు.

**దిగ్బంధనాన్ని తప్పించుకొని.. హర్మూజ్ దాటిన రెండు నౌకలు**

ఇరాన్‌కు వచ్చే, ఆ దేశాన్ని వీడే నౌకలన్నింటినీ అడ్డుకోవడానికి ఆ దేశ పోర్టులు, తీరప్రాంతాల చుట్టూ 15కుపైగా యుద్ధనౌకలను అమెరికా మోహరించింది. అయినప్పటికీ అగ్రరాజ్యం దిగ్బంధనాన్ని తప్పించుకొని రెండు నౌకలు ఇరాన్ నుంచి హర్మూజ్ సురక్షితంగా దాటాయి.

## ఇజ్రాయెల్‌తో చర్చలు వద్దు

బీరూట్(జనంసాక్షి):వాషింగ్టన్‌లో ఇజ్రాయెల్‌తో నేడు జరగనున్న భేటీని రద్దు చేసుకోవాలని హెజ్‌బొల్లా లెబనాన్‌కు సూచించింది. చిరకాల ప్రత్యర్థితో ప్రత్యక్ష చర్చలు జరపడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొంది. వేలమంది దేశ ప్రజల మరణానికి కారణమైన ఆ దేశంతో ఒప్పందం చేసుకోవడం సరైన చర్య కాదంది. నేడు వాషింగ్టన్‌లో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో నేతృత్వంలో లెబనాన్, ఇజ్రాయెల్ మధ్య ప్రత్యక్ష చర్చలు జరగనున్న నేపథ్యంలో హెజ్‌బొల్లా ఈ మేరకు సూచనలు చేసింది. కాగా చర్చల్లో ముందుకువెళ్లాలంటే మొదట కాల్పుల విరమణ జరగాలని బీరుట్ పట్టుబట్టగా.. ముందు చర్చలు జరిగిన తర్వాతే తదుపరి నిర్ణయాలు తీసుకోనున్నట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది.

## ఇరాన్,చైనా ద్వైపాక్షిక సంబంధాల్లో జోక్యం చేసుకోవద్దు

చైనా రక్షణ మం త్రి అడ్మిరల్ డాంగ్ జున్ ఈ మేరకు హెచ్చరికలు చేశారు. ప్రపంచంలో శాంతి, స్థిరత్వానికి బీజింగ్ కట్టుబడి ఉందని డాంగ్ పేర్కొన్నారు. పశ్చిమా సియాలో చోటుచేసుకున్న పరిణామాలను నిశితంగా గమనిస్తున్నా మ న్నారు. హర్మూజ్ జలసంధి లో తమ నౌకల కార్యకలాపాలు కొనసా గుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇరాన్‌తో కుదుర్చుకున్న వాణిజ్య, ఇంధన ఒప్పందాలను బీజింగ్ గౌరవిస్తుందన్నారు. ఈ వ్యవహారాల్లో ఇతరులు (అమెరికాను ఉద్దేశిస్తూ) జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని గట్టిగా హెచ్చరించారు. జలసంధి ఇరాన్ నియంత్రణలోనే ఉందని.. చైనా నౌకలకు అది తెరిచే ఉంటుందని స్పష్టం చేశారు. ఇక, యుద్ధం ముగించే విషయంలో చైనా విదేశాంగశాఖ తన మద్దతును పునరుద్ఘాటించింది. హర్మూజ్ భద్రతపై ఆందోళన లేవనెత్తింది. ఈ జలసంధి మీదుగా ఎలాంటి ఆటంకాలు లేకుండా నౌకల రవాణా కొనసాగాలని పిలుపునిచ్చింది.

చైనా నాలుగు పాయింట్ల ప్రతిపాదన

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రమవుతుండడంపై చైనా ఆందోళన వ్యక్తంచేసింది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ తాజాగా బీజింగ్‌లో అబుదాబి క్రౌన్‌ప్రిన్స్ మహమ్మద్ బిన్ జాయేద్‌తో సమావేశమయ్యారు. ఈక్రమంలోనే గల్ఫ్ దేశాల్లో శాంతి, స్థిరత్వాన్ని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆ దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించాలని పేర్కొన్నారు. ఈ మేరకు జిన్‌పింగ్ నాలుగు అంశాలతో శాంతి ప్రతిపాదనను క్రౌన్‌ప్రిన్స్ ముందుంచినట్లు చైనా ప్రభుత్వ రంగ మీడియా కథనం వెల్లడించింది. ఈ ప్రతిపాదనలో శాంతియుత సహజీవనం, జాతీయ సార్వభౌమాధికారం, చట్టబద్ధమైన అంతర్జాతీయ పాలన, అభివృద్ధి, ప్రపంచ భద్రత వంటి అంశాలు ఉన్నట్లు సమాచారం. మరోవైపు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ రెండ్రోజుల అధికారిక పర్యటన నిమిత్తం మంగళవారం చైనా (అప్రతినిజీ)కు చేరుకున్నారు. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో కీలకమైన అంతర్జాతీయ విషయాలతో పాటు.. ద్వైపాక్షిక అంశాలపైనా చర్చలు జరపనున్నట్లు రష్యా విదేశాంగ శాఖ వెల్లడించింది.
ఇదీ చదవండి: మధ్యలో జోక్యం చేసుకోవద్దు: అమెరికాకు చైనా వార్నింగ్

## ట్రంప్‌కు మోదీ ఫోన్

పురోగతిని మేమిద్దరం సమీక్షించుకున్నాం. అన్ని రంగాలలో సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి మేం కట్టుబడి ఉన్నాము. మేం పశ్చిమాసియా పరిస్థితుల గురించి కూడా చర్చించాం. అలాగే హర్మూజ్ జలసంధిని తెరవడం, భద్రత, దాని ప్రాముఖ్యతను గురించి మాట్లాడుకున్నాం' అని ప్రధాని మోదీ తెలిపారు.మరోవైపు మోదీ- ట్రంప్ మధ్య సానుకూలమైన, ఫలవంతమైన ఫోన్ సంభాషణ జరిగినట్లు భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక బంధం అత్యంత పటిష్టంగా ఉందని స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడుతోందని ఆయన పేర్కొన్నారు. ఇంధన రంగంతో పాటు పలు ముఖ్య ఒప్పందాలు వచ్చే రోజుల్లో ఖరారు అయ్యే అవకాశముందని చెప్పారు. భారత్-అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా ఈ చర్చలు జరిగాయని తెలిపారు.ప్రజాస్వామ్య విలువల ఆధారంగా ఏర్పడిన ఈ బంధం రానున్న రోజుల్లో మరింత బలపడుతుందని సెర్గియో గోర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇరు దేశాలు పరస్పరం సహకరించుకుంటూ ముందుకెళ్తాయని సెర్గియో గోర్ పేర్కొన్నారు. చర్చల అనంతరం ట్రంప్ 'మేమంతా మిమ్మల్ని ఇష్టపడుతున్నాం' అంటూ ప్రధాని మోదీకి చెప్పిన తర్వాత ఈ సంభాషణ ముగిసిందని సెర్గియో గోర్ తెలిపారు.

ఏడాదిలో మూడోసారి చర్చలు

ఈ ఏడాదిలో ప్రధానిమ మోదీ- ట్రంప్ మధ్య ఇది మూడోసారి ఫోన్ సంభాషణ కావడం గమనార్హం. ఫిబ్రవరి 2న వాణిజ్య ఒప్పందాల పురోగతిపై, మార్చి 24న పశ్చిమాసియా పరిస్థితులపై ఇద్దరూ చర్చించారు. తాజాగా ఇరాన్- అమెరికా శాంతి చర్చల అనంతరం ఈ సంభాషణ జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది.'ఇదిలా ఉండగా, యూరప్ దేశాల ఇంధన విధానాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా విమర్శించారు. యూరప్ ప్రస్తుతం ఇంధన కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, యూకే మాత్రం ఉత్తర సముద్రంలో ఉన్న చమురు వనరులను పూర్తిగా వినియోగించుకోవడం లేదని అన్నారు.



## డీలిమిటేషన్‌పై అఖిలపక్షం ఏర్పాటు చేయండి

కలిపి ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని లేఖలో ప్రస్తావించారు. లోక్‌సభ సీట్లను 543 నుంచి 850కు పెంచి ప్రోరాటా పద్ధతిలో పంచితే దక్షిణ రాష్ట్రాల ప్రాధాన్యం తగ్గిపోతుందని అప్రమత్తం చేశారు. దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకునే రాష్ట్రాలు నష్టపోతూ, జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు లాభపడే పరిస్థితి వస్తుందని అన్నారు. అందుకే అన్ని రాష్ట్రాలకు న్యాయం జరిగేలా హైబ్రిడ్ మోడల్‌ను పరిశీలించాలని, ఈ అంశంపై రాష్ట్రాలు ఐక్యంగా ముందుకు రావాలని ఆయన కోరారు.

**మహిళా బిల్లుతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దు**

నియోజకవర్గాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగకుండా జాతీయ స్థాయిలో విస్తృత చర్చలు జరపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. అన్ని రాజకీయ పార్టీలతో అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు, ఏకాభిప్రాయ సాధన ద్వారానే ఇలాంటి కీలక నిర్ణయాలు తీసుకోవాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు.దేశ ప్రజాస్వామ్య భవిష్యత్తుపై ప్రభావం కలిగించే అంశమైనందున బాధ్యతతో అత్యవసరంగా ఈ లేఖ రాసినట్లు తెలిపారు. ప్రస్తుతం మహిళల రిజర్వేషన్, పునర్విభజన, లోక్‌సభ సీట్ల పెంపు అనే మూడు వేర్వేరు అంశాలను ఒకదానితో ఒకటి ముడి పెట్టి ప్రజలలో గందరగోళం సృష్టిస్తున్నారని, అవి పూర్తిగా వేర్వేరు విషయాలని స్పష్టం చేశారు.మహిళల రిజర్వేషన్ బిల్లుకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మద్దతు ఇస్తుందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ సీట్లలోనే 33 శాతం మహిళల రిజర్వేషన్‌ను యథాతథంగా వెంటనే అమలు చేయాలని, అన్ని రాష్ట్ర అసెంబ్లీల్లో కూడా అమలు చేయాలని కోరారు. మహిళల రాజకీయ సాధికారత కేవలం చట్టపరమైన మార్పు మాత్రమే కాదు, అది ప్రజాస్వామ్యానికి ఒక నైతిక అవసరమని పేర్కొన్నారు.పునర్విభజనకు సంబంధించి గతంలో కూడా సీట్ల సంఖ్య పెంచకుండా కేవలం నియోజకవర్గాల సరిహద్దులను మార్చుతూ డిలిమిటేషన్ నిర్వహించినట్లు గుర్తుచేశారు. ఇప్పుడు కూడా దేశవ్యాప్తంగా అలాంటి ప్రక్రియను చేపట్టవచ్చని తెలిపారు.లోక్‌సభ సీట్లను 850కు పెంచే ప్రతిపాదన అసలైన వివాదాస్పద అంశమని పేర్కొన్నారు. ప్రస్తుత సీట్లను పెంచి వాటిని ప్రోరాటా పద్ధతిలో కేటాయించే ఆలోచనపై ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల రిజర్వేషన్‌కు పూర్తి మద్దతు ఇవ్వటంతో పాటు, సీట్ల సంఖ్య పెంపు లేకుండా డిలిమిటేషన్‌కు తాము పూర్తి మద్దతు ఇస్తామని తెలిపారు.జనాభా లేదా ప్రోరాటా పద్ధతిలో లోక్‌సభ సీట్ల పెంపు ప్రతిపాదనను అనేక రాష్ట్రాలు, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు అంగీకరించబోవని తెలిపారు.

## అంబేడ్కర్ ఆశయాలే మా ప్రభుత్వ విధానాలు

హైదరాబాద్(జనంసాక్షి):రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజాపాలన సాగిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. లోయర్ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, తదితర నేతలు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వాధ్వర్యంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం ప్రసంగించారు. పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసిందని విమర్శించారు. గతంలో చేసిన అప్పులు చెల్లిస్తూ తప్పులు సరిదిద్దుతూ పాలన సాగిస్తున్నామని అన్నారు. గత సర్కారు పాలనతో పోలిస్తే ఈ ప్రజా ప్రభుత్వంలో దళితులకి అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోందని విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేడ్కర్ మార్గదర్శనం చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీ, అంబేడ్కర్ దేశానికి రెండు కళ్ల లాంటివారని కొనియాడారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారని, బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేడ్కర్ కృషి చేశారని పేర్కొన్నారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టామని, తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నామని, పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసిందని వెల్లడించారు.తెలంగాణ రాష్ట్రానికి తీరని నష్టం : కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందిందని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారని, దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాల్లో దామాషా ప్రకారం 50 శాతం సీట్లు పెంచుతామన్నారని తెలిపారు. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రానికి తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తామని స్పష్టం చేశారు.కేంద్ర నిబంధనలు పాటిస్తే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తారా సీఎం ప్రశ్నించారు. దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు పెంచుకోవడంపై పోరాడాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని అంబేడ్కర్ చెప్పారని, రాజ్యాధికారం సాధించాలంటే సీట్ల సంఖ్య పెరగాలని డిమాండ్ చేశారు. దక్షిణాది రాష్ట్రాలపై రాజకీయ కుట్ర జరుగుతోందని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ చేసి చూపిన రాష్ట్రం తెలంగాణ అని, జనగణనతో పాటు కులగణన చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని వివరించారు.

### జగిత్యాల ముఖ్య నాయకులతో
## సీఎం రేవంత్ రెడ్డి భేటీ

జగిత్యాల ముఖ్య నాయకులతో ముఖ్యమంత్రి రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ "రాష్ట్రంలో పరిస్థితులను పంచుకోవాలనే మీతో సమావేశమయ్యా. మేం ఎప్పుడూ జీవన్ రెడ్డి గారిని తక్కువ చేసి చూడలేదు.. ఆయన మర్యాదను తగ్గించేలా మాట్లాడలేదు ఆయన గౌరవాన్ని తగ్గించేలా వ్యవహరించలేదు 2023 ఎన్నికల్లో ఆయన గెలుపు కోసం అంతా కష్టపడ్డాం పార్లమెంటు ఎన్నికల్లో ఆయన్ను కరీంనగర్ నుంచి పోటీ చేయాలని సూచించాం కానీ ఆయన నిజామాబాద్ నుంచి పోటీ చేస్తానని కోరినా పార్టీ టికెట్ ఇచ్చింది. దురదృష్టవశాత్తు ఆయన ఓడిపోయారు మున్సిపల్ ఎన్నికల్లో కూడా జీవన్ రెడ్డి గారు సూచించిన వారికే టికెట్లు ఇచ్చాం భవిష్యత్ లో ఆయనకు, ఆయన కుటుంబ సభ్యుల రాజకీయ భవిష్యత్ కు హామీ ఇచ్చినా వినలేదు. మొండి పట్టుతో జీవన్ రెడ్డి గారు పార్టీ వీడారు 40 ఏండ్లు ఆయన కోసం పనిచేసిన కార్యకర్తలను మోసం చేసి? దుర్మార్గుడైన కెసిఆర్ తో జతకట్టారు.జీవన్ రెడ్డి లాంటి వ్యక్తి కేసీఆర్ దగ్గర చేతులు కట్టుకుని నిలబడటం అత్యంత బాధాకరంజగిత్యాల కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మగౌరవాన్ని జీవన్ రెడ్డి గారు కేసీఆర్ కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారు ఆయన వయసుకు,అనుభవానికి ఇది తగదు ఈనాటికీ నేను ఆయన గౌరవానికి భంగం కలిగేలా ఒక్క మాట మాట్లాడలేదు కుట్రలను తిప్పి కొట్టాలని మనం ప్రయత్నం చేస్తుంటే? ఆయన వెళ్లి అక్కడ చేరారు.ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని పడగొడతామంటే నిలబెట్టడం తప్పా..నేను చేస్తుంది మంచో చెడో మీరే ఆలోచించండి ఎవరు ఏమిటి అన్నది కాలమే నిర్ణయిస్తుంది అండగా నిలబడండి? మళ్లీ కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొద్దాం ధైర్యంగా ఉండండి?త్వరలోనే కార్యకర్తలను కలిసేందుకు జగిత్యాలకు వస్తా?అంతా కలిసికట్టుగా జగిత్యాలను అభివృద్ధి చేసుకుందాం వ్యక్తికంటే పార్టీ ముఖ్యమని నిరూపించిన మీ అందరినీ అభినందిస్తున్నా" అని అన్నారు.

## ఏకపక్ష నిర్ణయానికి మేం ఒప్పుకోం

చెన్నై(జనంసాక్షి):తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఎక్స్ వేదికగా ఓ వీడియోను పంచుకున్నారు. కేంద్రప్రభుత్వం చేపట్టిన నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ గురించి ఆ వీడియోలో మాట్లాడారు. ప్రస్తుతం ఈ అంశం తమిళనాట రాజకీయ పార్టీల్లో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే.."ఏప్రిల్ 16న కేంద్రప్రభుత్వం పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయనుంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడులో ఎన్నికలకు ముందు సమావేశం ఉండటం గమనార్హం.నియోజకవర్గాల అశాస్త్రీయ పునర్విభజనను ముందు నుంచి వ్యతిరేకిస్తూనే ఉన్నాం. ఈ పునర్విభజన కారణంగా ప్రభావితమయ్యే రాష్ట్రాల ముఖ్యమంత్రులను, అలాగే ప్రధాన రాజకీయ పార్టీలను ఒకచోట చేర్చి, చెన్నైలో సంయుక్త కార్యాచరణ కమిటీ సమావేశాన్ని నిర్వహించాం" అని స్టాలిన్ పేర్కొన్నారు. "దక్షిణాది రాష్ట్రాలపై ఈ పునర్విభజన ప్రక్రియ ప్రభావం ఉండదని ప్రధాని పార్లమెంటులో హామీ ఇవ్వాలని డిమాండ్ చేశాం. ఇంతవరకు దీనిపై స్పందించలేదు.ఈ అంశంపై చర్చించేందుకు ప్రధానితో అపాయింట్‌మెంట్ కోరాం.. కానీ వారు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు

## సమ్మె యోచన విరమించండి

ఆర్టీసీ జేఏసీ సోమవారం ప్రకటించింది. 21వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు నిలిపి వేస్తామని స్పష్టం చేసింది. 22వ తేదీ తెల్లవారుజాము నుంచి సమ్మెలోకి వెళ్తామని పేర్కొంది. సోమవారం ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని కార్మిక శాఖ కార్యాలయంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో ఆర్టీసీ జేఏసీ నేతలు సమావేశమయ్యారు. అనంతరం ఆర్టీసీ జేఏసీ నేతలు మాట్లాడుతూ.. ఈ సమావేశంలో పాల్గొనేందుకు ఆర్టీసీ సంస్థ నుంచి అధికారులు రాలేదని స్పష్టం చేశారు. అయితే ఆర్టీసీ యాజమాన్యం నుంచి లేఖ మాత్రం వచ్చిందన్నారు. కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిధిలో ఉన్నాయని ఈ సందర్భంగా యాజమాన్యం స్పష్టం చేసిందని చెప్పారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాలకు ఎన్నికలు సహా మరో 30 డిమాండ్లతో సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం పైవిధంగా స్పందించారు.

## బీహార్ నూతన సీఎంగా సమ్రాట్ చౌధరీ

చేరారు. కొన్నేళ్ల క్రితం భాజపాలో చేరారు. బిహార్ ముఖ్యమంత్రి పదవి చేపట్టిన మొదటి భాజపా నేతగా ఆయన నిలువనున్నారు. 2017లో భాజపాలో చేరిన సమ్రాట్.. క్రమంగా ఎదుగుతూ వచ్చారు. బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న ఈయన కుష్వాహా వర్గానికి చెందిన నేత. రాష్ట్రంలో యాదవుల తర్వాత వీరి ప్రాబల్యం అధికంగా ఉంటుంది. ఈ వర్గానికి ఇప్పటివరకు సీఎం అయ్యే అవకాశం రాలేదు. ఆయనను పెద్ద నాయకుడిని చేస్తామని బిహార్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా ప్రకటించారు. ఈ క్రమంలోనే తదుపరి సీఎంగా ఆయనను ఎంపిక చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

**బీహార్ సీఎం నీతీశ్ కుమార్ రాజీనామా**

బిహార్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేశారు. లోక్‌భవన్‌కు చేరుకున్న ఆయన రాజీనామా పత్రాన్ని గవర్నర్‌కు అందజేశారు. అంతకు ముందు క్యాబినెట్ చివరి సమావేశాన్ని ఏర్పాటు చేసి.. మంత్రివర్గ రద్దు విషయాన్ని సహచరులకు తెలియజేశారు. బిహార్ ముఖ్యమంత్రిగా దాదాపు రెండు దశాబ్దాలు కొనసాగిన నీతీశ్ కుమార్ ఇటీవల రాజ్యసభ ఎంపీగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. మరోవైపు, ఎన్డీయే కూటమి ఇప్పటివరకు ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సమ్రాట్ చౌధరీ కొత్త సీఎంగా ప్రకటించింది



# లోక్‌సభ స్థానాలు 850కు పెంపు!

**2011 జనాభా లెక్కల ప్రకారమే లోక్‌సభ సీట్ల పెంపు**

2011 జనాభా లెక్కల ప్రకారమే లోక్‌సభ సీట్ల పెంచాలని బిల్లులో కేంద్రం ప్రతిపాదించింది. ఆ గణాంకాల ప్రకారమే మహిళా రిజర్వేషన్లు ఖరారు అవుతాయన్న కేంద్రం మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అంశాన్ని కూడా బిల్లులో చేర్చింది. లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో వీలైనంత మేరకు మూడో వంతు సీట్లను మహిళలకు కేటాయించేలా కమిషన్ చర్యలు తీసుకుంటుందని కేంద్రం తెలిపింది. ఈ సీట్లలో ఎస్సీ, ఎస్టీ మహిళలకు కూడా రిజర్వేషన్లు ఉంటాయని స్పష్టం చేసింది. రొటేషన్ విధానంలోనే రిజర్వేషన్లు అమలవుతాయని పేర్కొంది. మహిళలకు రిజర్వ్ చేసిన సీట్లను ఆయా రాష్ట్రాలు లేదా కేంద్రపాలిత ప్రాంతాల్లోని నియోజకవర్గాలకు రొటేషన్ పద్ధతిలో కేటాయిస్తారని తెలిపింది. నియోజకవర్గాల పునర్విభజనలో భౌగోళిక సమగ్రత, పరిపాలనా సరిహద్దులు, రవాణా సౌకర్యాలు వంటి అంశాలను డీలిమిటేషన్ కమిషన్ పరిగణనలోకి తీసుకుంటుందని కేంద్రం వెల్లడించింది.

**33 శాతం మహిళా రిజర్వేషన్ల అమలే లక్ష్యం!**

కేంద్రపాలిత ప్రాంతాల శాసనసభల్లో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అమలును సులభతరం చేసేందుకు ఉద్దేశించిన కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లు-2026'ను కేంద్ర హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. లోక్‌సభలో, రాష్ట్రాల శాసనసభల్లో, అలాగే దిల్లీ , పుదుచ్చేరి, జమ్మూ కశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతాల శాసనసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ఈ బిల్లును ఉద్దేశించారు. ఈ బిల్లు ద్వారా అసెంబ్లీలు ఉన్న దిల్లీ, జమ్ముకశ్మీర్, పుదుచ్చేరికి సంబంధించిన 3 చట్టాలను సవరించనున్నారు. గవర్నమెంట్ ఆఫ్ యూనియన్ టెరిటరీస్ యాక్ట్-1963, గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ యాక్ట్-1991, జమ్ముకాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2019లో సవరణలు చేయనున్నారు. ఆయా శాసనసభల్లో నియోజకవర్గాల పునర్విభజన సహా 33 శాతం మహిళా రిజర్వేషన్ల అమలే లక్ష్యంగా ఈ సవరణలు చేయనున్నారు.చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచడం, విధాన నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో వారి భాగస్వామ్యాన్ని పెంపొందించడం ద్వారా దేశ నిర్మాణంలో వారికి అవకాశాలు కల్పించడం ఈ బిల్లు లక్ష్యంగా పేర్కొన్నారు. ఈ నిర్ణయం 'వికసిత్ భారత్‌ఏ2047' లక్ష్యాలను సాధించడంలో ఎంతగానో దోహదపడుతుందని బిల్లు ఉద్దేశాలు, కారణాల వివరణలో కేంద్రం స్పష్టం చేసింది.

## రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజాప్రభుత్వం

అనంతరం ర్యాలీగా కాంగ్రెస్ కార్యాయలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు.పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

కెటిఆర్ పాదయాత్రలు చేసినా ప్రజలు నమ్మరు

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. కేసీఆర్.. అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఈ మేరకు మాజీ మంత్రి కేటీఆర్‌పై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ ఎంతో.. మీ చెల్లెలు కవిత చెబుతోందని సెటైర్లు గుప్పించారు. పదేళ్ల దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా.. కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహ రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలని మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో నేడు తెలంగాణలో అధికారంలోకి వచ్చామని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా వారికి నచ్చినట్లుగా మార్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే.. కాంగ్రెస్ అడ్డుకుందని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాట ఫలితంగా కులగణన చేశారని ప్రస్తావించారు. కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్తలు కీలక పదవులు పొందారని అన్నారు. భట్టివిక్రమార్క చేసిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయిందని ఉద్ఘాటించారు.

## ఉత్తరాది, దక్షిణాది అంటూ విభేదాలు సృష్టిండచం సరికాదు

ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా?
**సీఎం రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి**

న్యూఢిల్లీ(జనంసాక్షి): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడొద్దని, వాస్తవాలు మాట్లాడాలని సూచించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలని కిషన్ రెడ్డి హితవు పలికారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రేవంత్ రెడ్డి రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు. లక్ష్మణ్ వలస పోయారని రేవంత్ రెడ్డి అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ బుద్ధితో నడిపిస్తే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి అధికారికంగా కోశాధికారిగా పని చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. డీలిమిటేషన్‌తో ఎన్ని సీట్లు పెరుగుతాయనేది పార్లమెంట్ సమావేశాల్లో తెలుస్తోందని చెప్పుకొచ్చారు.

# భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేద్కర్ కృషి

- ఆయన రాజ్యాంగంతో ఐక్యంగా దేశం అభివృద్ధి
- జయంతి వేడుకల్లో మాజీమంత్రి హరీష్ రావు



**సిద్దిపేట, ఏప్రిల్14 (జనంసాక్షి) :** ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా ఉందంటే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి వల్లేనని ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు ముక్కలవుతున్నాయని, అంతర్గత యుద్ధాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో 28 రాష్ట్రాలు ఉన్నా దేశం ఒక్కటిగా వర్ధిల్లుతుందన్నారు. అందుకు అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం తడకపల్లిలో బాబాసాహెబ్ విగ్రహాన్ని హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కొందరివాడు కాదని.. అందరి వాడని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..'చాలా దేశాలు విడిపోతున్నాయి. అంతర్యుద్ధాలతో సతమతమవుతున్నాయి. స్వాతంత్య్రం వచ్చి ఇన్నేళ్లయినా దేశం ఒక్కటిగానే ఉంది. అందుకు అంబేద్కర్ మహానుభావుడే కారణం. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలకు ఓటు హక్కు రావడానికి చాలా దశాబ్దాలు పట్టింది. కానీ, మన రాజ్యాంగంలో మహిళలు, పురుషులు, కోటీశ్వరులు, పేదవారనే తేడా లేకుండా అంబేద్కర్ అందరికీ ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్య స్ఫూర్తికి నాంది పలికారని గుర్తు చేశారు. ఆయన చాలా పేద కుటుంబంలో జన్మించారు. యువత బాబాసాహెబ్‌ను చూసి స్ఫూర్తి పొందాలి. అణగారిన వర్గాల కోసం ఆయన కృషి చేశారు. దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పథకాన్ని మాజీ సీఎం కేసీఆర్ తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ డిక్లరేషన్ పెట్టి రెండున్నర ఏళ్లయినా ఒక్క హామీ అమలు చేయలేదు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వక మధ్యలోనే చదువులు ఆగిపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్‌ను డమ్మీ చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ఆగిపోయింది. సెక్రటేరియట్‌కి అంబేద్కర్ పేరు పెట్టాం. దేశంలో ఏ రాష్ట్రం అలా చేయలేదు. అంబేద్కర్ ఆలోచనతోనే తెలంగాణ వచ్చింది. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ పెట్టారని రేవంత్ రెడ్డి ఆ విగ్రహానికి కనీసం పూలమాల కూడా వేయడం లేదని అన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు 'అరైవ్ అలైవ్'

- ట్రాఫిక్ నియమాలపై అవగాహనతోనే ప్రాణరక్షణ
- రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి



**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** రోడ్డు ప్రమాదాల నివారణకే 'అరైవ్ అలైవ్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిళలతో కలిసి పాల్గొన్నారు. డీజీపీకి గుస్సాడీ నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం వల్ల జరిగే ప్రమాదాలు కుటుంబాలను తీవ్రంగా దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించరాదని హెచ్చరించారు. రాష్ట్రంలో అధిక శాతం మరణాలు రోడ్డు ప్రమాదాల వల్లనే జరుగుతున్నాయని, ఇది ఆందోళనకరమని అన్నారు. ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేసి, అవగాహన పెంపొందించాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో అన్ని గ్రామాల్లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బాధ్యతా యుతంగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, గ్రామస్థులు ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకోవడమే కాకుండా, ఇతరులకు కూడా తెలియజేయాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, జీవితం అమూల్యమని దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సురక్షితంగా ఇళ్లకు చేరుకోవడమే 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రత వారోత్సవాల గోడప్రతులను ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి డీజీపీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, సాయికిరణ్, డిపిఓ శ్రీనివాస్, డిఎంహెచ్వో రాజేందర్, ఎంవిఐ మహేందర్, సర్పంచ్ వనజ, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న డీజీపీ



**కామారెడ్డి, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి డిజిపి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. డిజిపితోపాటు ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఏఎస్పి బి.చైతన్య రెడ్డిలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ గౌరవ వందనం సమర్పించారు.

## ఏప్రిల్ 23, 24, 25 తేదీల్లో కొత్తగూడెంలో రైతు సంఘం రాష్ట్ర 3వ మహాసభ



**హైదరాబాద్ (జనంసాక్షి) :** తెలంగాణ వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభంపై సమరశంఖం పూరించడానికి, రైతాంగ హక్కుల పరిరక్షణే ధ్యేయంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర 3వ మహాసభలు ఏప్రిల్ 23, 24, 25 తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్నాయి. ఈ చారిత్రాత్మక మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర రైతాంగాన్ని, ప్రజలను తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్ రావు, టి సాగర్, ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్ ఆర్‌టిసి క్రాస్‌రోడ్‌లోని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో మహాసభల పోస్టర్లను ఈరోజు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతుల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదు. ప్రకృతి వైపరీత్యాలు ఒకవైపు, పాలకుల నిర్లక్ష్యం మరోవైపు రైతన్నను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. ఈ నేపథ్యంలో గడిచిన మూడేళ్లలో జరిగిన పోరాటాలను సమీక్షించుకోవడానికి, భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవడానికి ఈ 3వ మహాసభలు ఒక వేదిక కానున్నాయి. పండించిన ప్రతి గింజకూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధర కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీ అమలు కాకపోవడం, బ్యాంకుల వేధింపులపై చర్చ జరుగుతుందని అన్నారు. పోడు సాగుదారులకు హక్కు పత్రాల పంపిణీలో జరుగుతున్న జాప్యంతో అటవీ అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయని అన్నారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అసలైన సాగుదారులైన కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, ప్రభుత్వ పథకాలు వారికి అందేలా చూడాలని అన్నారు.మొదటి రోజు (ఏప్రిల్ 23) ప్రారంభ సభలో జాతీయ రైతు నాయకులు పాల్గొని ప్రసంగిస్తారు. ఈ మహాసభలకు అఖిల భారత రైతు సంఘం జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ అశోక్ ధావలే, డాక్టర్ విజూ కృష్ణన్ హాజరుకానున్నారు. రాష్ట్రంలోని మేధావులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, సామాజిక కార్యకర్తలు తమ విలువైన సూచనలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు అరిబండి ప్రసాద్ రావు,పి జంగారెడ్డి,మాటూరి బాల్ రాజ్ గౌడ్, రాపర్తి సోమయ్య,వర్ణ వెంకట్ రెడ్డి,సహాయ కార్యదర్శులు మూడ్ శోభన్,బొంతు రాంబాబు,ఈసంపల్లి బాబు, వెంకటేష్,లెల్లెల బాలకృష్ణ రాష్ట్ర, యం శ్రీనివాస్,నాయకులు మల్లు నాగార్జున రెడ్డి,కందాల శంకర్ రెడ్డి,చందు నాయక్, వెంకట్ మావో,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయసాధనకు యువత కృషి చేయాలి

- పే బ్యాక్ సొసైటీ అలవార్చుకోవాలి
- తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు



**సూర్యాపేట (జనంసాక్షి) :** అంబేద్కర్ ఆశయసాధనకు యువత కృషి చేయాలని తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా తెలంగాణ యువజన సంఘం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి తెలంగాణ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అనంతుల మధు మాట్లాడుతూ సమసమాజం ఏర్పాటు కై అంబేద్కర్ గారు తన సర్వస్వాన్ని కోల్పోతూ కూడా కృషి చేసారని, ఈ దేశ అట్టడుగు ప్రజలకు హక్కులు కల్పించిన హక్కుల నేత అంబేద్కర్ అని, దేశ ఆర్థిక వెన్నుముక అయిన రిజర్వ్ బ్యాంక్ ఏర్పాటు కావడంలోనూ అంబేద్కర్ దేశ ఆర్థిక విధానాలపై సూచించిన సూచనలే ప్రధాన కారణం అని, గొప్ప ఆర్థిక వేత్త అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాల సాధన కై యువత కృషి చేయాలని, సమాజం లో ఉన్నత శిఖరాలకు చేరిన వారు తమ తోటి వారి ఎదుగుదల కి తొడ్పాటు అందించాలని, పే బ్యాక్ సొసైటీ అలవార్చుకోవాలనీ ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. పే బ్యాక్ సొసైటీ కృషి చేయడమే అంబేద్కర్‌కు మనం ఇచ్చే అసలైన గౌరవ ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు, రాష్ట్ర ఉప అధ్యక్షులు భాషిపంగు సునీల్, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేష్ నాయక్, జిల్లా ఉప అధ్యక్షులు దారావత్ శివ, బొడ్డు కిరణ్, ప్రముఖ న్యాయవాది వీణ ఖాలేద్ అహ్మద్, ఆవజ్ జిల్లా ఎస్కె జహంగీర్, నాయకులు తుమ్మల క్రాంతి కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉస్మానియాలో అక్రమాలు

- విచారణ జరపాలన్న ఎమ్మెల్యే రాజాసింగ్

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య మంత్రికి లేఖ రాశానని, అయితే ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదని పేర్కొన్నారు. చెన్నైకు చెందిన ప్రైవేట్ సంస్థకు ఆసుపత్రిలో శుభ్రత బాధ్యత అప్పగించారని వివరించారు. అధికారిక రికార్డుల ప్రకారం, ప్రభుత్వం ప్రతి నెలా సుమారు 787 మంది కార్మికులకు చెల్లింపులు చేస్తోందని, వాస్తవంగా విధుల్లో ఉన్న కార్మికులు 400 మందేనని ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ప్రతి కార్మికుడికీ నెలకు సుమారు 11,400 చెల్లిస్తున్నారని, వాస్తవంగా పనిచేసే కార్మికుల సంఖ్య తక్కువగా ఉండటంతో, ప్రతి నెల లక్షల రూపాయలు దుర్వినియోగం అవుతున్న అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇలాంటి అక్రమాలు మూడు సంవత్సరాలుగా కొనసాగుతున్నాయని విమర్శించారు.

## ప్రాణం తీసిన చెరువులో షికారు సరదా

- ఈతరాక యువకుడు దుర్మరణం



**యాదాద్రి, ఏప్రిల్14 (జనంసాక్షి):** యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలోని గౌస్ కొండ గ్రామ పరిధిలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. సరదాగా షికారుకు వెళ్లిన యువకుల బృందంలో ఒకరు నీటిలో మునిగి గల్లంతయ్యారు. స్థానిక సమాచారం ప్రకారం.. ఆరుగురు యువకులు కలిసి గౌస్ కొండ గ్రామ సమీపంలోని చెరువు సమీపంలో సరదాగా గడపాలని నిర్ణయించుకున్నారు. ఒక బుట్ట పడవ సహాయంతో నీటిలోకి షికారుకు వెళ్లారు. అయితే, నీటి మధ్యలోకి వెళ్లిన తర్వాత ఊహించని విధంగా పడవ బోల్తా పడింది. పడవ బోల్తా పడటంతో అందులోని ఆరుగురు యువకులు నీటిలో పడిపోయారు. వారిలో ఐదుగురు యువకులు ఈత కొట్టుకుంటూ క్షేమంగా ఒడ్డుకు చేరుకున్నారు. అయితే, పాండాల శివకుమార్ గౌడ్ అనే యువకుడు మాత్రం నీటి ఉధృతికి లేదా లోతు ఎక్కువగా ఉండటంతో ఈత రాక గల్లంతయ్యాడు. విషయం తెలిసిన వెంటనే స్థానికులు, పోలీసు అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గల్లంతైన శివకుమార్ గౌడ్ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ ఘటనతో గౌస్ కొండ గ్రామంలో, యువకుడి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. సరదాగా వెళ్లిన విహారయాత్ర ఇలా ప్రాణాల మీదకు తీసుకురావడంతో తోటి మిత్రులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పోలీస్ వాహనం ఢీకొని ఏఎస్ఐ మృతి

- డ్రైవర్ పరార్‌తో అనుమానాలు



**సంగారెడ్డి, ఏప్రిల్14 (జనంసాక్షి) :** మానూర్ మండల కేంద్రంలో ఘోరప్రమాదం జరిగింది. ఏఎస్ఐ గోవింద్ నాయక్ ప్రమాదవశాత్తూ మృతిచెందారు. పోలీస్ స్టేషన్ ఎదుట నిలుచున్న అతనిపైకి పోలీస్ వాహనమే దూసుకెళ్లింది. ఏఎస్ఐకి తీవ్రగాయాలు అవ్వగా.. తోటి సిబ్బంది హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో తీవ్రగాయాలతో చికిత్సపొందుతూ గోవింద్ ప్రాణాలు కోల్పోయారు. ఏఎస్ఐ మరణం పలు అనుమానాలకు తావిస్తోంది. పోలీస్ వాహనం నడిపిన డ్రైవర్, హోమ్ గార్డ్ రామారావు ఘటన తర్వాత పరారయ్యాడు. దీంతో బాధిత కుటుంబసభ్యులు ప్రమాదంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గోవింద్‌పై హోమ్ గార్డు కక్ష పెంచుకుని వాహనంతో ఢీకొట్టి హత్య చేశాడని ఆరోపిస్తున్నారు. ఏఎస్ఐ మృతిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## అక్రమ గ్రానైట్ దందాపై కొరడా

- రవాణా చేస్తున్న వాహనాల సీజ్



**కరీంనగర్, ఏప్రిల్14 (జనంసాక్షి) :** కరీంనగర్ జిల్లాలో అక్రమ మైనింగ్ పై పోలీసులు కొరడా ఝులిపించారు. అక్రమంగా గ్రానైట్ రవాణ చేస్తున్న పలు వాహనాలను సీజ్ చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా గ్రానైట్ బ్లాక్ దందా చేస్తున్నట్లు గుర్తించారు. అక్రమ గ్రానైట్ రవాణాపై మైనింగ్ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని వస్తున్న ఆరోపణల క్రమంలో తనిఖీలు చేపట్టారు పోలీసులు. కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గ్రానైట్ తరలిస్తున్న లారీలను ఆపి చెక్ చేశారు పోలీసులు. ఎటువంటి అనుమతులు లేకుండా గ్రానైట్ బ్లాక్ దందా చేస్తున్నట్లు గుర్తించిన పోలీసులు.. వారంరోజుల్లో 20 వాహనాలను సీజ్ చేశారు. వాహనాల ఓవర్ లోడ్, అనుమతులు లేకుండా రవాణా, జీఎస్టీ చెల్లించని స్వాధీనం చేసుకున్నారు. వాహనాలు సీజ్ చేయడంతో పోలీస్ స్టేషన్ కు క్యూకట్టారు గ్రానైన్ వ్యాపారులు. అక్రమంగా జరుగుతున్న గ్రానైట్ రవాణాపై మైనింగ శాఖ చూసి చూడనట్టు వ్యవహరిస్తోందని ఆరోపణలు వస్తున్న క్రమంలో కరీంనగర్ ట్రైనీ ఐపీఎస్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. విదేశాలకు ఎగుమతి చేస్తున్న గ్రానైట్ పై

## మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేయూత

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 14, (జనంసాక్షి) :** రాష్ట్రంలోని మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేయూత అందిస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో గల మైనారిటీ ఫంక్షన్ హాల్ లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ, అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, అలీప్ సంస్థ సంయుక్త కార్యదర్శి కవిత రాజేష్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, రాంప్ ప్రాజెక్టు అధికారి మహమ్మద్ ఖాసీం, చెన్నూర్ మండల తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్ పర్సన్ వినీత్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ.... మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేయూత అందించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో చెన్నూర్ కు 400 కుట్టు మిషన్లను కేటాయించి మహిళలకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలను వివిధ వ్యాపార రంగాలలో రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ క్రమంలో కుట్టు శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధి పొందాలని, కుటుంబ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల ఏకరూప దుస్తులను తయారు చేసేందుకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని, ఇదే తరహాలో భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు కల్పించడం జరుగుతుందని, పనిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుట్టు మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ మిషన్లను అందించడం జరిగిందని, అర్హత కలిగి కుట్టు మిషన్ రానివారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అంతకుముందు చెన్నూర్ మండలం సోమనపల్లి లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల సముదాయం సంబంధిత పటాన్ని పరిశీలించారు.

## చిక్కడపల్లి దేవస్థానం ఈవో సస్పెన్షన్

**హైదరాబాద్, ఏప్రిల్14 (జనంసాక్షి) :** హైదరాబాద్ నగరంలోని చిక్కడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఈవో కే.రామాంజనేయులును దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు సస్పెండ్ చేశారు. మంగళవారం నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో అవకతవకలు గుర్తించిన కమిషనర్ ఈవోను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. దాతలు ఇచ్చిన బంగారు, వెండి ఆభరణాలపై సరైన లెక్కలు లేవని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. స్వామివారికి సంబంధించి 2.30 కిలోల వెండి కిరీటానికి రసీదు ఇవ్వకపోవడం, కంసాలికి ఇచ్చిన కిరీటం 4 ఏళ్లుగా తిరిగి రాకపోవడంపై ప్రశ్నించిన భక్తుడికి ఈవో నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లు వెల్లడించారు.అంతే కాకుండా..పులిహోర, లడ్డూ ప్రసాదం తక్కువ పరిమాణంలో ఇవ్వడం, ఆలయ అద్దె ఆదాయంపై లెక్కల నిర్వహణ లేకపోవడంతో చర్యలు తీసుకున్నట్లు తెలిపారు అధికారులు.ఈవో రామాంజనేయులును సస్పెండ్ చేసిన కమిషనర్ అవకతవకలపై సమగ్ర విచారణ జరుపుతామని తెలిపారు.


# నివాళులు

## మలయశ్రీ(1940 -10 ఏప్రిల్ 2026)

ప్రముఖ కవి, రచయిత, భౌతికవాది డాక్టర్ మలయశ్రీ బ్రెయిన్ స్ట్రోక్ తో కరీంనగర్లో శుక్రవారం కన్నుమూశారు. ఆయన మృతితో తెలుగు సమాజం ఒక గొప్ప సాహితీవేత్తను, సృజనశీలిని, చరిత్రకారుడిని, అంతకు మించి గొప్ప పరిశోధకుడిని కోల్పోయినట్లయింది. మలయశ్రీ తనను తాను 'మనిషి కవి' గా ప్రకటించుకున్నారు.

'వస్తుతః ఆయన హేతువాది..బౌద్ధ తాత్త్వికానుయాయి.. అతీత శక్తులను విశ్వసించని తార్కికుడు.. వెరసి అక్షరాలా అచ్చమైన మానవతావాది..' అంటారు సినారె. మలయశ్రీ సృజనకు అంచనా వేయలేనన్ని అంచులున్నాయంటారాయన. అందుకు తగినట్లే.. కవిత్వం, కథ, నాటకం, నవల, మినీ కవిత, బాల గీతావళి, అనువాదం, చరిత్ర, విమర్శ, వ్యాసరచన.. ఇలా విభిన్న ప్రక్రియల్లో మలయశ్రీ సాహితీ సృజన చేశారు. ఆయన కలం నుంచి ఇప్పటివరకు 26 పద్య, గేయ కావ్యాలు, 12 నవలలు, 6 సీరియళ్లు, 20 బాల సాహిత్య పుస్తకాలు, 20 వయోజన విద్య పుస్తకాలు, 5 నాటకాలు, ఇంకా పలు చరిత్ర పరిశోధన గ్రంథాలు, అనువాదాలు వెలువడ్డాయి. మొత్తం 150 దాకా పుస్తకాలతో రాశిలోనూ , వాసిలోనూ మెప్పించడం మలయశ్రీ కే చెల్లింది.

అసలు పేరు మల్లయ్య.. 1940లో కరీంనగర్ జిల్లా చెంజెర్లలో జన్మించిన మలయశ్రీ అసలు పేరు సంగని మల్లయ్య. ఆయన భార్య పేరు భారతీదేవి. కొంతకాలం కిందే ఆమె కన్నుమూశారు. వీరికి ఇద్దరు పిల్లలు. తెలుగు ఉపాధ్యాయుడిగా విద్యారంగంలో విశేష సేవలందించిన మలయశ్రీ, లెక్చరర్గా పదవీ విరమణ పొందాక తన జీవితాన్ని పూర్తిగా సాహితీసేవకే అంకితం చేశారు. 1968లో 'కావ్యసుందరి' మొదలు ఆయన కలం నుంచి అనేక పుస్తకాలు వెల్లువెత్తాయి. 1997లో వచ్చిన మలయశ్రీ పీహెచ్డీ గ్రంథం 'కరీంనగర్ జిల్లా సాహిత్య చరిత్ర..' పరిశోధన గ్రంథాల్లో కలికితురాయిగా నిలిచింది. 1975లో వెలువడిన 'శాంతి పథం' నాటకం కొంతకాలం ఇంటర్మీడియెట్ విద్యార్థులకు పాఠ్య పుస్తకంగా ఉంది. 1982లో వచ్చిన 'తిరుగుబాటు' నవల (విశాలాంధ్ర), 1987లో వచ్చిన మానవగీత ,1991లో వచ్చిన 'తెలుగులో లేఖా సాహిత్యం' (తెలుగు అకాడమీ), 1995లో వచ్చిన 'కరీంనగర్ జిల్లా తెలుగు సాహిత్య చరిత్ర' (శాతవాహన, కాకతీయ విశ్వవిద్యాలయాల ఎంఏ తెలుగు పాఠ్యగ్రంథం -2014), 1989 కాకతీయ కాలంనాటి సామాజికజీవితం, 1997లో వచ్చిన వజ్రసూచి( సంస్కృతానువాదం), 2006లో వచ్చిన 'పాల మనసులు' (రాష్ట్ర బాల కార్మిక నిర్మూలన సంస్థ ప్రచురణ), 1998లో వచ్చిన నిజమైన బౌద్ధం (వ్యాసాలు), 2003 లో వచ్చిన ప్రజాకవి వేమన (నాటకం), 2010లో వచ్చిన తెలంగాణ చరిత్ర-సంస్కృతి, జన జీవనం (2010) మలయశ్రీకి గొప్ప పేరుతెచ్చిపెట్టాయి. ఇటీవల ఆయన అందించిన 'తొలి తెలుగు చక్రవర్తులు' అనే నాటకాలు చరిత్ర రచనలో కొత్త ఒరవడిగా చెప్పుకోవచ్చు. చరిత్రను కేవలం రాజులు, యుద్ధాలు, జయాపజయాలకే పరిమితం చేయకుండా.. ఆనాటి కాల, మాన పరిస్థితులతో కలిపి అధ్యయనం చేసే అవకాశం మనకు కల్పించారు.




### తెలుగుకు ప్రాచీన హోదా మలయశ్రీ ఘనతే..

తెలుగు భాషకు ప్రాచీన హోదా దక్కడంలో మలయశ్రీ పరిశోధన కీలకంగా నిలిచింది. కరీంనగర్ జిల్లా కురిక్యాల గుట్టపై కనుగొన్న జినవల్లభుని శాసనంలో ఉన్నవి తొలి తెలుగు కంద పద్యాలని ఆయన తేల్చారు. ఇందు కోసం ఆ కంద పద్యాల్లోని పద పరిణామక్రమాన్ని శోధించి క్రీ.శ. 946 లోనే తెలుగు భాషలో ఈ స్థాయి సాహిత్యం ఉన్నట్లు నిరూపించారు. మన తెలుగుకు ప్రాచీన హోదా రాకుండా ఎప్పటి నుంచో అడ్డుకుంటున్న తమిళులకు మలయశ్రీ పరిశోధన చెంపపెట్టుగా మారింది. విమర్శకులు నోళ్లు మూసుకోవడంతో కేంద్రం అనివార్యంగా తెలుగుకు ప్రాచీన హోదా కట్టబెట్టి ంది. బుద్ధుని సమకాలీనుడుగా భావించే బావరి ముని నివాసమున్నది గోదావ రి తీరాన గల బాదనకుర్తి అని మలయశ్రీ నిరూపించారు. కరీంనగర్ జిల్లా కోటిలింగాల శాతవాహనుల తొలి రాజధాని అని, ఇక్కడ సిరిముఖ, సిరిశాతవాహనుల నాణేలు లభించడమే ఇందుకు కారణమని గట్టిగా వాదించిన వారిలో మలయశ్రీ ఒకరు. అటు సాహిత్యం ద్వారా తెలంగాణ సామాజిక చరిత్రను మలయశ్రీ సాధికారంగా చెప్పారు. 'తెలుంగు గణం' నుంచి తెలంగాణ పుడితే, ఆంధ్ర అనేది 'జాతి' పదమని మలయశ్రీ అభిప్రాయం. మేఘసందేశంలో కాలిదాసు పేర్కొన్న యక్షుడు నివసించిన రామగిరి, ప్రస్తుత పెద్దపల్లి, మంథని మార్గంలో ఉన్న రామగిరే అని మలయశ్రీ అంచనా. అష్టదిగ్గజాలకు పూర్వీకుడైన 'చరిగొండ ధర్మన' కరీంనగరుకు చెందిన ధర్మపురివాసి అని మలయశ్రీ రుజువు చేశారు. నారాయణ శతకకర్త వెలిగందుల నారయ అని నిరూపించిందీ మలయశ్రీనే. పల్నాటి యుద్ధంలో బ్రహ్మనాయుడిని ఎదురించిన నాగమ్మ స్వగ్రామం కరీంనగర్ జిల్లాలోని ఆర్వెల్లి అని అప్పటికే ప్రచారంలో ఉండగా, అందుకు మలయశ్రీ పలు రుజువులు ఇచ్చారు. ఆమె నాగమ్మ కాదని, బల్మూరి కొండన్న కథలోని నాయకురాలు అని కొందరు వక్రీకరించే ప్రయత్నం చేయగా, మానాల బల్మూరి వెలమల నుంచి ఇప్పటికీ ఆర్వెల్లి ఉత్సవాలకు సారె వస్తుండడాన్ని బట్టి ఈమె నాగమ్మ అని కుండబద్దలు కొట్టారు. బతుకమ్మ పుట్టుక గురించి, సమ్మక్క పుట్టినూరి గురించి మలయశ్రీ చేసిన సూత్రీకరణలు మిగిలిన రచయితలకు భిన్నంగా, వాస్తవాలకు దగ్గరగా ఉంటాయి.

### బౌద్ధ, జైన ఆనవాళ్లపై పరిశోధన..

తెలంగాణలోని బౌద్ధ, జైన ఆనవాళ్లపై మలయశ్రీ విశేష కృషి చేశారు. బావరి శిష్యులు అశ్మక దేశ గోదావరి తీర వాసులు.(బుద్ధునితో సంభాషణ--సుత్తనిపాత - పారాయణ వగ్గ), మగధ రాజు బింబిసారుని సమక్షంలో ఆంధ్ర నటుల మహాబోధి నాటక ప్రదర్శన (లలిత విస్తర గాథ), బుద్ధుని శిష్యుడు మహాకాత్యాయనుడు అశ్మక రాజుకు బౌద్ధ ధర్మదీక్ష ఇవ్వడం(విమానవత్తు), అశ్మక రాజధాని పోతలి -(బోధన్), బుద్ధుని శిష్యుడు కొండన(కొండన్న తెలుగు వ్యక్తి).. ఇలాంటి ఎన్నో వివరణలు మలయశ్రీ మనకు అందించివె ళ్లారు. జైన, జైనత్(జైనథ్), జనగాం(జైన గ్రామం), వర్ధన్నపేట(వర్ధమాన మహావీరుడు) పేరిట వెలిసిన గ్రామాలు. పశ్చిమాభిముఖంగా ఉన్న వేములవాడలోని బద్ది పోచమ్మ, హనుమకొండలోని సిద్ధేశ్వర, భద్రకాళి, పద్మాక్షి , జిన వల్లభుని కురిక్యాల శాసనం లాంటివన్నీ జైన ఆనవాళ్లుగా మలయశ్రీ పేర్కొంటారు.

### అనువాదంలో మేటి..

అనువాద రంగంలో మలయశ్రీ ఆరితేరిన రచయిత. ఆయనకు తన మాతృ భాష తెలుగుతోపాటు సంస్కృతం, హిందీ, ఇంగ్లీష్ , తమిళం, కన్నడం, మరాఠీలో మంచి ప్రావీణ్యం ఉంది. మలయశ్రీ సంస్కృతంలో కవిత్వం రాయడాన్ని చూసి చాలామంది ఆశ్చర్యపోయారు. అశ్వఘోషుని 'వజ్ర సూచి'ని మలయశ్రీ తెలుగులోకి అనువదించారు. కాళిదాసు మేఘసందేశం కావ్యాన్ని 'యక్ష సందేశం' పేరుతో తెనుగీకరించారు. బౌద్ధుల ధర్మపదమును తెలుగులోకి పద్యనువాదం చేశారు. సంస్కృతంలో 'మానవగీత' రచించారు. మధ్యయుగాల్లో సంస్కృత భాషను బ్రాహ్మణ మతవాదులు తమ వర్గ, వర్ణ ప్రయోజనాలను పరిరక్షించడానికి ఉపయోగించుకున్నారు. కానీ సంస్కృతంలో మతసాహిత్యంతో పాటు లౌకిక సాహిత్యం ఉన్నందునే మలయశ్రీ సంస్కృత భాష, సాహిత్యాలను అధ్యయనం చేసి అదే భాషలో హేతువాద, మానవవాద కవిత్వాన్ని రచించారు.

### తెలంగాణ మాండలికంపై మక్కువ..

'మీది తౌరక్య ఆంధ్రం' అంటూ వెటకారమాడిన సీమాంధ్ర పండితులకు సమాధానంగా 'తెలంగాణదే అసలు తెలుగు' అని మలయశ్రీ నిరూపించారు. స్థానిక-మాండలిక పదాలను వదలితే ఈ రెండు ప్రాంతాల క్రియాపదాల నడుమ చాలా తేడా ఉందన్న మలయశ్రీ, పదాల పరిణామక్రమాన్ని తన 'తెలంగాణ చరిత్ర, సంస్కృతి, జనజీవనం' అనే పుస్తకంలో సోదాహరణంగా వివరించారు. నన్నయ భారతంలోని "వచ్చియున్నవాండు ఫల్గునుండు' అనే వాక్యాన్ని తీసుకొని ఇందులోని 'వచ్చియున్నవాండు.. వచ్చినడు.. వచ్చిండు అయ్యే.. వచ్చాడు మీదెట్లవచ్చె? ఇంక వచ్చేసినాడెట్ల వచ్చె!" అని నిలదీశారు. (వచ్చిండు: తెలంగాణ, వచ్చాడు-: కోస్తా, వచ్చేసినాడు:- సీమ) 2003 నవంబర్ 1న అమరావతిలో 'తెలుగు భాషోద్యమ సమాఖ్య' నిర్వహించిన మాండలిక భాషా సదస్సులో -

'అరవ కన్నడ ఒరియ ఆంగ్లమ్ము కలగలిపి
అందమా మీ ఆంధ్ర కులుకు?
అచ్చ తెలుగుకు కొంత ఉర్దూ కలిస్తేనే
నచ్చమా మా తెలుగు పలుకు!

.. అంటూ మలయశ్రీ సీమాంధ్ర పండితులకు చురక అంటించారు. మనతో మాట్లాడుతున్నట్లుగా 'వచనం' రాయడం మలయశ్రీ ప్రత్యేకత. మాండలికభాష అంటే మలయశ్రీకి ఎంతో ప్రేమ. కానీ మాండలికం, గ్రామ్యం వేర్వేరు అనే విషయం గుర్తుంచుకోవాలని, గ్రామ్యం అన్ని సందర్భాల్లో ప్రయోగార్హం కాదని చెప్తుంటారు. ఉదాహరణకు 'విచిత్రం' అనేందుకు నోరు తిరగని నిరక్షరాస్యులు 'ఇసిత్రం', 'ఇచ్చెంతురం' అంటే దానిని కవి/ రచయిత తమ మాటగా రాయవద్దని, అది ఆయా పాత్రల వరకే పరిమితం చేయాలనేది మలయశ్రీ ప్రధాన సూచన.


### కరుడుగట్టిన భౌతికవాది..

మలయశ్రీ ఒక కరడుగట్టిన భౌతికవాది. ఆదిమ మతాల వల్లే ఆధునికులు సతమతమవుతున్నారనేది ఆయన నిశ్చితాభిప్రాయం. మూఢనమ్మకాలను వీడాలంటే ముందు దేవుడిని వీడాలంటారాయన. ఎందుకంటే 'మూఢ నమ్మకాల ముత్తాత పేరే దేవుడు' అని నిర్మొహమాటంగా చెప్తారు. నాస్తికత్వం, ఆస్తికత్వం గురించి చెప్తూ ఈ రెంటి మధ్య ఒప్పుకూ తప్పుకూ, సత్యానికి అసత్యానికి, మానవత్వానికి, పశుత్వానికి, నాగరికతకూ, అనాగరికతకూ నడుమ ఉన్నంత తేడా ఉందంటారు. ఆత్మ అబద్ధమని, స్వర్గ, నరకాలు ఊహాజనితాలంటూ కొట్టిపారేసేవారు. ఆర్థిక అసమానతలకు, సామాజిక అంతరాలకు కారణమైన మతాన్ని విడిచే పెద్దే తప్ప మానవత్వం సాధ్యం కాదంటారు. ఈ క్రమంలోనే మనువాదాన్ని, వైదిక క్రతువులను ఆయన వదిలించుకున్నారు. తన కులాన్ని, మతాన్ని విడిచిపెట్టారు. తగదని వారించిన వారినీ పక్కనపెట్టేశారు. ఒక భౌతికవాదిగా తాను నమ్మిన సిద్ధాంతానికి మలయశ్రీ తుదకంటా కట్టుబడి ఉన్నారు. మాటలు, రాతల్లోనే కాదు, చేతల్లోనూ దీనిని నిరూపించారు. తన కూతురికి అన్య మతస్థునితో ఆదర్శ వివాహం జరిపించడంతోపాటు వారింట ఇప్పటివరకు జరిగిన వివాహాలన్నీ స్టేజ్ మ్యారేజీ లే కావడం విశేషం. తన తండ్రి మరణిస్తే కింద వేసి పాడె కట్టడాన్ని నిరాకరించిన వ్యక్తి మలయశ్రీ. కొన్నాళ్ల క్రితం ఆయన సహచరణి కాలం చేస్తే కర్మకాండల ఊసెత్తలేదు. ఈ విషయంలో ప్రజల్ని చైతన్యపరిచేందుకు 'భౌతికవాది' పేరుతో మలయశ్రీ సామాజిక చైతన్య పత్రిక నడిపారు. ప్రగతిశీల కవులు, రచయితలను ప్రోత్సహించేందుకు తన నవ్యసాహిత్య పరిషత్సంస్థ ద్వారా ఏటా సాహితీ అవార్డులను అందిస్తూ వచ్చారు. 'మానవత్వమే నా మతం.. మానవుడే నా దేవుడు..' అని ఎలుగెత్తి చాటిన మనిషి కవి మలయశ్రీ.. తరతరాలకు కావాల్సినంత సాహితీ సంపదను తెలుగు పాఠకలోకానికి అందించి ఇప్పుడు కానరాని లోకాలకు వెళ్లిపోయారు. ఆయన నాతో తరుచూ చెప్పే మాట గుర్తుకొస్తుంది..

సెలవిప్పటికి... స్నేహమెప్పటికీ..

**రచయిత - చిల్ల మల్లేశం,సీనియర్ జర్నలిస్టు.**

# భారతదేశంలో డీలిమిటేషన్ - పార్లమెంటు సీట్ల పెంపు!




భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంటు నిర్మాణం దేశ రాజకీయ దిశను నిర్ణయించే ప్రధాన ఆధారం. ఈ నిర్మాణంలో భాగంగా డీలిమిటేషన్ అనే ప్రక్రియకు అత్యంత ప్రాముఖ్యత ఉంది. డీలిమిటేషన్ అంటే జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేయడం. దేశంలో జనాభా మార్పులను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడం దీని లక్ష్యం. అయితే ఈ ప్రక్రియలో సమానత్వం పాటించకపోతే ప్రాంతీయ అసమానతలు పెరిగే ప్రమాదం ఉంది. ప్రస్తుతం లోక్సభలో మొత్తం 543 సభ్యులు ఉన్నారు. వీటి కేటాయింపు ప్రధానంగా 1971 జనాభా గణన ఆధారంగా నిర్ణయించబడింది. ఈ కేటాయింపులను 2026 వరకు మార్చకుండా నిలిపివేశారు. కారణం కుటుంబ నియంత్రణలో ముందంజలో ఉన్న రాష్ట్రాలకు నష్టం జరగకుండా కాపాడటమే. ప్రస్తుతం ఉత్తరాది రాష్ట్రాల వద్ద సుమారు 300 సీట్లు ఉండగా, దక్షిణాది రాష్ట్రాల వద్ద సుమారు 130 సీట్లు ఉన్నాయి. మిగతా రాష్ట్రాలు సుమారు 113 సీట్లను కలిగి ఉన్నాయి.దక్షిణాది రాష్ట్రాలు అయిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలు విద్యా విస్తరణ, ఆరోగ్య సేవల మెరుగుదల, సామాజిక చైతన్యం ద్వారా జనాభా నియంత్రణలో ముందంజలో నిలిచాయి. ఈ కారణంగా జనాభా వృద్ధి తక్కువగా ఉంది. దీనికి విరుద్ధంగా ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్ వంటి ఉత్తరాది రాష్ట్రాలలో జనాభా వేగంగా పెరిగింది. 2026 తర్వాత కొత్త డీలిమిటేషన్ అమలు చేసే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు. ఈ ప్రక్రియలో లోక్సభ సీట్ల సంఖ్య గణనీయంగా పెరగవచ్చు. ప్రస్తుత 543 సీట్లను 750 నుండి 888 మధ్య పెంచే అవకాశాలు ఉన్నాయని అంచనాలు సూచిస్తున్నాయి. ఈ పెరుగుదల ప్రధానంగా జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రాలకు అనుకూలంగా ఉండే అవకాశం ఉంది. ప్రాంతాల వారీగా చూస్తే, ఉత్తరాది రాష్ట్రాలకు సుమారు 500 నుండి 550 వరకు సీట్లు రావచ్చు. దక్షిణాది రాష్ట్రాలకు సుమారు 150 నుండి 170 మధ్య మాత్రమే సీట్లు రావచ్చు. ఇతర రాష్ట్రాలకు 150 నుండి 170 మధ్య సీట్లు ఉండే అవకాశం ఉంది. ఈ లెక్కలు ఒక పెద్ద అసమానతను సూచిస్తున్నాయి. రాష్ట్రాల వారీగా మార్పులను పరిశీలిస్తే, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ప్రస్తుత 80 సీట్ల నుండి 120 నుండి 140 వరకు పెరగవచ్చు. బీహార్ రాష్ట్రం 40 నుండి 70 నుండి 80 వరకు పెరగవచ్చు. మధ్యప్రదేశ్ రాష్ట్రం 29 నుండి 50 నుండి 60 వరకు పెరగవచ్చు. రాజస్థాన్ రాష్ట్రం 25 నుండి 40 నుండి 50 వరకు పెరగవచ్చు. దక్షిణాది రాష్ట్రాలలో ఈ పెరుగుదల చాలా పరిమితంగా ఉంటుంది. తమిళనాడు రాష్ట్రం 39 నుండి 45 నుండి 50 వరకు మాత్రమే పెరగవచ్చు. కర్ణాటక రాష్ట్రం 28 నుండి 35 నుండి 40 వరకు పెరగవచ్చు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 25 నుండి 28 నుండి 32 వరకు పెరగవచ్చు. తెలంగాణ రాష్ట్రం 17 నుండి 20 నుండి 25 వరకు పెరగవచ్చు. కేరళ రాష్ట్రం 20 నుండి 20 నుండి 22 వరకు మాత్రమే పెరగవచ్చు.డీలిమిటేషన్ పూర్తిగా జనాభా ఆధారంగా జరిగితే అధిక జనాభా ఉన్న రాష్ట్రాలకు ఎక్కువ ప్రాతినిధ్యం లభిస్తుంది. ఇది సూత్రప్రాయంగా సరైనదే అయినప్పటికీ, కుటుంబ నియంత్రణలో విజయం సాధించిన రాష్ట్రాలకు ఇది నష్టాన్ని కలిగిస్తుంది. దక్షిణాది రాష్ట్రాలు తమ అభివృద్ధి ద్వారా జనాభా తగ్గించుకున్నప్పటికీ అదే కారణంగా ఇప్పుడు రాజకీయంగా వెనుకబడే పరిస్థితి ఏర్పడుతోంది. ఈ మార్పుల వల్ల కేంద్ర రాజకీయాల్లో పెద్ద మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. ఉత్తరాది రాష్ట్రాలకు అధిక సీట్లు రావడం వల్ల వారు స్వయంగా

- తరువాయి రేపటి సంచికలో



డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

### అంతరాల్లేని సమాజం కోసం



అంబేడ్కర్
గొప్ప మేధావే !
అణగారిన ప్రజల
జీవితాల్లో
వెలుగులకై
జీవితాంతం తపించిన
దార్శనికుడు..
నిఖార్సైన దేశభక్తుడు..
మహనీయుడు..
దేశానికి స్వాతంత్ర్యం
సిద్ధించి
ఇప్పటికి ఎనభై ఏళ్ళు
కావస్తుందన్నది
చేదు వాస్తవంగా
మిగిలి పోయినా...
ఆయన స్ఫూర్తితో చేసే
పోరాటం వల్ల
రాజ్యాంగబద్ధ
హక్కుల సాధన
జరగవచ్చు
అడుగడుగునా
చట్టభద్ధ
ఆటంకాలతో కానీ..
నిజమైన
దోపిడీ పీడనల్లేని
సమాజం
సాకారం కావాలంటే
భగత్ సింగ్, రాజ్ గురు,
సుఖ్ దేవ్, జార్జి రెడ్డి ల
స్ఫూర్తితో చేసే
ప్రజా పోరాటాలే
శరణ్యం..!
తాత్కాలిక
అణచివేతా
ఆటంకాలు అధిగమించి
ఆ త్యాగాల వెలుగులో
విద్యార్థి, మేధావి,
కార్మిక, కర్షక,రైతుకూలీ
సకల పీడిత
ప్రజలమంతా ఏకమై
మరింత ధృడంగా
అలాంటి పోరాటాల్లో
షరీకవుదాం..!!
కేవలం
రాజ్యాంగబద్ధ
హక్కుల సాధనా
"పాము.. నిచ్చెనా..
మాయా జూదపు"
చట్రం ఉచ్చులో
చిక్కుకొకుండా
దోపిడీ పీడనా
అణచివేతా
అంతరాల్లేని
సమాజం కోసం
సాగే విప్లవ పోరాటాలు
కొనసాగిద్దాం..!!!

-డా.ఇక్బాల్ పాషా
9440775732

# చిన్నారులతో క్రూర వ్యాపారం!?



అమాయకత్వంపై అఘాయిత్యం..

కన్నతల్లి పొత్తిళ్లలో ఆడుతూ పాడుతూ పెరగాల్సిన చిన్నారులను కొందరు దుర్మార్గులు అంగడి సరుకుల్లా మార్చుతున్న దారుణ పరిస్థితి సమాజాన్ని కలచివేస్తోంది. చిన్నారి నవ్వులో కనిపించాల్సిన నిర్దోషిత్వం, వారి కళ్లలో మెరవాల్సిన భవిష్యత్తు ఆశలు-ఇవన్నీ కొందరి క్రూర వ్యాపారాలకు బలి పశువులవుతున్నాయి. పేదరికం, అజ్ఞానం, నిరాశ్రయ స్థితులను ఆసరాగా చేసుకుని కొన్ని ముఠాలు చిన్నారుల అక్రమ రవాణా అనే ఘోర నేరాన్ని కొనసాగిస్తున్నాయి. నిరుపేద కుటుంబాలకు తక్కువ మొత్తంలో డబ్బు ఇచ్చి పిల్లలను కొనుగోలు చేయడం, అమాయక పిల్లలను అపహరించడం వంటి ఘటనలు పెరుగుతుండటం మన సమాజానికి పెద్ద హెచ్చరికగా మారింది. ఇటీవలి గణాంకాలు చిన్నారుల అదృశ్యాల పెరుగుదలను స్పష్టంగా చూపిస్తున్నాయి. రోజుకు వందల సంఖ్యలో పిల్లలు కనిపించకుండా పోవడం, ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒక చిన్నారి అదృశ్యమవుతున్నట్లు అంచనాలు ఉండటం పరిస్థితి ఎంత భయానకమో తెలియజేస్తోంది. ఈ సంఖ్యల వెనుక ప్రతి తల్లి కన్నీరు, ప్రతి కుటుంబం బాధ దాగి ఉంది. ఒక చిన్నారి కనిపించకపోవడం అంటే కేవలం ఒక కేసు నమోదు కాదు-ఒక కుటుంబం జీవితాంతం మానని గాయం.

జనసాంద్రత ఎక్కువగా ఉన్న బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఆసుపత్రులు, మురికి వాడలు ఈ ముఠాలకు వేట స్థలాలుగా మారుతున్నాయి. పర్యవేక్షణ లోపాలు, భద్రతా లోపాలు వీరికి అవకాశాలుగా మారుతున్నాయి. అమాయకత్వమే ఈ చిన్నారుల బలహీనతగా మారుతోంది; తెలియని వ్యక్తుల మాటలకు లోనై ప్రమాదంలో పడుతున్నారు. డిజిటల్ యుగంలో కూడా సోషల్ మీడియా, ఆన్లైన్ గేమ్స్ వంటి వేదికలు కొందరు దుర్వినియోగం చేస్తుండటం మరో ఆందోళనకర అంశం.

నేర ముఠాల క్రూర స్వరూపం..

అపహరించిన చిన్నారులను భిక్షాటనకు దింపడం, బలవంతపు కార్మికులుగా మార్చడం, అక్రమ కార్యకలాపాలకు వినియోగించడం వంటి అమానవీయ చర్యలు జరుగుతున్నాయి. కొందరు బాలికలను వ్యభిచారంలోకి నెట్టివేస్తుండగా, మరికొన్ని సంఘటనల్లో అవయవాల అక్రమ వ్యాపారం వంటి హీనకృత్యాలు వెలుగులోకి వస్తున్నాయి. చిన్నారి శరీరం, భావాలు, భవిష్యత్తు-ఏదీ ఈ ముఠాలకు విలువ కాదు; లాభమే వారి లక్ష్యం.

పోలీసులు కొన్ని ముఠాలను పట్టుకోవడం కొంత ఊరటనిచ్చినప్పటికీ, సమస్య మూలాలను పూర్తిగా నిర్మూలించడంలో ఇంకా లోపాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఒకే ముఠా కొద్ది సంవత్సరాల్లో డజన్ల సంఖ్యలో పిల్లలను విక్రయించడం వంటి ఘటనలు బయటపడటం పరిస్థితి తీవ్రతను స్పష్టంగా తెలియజేస్తోంది. విచారణలో ఆలస్యం, న్యాయ ప్రక్రియలో నత్తనడక, బాధితులకు సరైన పునరావాసం లేకపోవడం వంటి సమస్యలు ఇంకా ఉన్నాయి.

దత్తత ప్రక్రియలో ఉన్న ఆలస్యాలు, క్లిష్టతలు కూడా ఈ అక్రమ వ్యవస్థకు బలాన్నిస్తున్నాయి!.చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలనుకునే దంపతులు సంవత్సరాల పాటు వేచి చూడాల్సి రావడం వల్ల కొందరు అక్రమ మార్గాల వైపు మళ్లే పరిస్థితి ఏర్పడుతోంది!. ఇది ఒక సామాజిక-పాలనా వైఫల్యానికి సంకేతం. అందుకే పారదర్శకమైన, వేగవంతమైన, సులభమైన దత్తత విధానం అత్యవసరంగా మారింది.

ఈ నేపథ్యంలో చట్టాల కఠిన అమలు, వేగవంతమైన న్యాయ ప్రక్రియ, అంతర్రాష్ట్ర సమన్వయం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ద్వారా ఈ నేరాలను అరికట్టాల్సిన అవసరం ఉంది. సీసీటీవీలు, ట్రాకింగ్ వ్యవస్థలు, డేటాబేస్లు సమర్థంగా ఉపయోగపడాలి.

పరిష్కార దిశగా సమాజం బాధ్యత.

పిల్లల అక్రమ రవాణా సమస్యను నిర్మూలించాలంటే కేవలం చట్టాలు సరిపోవు-సమగ్ర దృష్టి అవసరం. పేదరిక నిర్మూలన, ఉపాధి అవకాశాల పెంపు, విద్యా ప్రాచుర్యం వంటి మూల కారణాలను పరిష్కరించాల్సిందే. కుటుంబాలు ఆర్థికంగా బలపడితే పిల్లలను అమ్ముకోవాల్సిన పరిస్థితులు తగ్గుతాయి.

ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, పిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో బాలల రక్షణ కమిటీలు చురుకుగా పనిచేయాలి. పాఠశాలలు పిల్లలకు 'సురక్షిత ప్రవర్తన' గురించి అవగాహన కల్పించాలి.

ప్రజల్లో అవగాహన పెంపు కూడా కీలకం. అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే అధికారులకు తెలియజేయడం, పిల్లలపై తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. అన్యులపై అప్రమత్తత, పిల్లల కదలికలపై పర్యవేక్షణ, అత్యవసర సంప్రదింపు వివరాలు వారికి నేర్పించడం వంటి చిన్న చర్యలే పెద్ద రక్షణగా మారవచ్చు.

స్వచ్ఛంద సంస్థలు, మీడియా, సామాజిక కార్యకర్తలు కలిసి పిల్లల రక్షణపై చైతన్యం కల్పించాలి. బాధిత పిల్లలకు పునరావాసం, మానసిక బలపరిచే సేవలు అందించడం కూడా అంతే ముఖ్యం. ప్రపంచంలోని కొన్ని దేశాలు అమలు చేస్తున్న కఠిన విధానాలను ఆదర్శంగా తీసుకుని, మన దేశంలో కూడా దృఢమైన చర్యలు చేపట్టాల్సిన సమయం వచ్చింది.

పిల్లల రక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత కాదు-ప్రతి పౌరుడి కర్తవ్యమే. మన చుట్టూ ఉన్న ప్రతి చిన్నారి పరిరక్షణ కూడా మన బాధ్యత అనే భావన పెంపొందాలి.

మన మనసాక్షికి మేల్కొలుపు..

చిన్నారులు దేశ భవిష్యత్తు అని మనం తరచూ చెబుతాం. కానీ ఆ భవిష్యత్తు ఇంత నిర్లక్ష్యంగా, ఇంత క్రూరంగా అణచివేయ బడుతున్నప్పుడు-మన నిశ్శబ్దం, పాలకుల నిర్లక్ష్యం కూడా మరో అమానవీయ నేరానికి దోహద పడినట్లే!.మనం చూసి కూడా చూడనట్టు ఉంటే, వినీ విననట్టు ఉంటే-అది ముమ్మాటికి సమాజపు వైఫల్యమే.ఒక చిన్నారి అదృశ్యమవడం అంటే కేవలం ఒక గణాంకం కాదు-ఒక జీవితం చీకటిలోకి జారిపోవడం. ఒక తల్లి కడుపు మంట, ఒక కుటుంబం ఆశల పతనం. ఆ బాధను మాటల్లో చెప్పలేం; కానీ దాన్ని నివారించడానికి చర్యలు తీసుకోవడం మాత్రం మన చేతిలో ఉంది. అందుకే ఇది కేవలం ప్రభుత్వానికి అప్పగించే సమస్య మాత్రమే కాదు,ఇది మన మనసాక్షికి వేసిన ప్రశ్న. మనం చూస్తూ ఉండం కాదు!,స్పందించి నాగరిక సమాజం నుండి ఈ సమస్య నిర్మూలించ బడేలా నాంది పలుకుదాం.

చిన్నారిని కాపాడిన ప్రతి అడుగు, ప్రయత్నం-మన భవిష్యత్తు తరాన్ని కాపాడు కునేదే. ప్రతి అవగాహన కార్యక్రమం, ప్రతి ఫిర్యాదు, ప్రతి జాగ్రత్త-ఒక చిన్నారి జీవితాన్ని రక్షించగలదు.

ఇప్పుడే మేల్కొందాం..

ఎందుకంటే? రేపటి భద్రత, నేటి స్పందనపై ఆధారపడి ఉంది.మన ఉమ్మడి స్పందనే వారి రక్షణగా మారాలి.



మేకిరి దామోదర్
సామాజిక విశ్లేషకులు
వరంగల్ 9573666650

# పశ్చిమ బెంగాల్లో బీజేపీ కుట్రలు - కుతంత్రాలు

భారత రాజకీయాల్లో మహిళల ప్రతినిధిత్వాన్ని పెంచే ఉద్దేశంతో ఆమోదించబడిన మహిళా రిజర్వేషన్ చట్టం అధికారికంగా "నారీ శక్తి వందన్ అధినియమ్" ఇప్పుడు కేవలం సామాజిక న్యాయం కోసం తీసుకున్న నిర్ణయం మాత్రమే కాకుండా, ఒక పెద్ద రాజకీయ ఆయుధంగా మారుతున్నదనే భావన బలపడుతోంది. ముఖ్యంగా 2029 లోక్సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ చట్టాన్ని వ్యూహాత్మకంగా వినియోగించేందుకు ప్రయత్నిస్తున్నదనే అభిప్రాయం రాజకీయ విశ్లేషకుల్లో స్పష్టంగా కనిపిస్తోంది.

మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే ఈ చట్టం 2023లో పార్లమెంటులో ఆమోదం పొందినప్పటికీ, దాని అమలు డీలిమిటేషన్ ప్రక్రియతో అనుసంధానం చేయబడింది. అంటే కొత్తగా నియోజకవర్గాల పునర్విభజన జరిగే వరకు ఈ చట్టం పూర్తిస్థాయిలో అమల్లోకి రాదు. ఈ అంశమే ఇప్పుడు రాజకీయంగా అత్యంత కీలకంగా మారింది. జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల సంఖ్య మారితే, దేశంలోని వివిధ ప్రాంతాల రాజకీయ ప్రాధాన్యతలు కూడా మారిపోతాయి.

ఇక్కడే కేంద్ర ప్రభుత్వ వ్యూహం స్పష్టమవుతోంది. 2021లో జరగాల్సిన జనగణన వాయిదా పడటంతో, కొత్త డేటా లేకుండా 2011 గణాంకాల ఆధారంగా డీలిమిటేషన్ చేపట్టే అవకాశం పెరిగింది. దీని వల్ల ఉత్తర, మధ్య భారత రాష్ట్రాలకు అధిక ప్రాతినిధ్యం లభించే అవకాశమున్నప్పటికీ, దక్షిణాది రాష్ట్రాలకు పెద్దగా నష్టం కలగకుండా సమతుల్యత సాధించవచ్చని కేంద్రం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సమతుల్యత రాజకీయంగా ఎంతో కీలకం, ఎందుకంటే ప్రస్తుతం కేంద్రంలో ప్రభుత్వం మిత్రపక్షాల మద్దతుతో కొనసాగుతోంది. 2024 లోక్సభ ఎన్నికలు బీజేపీకి పూర్తిస్థాయి విజయాన్ని ఇవ్వకపోవడం కూడా ఈ కొత్త వ్యూహాలకు కారణమైంది. మహిళా ఓటర్లను ఆకర్షించడంలో పార్టీ ఆశించిన ఫలితాలు రాకపోవడం, ముఖ్యంగా కొన్ని రాష్ట్రాల్లో బలహీనతలు బయటపడటం పార్టీని ఆలోచనలో పడేసింది. అందుకే ఇప్పుడు 2029 ఎన్నికలపై దృష్టి పెట్టి, మహిళా రిజర్వేషన్ అంశాన్ని ఒక ప్రధాన రాజకీయ అజెండాగా మార్చే ప్రయత్నం జరుగుతోంది.

ఈ నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ ప్రత్యేక ప్రాధాన్యతను సంపాదించింది. అక్కడి రాజకీయ పరిస్థితులు బీజేపీకి సవాలుగా మారాయి. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నాయకత్వంలో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ మహిళా ఓటర్లలో బలమైన పట్టు సాధించింది. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు బీజేపీ కొత్త వ్యూహాలను అన్వేషిస్తోంది. ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ చట్టాన్ని ఒక భావోద్వేగ అంశంగా ఉపయోగించి, మహిళల మద్దతును సంపాదించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.

అయితే, ఇక్కడ బీజేపీకి ఒక ప్రధాన సమస్య ఉంది. మహిళా నాయకత్వ లోపం. ఇతర పార్టీలతో పోలిస్తే బీజేపీ మహిళా అభ్యర్థులను తక్కువగా ప్రోత్సహిస్తోందనే విమర్శ ఉంది. ఉదాహరణకు, గత ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్, బిజూ జనతాదళ్ వంటి పార్టీలు ఎక్కువ సంఖ్యలో మహిళా అభ్యర్థులను నిలబెట్టగా, బీజేపీ మాత్రం ఆ విషయంలో వెనుకబడింది.



దీంతో "నారీ శక్తి" అనే నినాదం ఉన్నప్పటికీ, ఆచరణలో అది ఎంతవరకు నిజమో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

డీలిమిటేషన్ అంశం మరో కీలక రాజకీయ సాధనంగా మారింది. 1976లో ప్రారంభమైన డీలిమిటేషన్ ఫ్రీజ్ను 2001లో పొడిగించగా, అది 2026లో ముగియనుంది. తదుపరి ప్రక్రియలో లోక్సభ సీట్లు పెరగడం, కొత్త నియోజకవర్గాలు ఏర్పడడం ఖాయం. ఈ మార్పులు రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చే అవకాశం ఉంది. ముఖ్యంగా సీట్ల సంఖ్య పెరగడం వల్ల మహిళలకు దాదాపు 200కు పైగా స్థానాలు లభించే అవకాశం ఉందని అంచనా. ఈ పరిస్థితుల్లో అన్ని రాజకీయ పార్టీలకూ రెండు ప్రధాన సవాళు ఎదురవుతున్నాయి. మొదటిది. గెలిచే సామర్థ్యం ఉన్న మహిళా అభ్యర్థులను గుర్తించడం. ఇప్పటివరకు పురుషాధిక్యంగా ఉన్న రాజకీయ వ్యవస్థలో మహిళలకు తగిన అవకాశాలు లభించలేదు. ఇప్పుడు ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో మహిళలను రంగంలోకి దింపడం పార్టీలకు కష్టంగా మారుతోంది. రెండోది. ఎన్నికల ఖర్చులు. భారత ఎన్నికలు ప్రపంచంలోనే అత్యంత ఖరీదైనవిగా మారుతున్నాయి. ఈ పరిస్థితిలో భారీ ఆర్థిక వనరులు ఉన్న పార్టీలకే ఆధిక్యం లభిస్తోంది. ఇక బీజేపీకి మరో లాభం కూడా కనిపిస్తోంది. కొత్త నియోజకవర్గాల సృష్టి, సీట్ల పెంపు వల్ల ప్రస్తుత ఎంపీలపై ఉన్న వ్యతిరేకత కొంతవరకు తగ్గే అవకాశం ఉంది. కొత్త ముఖాలను ప్రవేశపెట్టి, అభివృద్ధి పేరుతో ప్రచారం చేస్తూ ప్రజల్లో కొత్త ఆశలను కలిగించవచ్చని పార్టీ భావిస్తోంది.

మొత్తానికి చూస్తే, మహిళా రిజర్వేషన్ చట్టం కేవలం సామాజిక న్యాయం కోసం తీసుకున్న చర్య మాత్రమే కాకుండా, ఒక పెద్ద రాజకీయ వ్యూహంగా మారుతోంది. పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో దీనిని ఎలా వినియోగిస్తారన్నది భవిష్యత్ రాజకీయాల దిశను నిర్ణయించే అంశంగా మారింది. 2029 ఎన్నికలు ఈ వ్యూహాల అసలు ఫలితాన్ని వెల్లడించనున్నాయి. అప్పటివరకు ఈ అంశం భారత రాజకీయాల్లో ప్రధాన చర్చాంశంగా కొనసాగడం ఖాయం.



డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.

# బాధ్యతతో ప్రవర్తిస్తేనే రోడ్డు ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించొచ్చు

- మన బాధ్యత - మన కుటుంబానికి భరోసా
- కోహెడ ఎస్సై పి అభిలాష్

**కోహెడ, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** తెలంగాణ పోలీస్ ప్రారంభించిన అరైవ్ అలైవ్ కార్యక్రమం ఒక ఉద్యమంగా రూపుదిద్దుకుందని కోహెడ ఎస్సై పుల్లా అభిలాష్ అన్నారు. రోడ్డు ప్రమాదాల పట్ల చైతన్యవంతులై పరిపక్వ ఆలోచనల దిశగా ప్రజలందరి అడుగులు ముందుకు పడాలని మన బాధ్యత-మన కుటుంబానికి భరోసా అని ఎస్సై అన్నారు. ముందుగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన ఎస్సై ముందుగా భారత రత్న, నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అ క్కడ హాజరైన ప్రజల చేత ఎస్సై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహన దారులు మర్చిపోకండి,రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయి. రోడ్డు భద్రత - మనందరి బాధ్యత అని



అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండ హెల్మెట్ ధరించండి అని అన్నారు. అలాగే నాలుగు చక్రాల వాహన దారులు తప్పకుండ సీట్ బెల్ట్ విధిగా ధరించి ప్రయాణం చేయాలని ఎస్సై అన్నారు. వాహన దారులు డ్రైవింగ్ లో మద్యం సేవించి వాహనం నడపవద్దని ఎస్సై సూచించారు. అలాగే డ్రైవింగ్ చేసే సమయంలో సెల్ ఫోన్ ఉపయోగించకుండా డ్రైవ్ చేయండి అలాగే స్పీడ్ లిమిట్‌ను పాటించండి, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించండి అంటూ సూచనలు చేస్తూ ప్రజలందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కై మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి, " నో హెల్మెట్ నో ఎంట్రీ " నినాదంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకై చేపట్టాల్సిన చర్యలు గ్రామాల్లో గ్రామస్తులు తీర్మానాలు చేసుకోవడశీతో పాటు మండల పరిధిలో మొత్తం 27 గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటిస్తూ క్షేమంగా తమ గమ్యస్థాలకు చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బందెల సుజాత, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బోయిని నిర్మల - జయరాజు, సామాజిక కార్యకర్త మంజుల రెడ్డి, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య నాయకులు, మండలంలోని వివిధ గ్రామాల సంఘాల నాయకులు, వివిధ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల గణన పకడ్బందీగా నిర్వహించాలి



**వెల్దుర్తి, ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** ఎన్యుమరేటర్లు మండలంలో నిర్వహించే ఇండ్ల ఘనంగా సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తాసిల్దార్ శ్రీనివాస్ సూచించారు మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఇండ్ల గణన సర్వేకు సంబంధించి ఎన్యుమరేటర్లకు. సూపర్వైజర్లకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది 2027 సెన్సెస్ లో భాగంగా ఇండ్ల లెక్కింపు, గణనకు గ్రామాలలో సర్వే నిమిత్తం జనాభా ప్రకారం ఒక్క ఎనిమినేటర్ కు 600 నుండి 800 వరకు జనాభా వచ్చే విధంగా బ్లాక్ లను ఏర్పాటు చేసి ప్రతి బ్లాక్ కు ప్రణాళిక నక్షను తయారు చేయడం లాంటి వివరాలను పరిశీలన చేసినట్లు తాసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు మండలంలో 59మంది ఎనిమరేటర్లను పదిమంది సూపర్వైజర్ ను నియమించినట్లు తాసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు

## అంబేద్కర్ ఫ్లెక్సీ చింపేసిన దుండగులు

- రాజోలిలో గుర్తు తెలియని వ్యక్తుల దుశ్చర్య



**రాజోలి, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని కొత్త రాజోలిలో మంగళవారం ఉద్రిక్తత నెలకొంది. అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని గ్రామంలోని ఏర్పాటు చేసిన అంబేద్కర్ ఫ్లెక్స్‌ని సోమవారం అర్ధరాత్రి కొంతమంది దుండగులు చించేశారు. దళిత సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు. రాజ్యాంగ నిర్మాతను అవమానించిన వారిని గుర్తించి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నిందితులను అరెస్ట్ చేయకుంటే భారీ ఎత్తున ధర్నా చేస్తామని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## 'లవ్ అలియాబాద్' లోగో ఆవిష్కరణ




**శామీర్‌పేట్, ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** అలియాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులు అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళాలు అర్పించారు. చైర్ పర్సన్ కమటం శిరీష కృష్ణారెడ్డి 'లవ్ అలియాబాద్' లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కమటం శిరీష కృష్ణారెడ్డి, కమిషనర్ చంద్ర శేఖర్, వైస్ చైర్మన్ కాన్రెడ్డి మాలతి, కౌన్సిల్ సభ్యులు, అధికారులు, పట్టణ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పేద ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి కొండంత అండ

- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి
- 175 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే
- అక్రమాలకు పాల్పడితే రేషన్ డీలర్ల లైసెన్సులు రద్దు ఎమ్మెల్యే హెచ్చరిక

**జడ్చర్ల, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** పేద కుటుంబాల్లోని ఆడపిల్లల వివాహాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కొండంత అండగా నిలుస్తున్నాయని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. మంగళవారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ కళాభవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, 175 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలు తమ ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం అప్పుల పాలు కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఆర్థిక భరోసాను కల్పిస్తోందని తెలిపారు. ఈ పథకాలు సామాజిక సమానత్వానికి ప్రతీకలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. సామాజిక భద్రతే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. అదేవిధంగా రేషన్ బియ్యం పంపిణీలో జరుగుతున్న అక్రమాలపై ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కొంతమంది డీలర్లు రెండు నెలల



బియ్యం ఇచ్చి, మూడో నెల బియ్యం ఇవ్వకుండా అందుకు బదులుగా డబ్బులు ఇస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల బియ్యాన్ని పక్కదారి పట్టించి, డబ్బులు ఆశచూపే డీలర్లను ఉపేక్షించేది లేదని, ఇలాంటి అక్రమాలకు పాల్పడితే తక్షణమే వారి లైసెన్సులను రద్దు చేయిస్తామని హెచ్చరించారు. డీలర్లు పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, నిజమైన లబ్ధిదారులకు నేరుగా చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పార్టీ ముఖ్య నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి క్రీడలు దోహదపడతాయి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** ఉపాధ్యాయులు వృత్తిపరమైన ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి శారీరక దృఢత్వానికి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలో గత పది రోజులుగా ఉత్సాహంగా సాగుతున్న జోగులాంబ గద్వాల టీచర్స్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ఘనంగా ముగిసింది. సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్ గ్రాండ్ ఫైనల్ మ్యాచ్‌కు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా విచ్చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి మొత్తం 12 టీములు ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్నాయనీ, పది రోజుల పాటు సాగిన లీగ్ మ్యాచ్‌లలో ప్రతిభ కనబరిచిన గట్టు , గద్వాల అర్బన్ టీంలు ఫైనల్‌కు చేరుకున్నాయనీ, అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరులో గద్వాల అర్బన్ టీంపై గట్టు మండలం జట్టు అద్భుత విజయాన్ని నమోదు చేసి




విజేతగా నిలిచారని ఎస్ జి టి యు గద్వాల జిల్లా శాఖ అధ్యక్షులు తరికి గోపాల్ ప్రధాన కార్యదర్శి బి. వినోద్ లు అన్నారు. విజయం సాధించిన గట్టు మండలం టీం రన్నరప్‌గా నిలిచిన గద్వాల అర్బన్ టీంకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా స్వయంగా ట్రోఫీలను, బహుమతులను అందజేశారు. ఈ ముగింపు వేడుకలో వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు, వివిధ మండలాల ఉపాధ్యాయులు, యూనియన్ జిల్లా శాఖ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొన్నారనీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తరికి గోపాల్ అన్నారు.

## ఈసీ నగర్ లో ఉచిత వైద్య శిబిరం

**కాప్రా, ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని చర్లపల్లి సీఐ సుధాకర్ అన్నారు. మంగళవారం చర్లపల్లి లోని ఈసీ నగర్ సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ హాలులో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. శశి చేయూత చారిటబుల్ ట్రస్ట్, శ్రీ రామానుజ సేవా ట్రస్ట్, జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 150 మందికి సేవలు అందించారు. కిమ్స్ ఆసుపత్రికి చెందిన ఆర్థోపెడిక్, గైనకాలజీ, పెడియాట్రిక్స్, జనరల్ ఫిజిషియన్ వైద్యులు, ప్రతి ఒక్కరికి బీపీ, సుగర్ పరీక్షించి మందులను కూడా ఉచితంగా అందజేశారు. నేత్ర వైద్య పరీక్షలు, దంత పరీక్షలు నిర్వహించారు. ఒంటి నొప్పుల నుండి ఉపశమనం కలిగించే ఎక్సర్సైజ్ లను ప్రముఖ



ఫిజియోథెరపీ వైద్యుడు ఎం. శ్రీనివాస్ చూపించారు. భారత్ వికాస్ పరిషత్ ద్వారా మహిళలకు హిమోగ్లోబిన్ శాతం పరీక్షించి, రక్త హీనత ఉన్నవారికి ఐరన్ ఫోలిక్ మాత్రలను అందజేశారు. శరీర, అవయవ దాతల సంఘం ఆధ్వర్యంలో అవయవ దానం గురించి అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో జనహిత సేవా ట్రస్ట్, మేనేజింగ్ ట్రస్టీ ఎస్. నరసింహమూర్తి, శశి చేయూత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాగేంద్ర కుమార్, మెడికల్ క్యాంప్ కోఆర్డినేటర్ బి.నర్సింగ్ రావు, కిమ్స్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ విక్రమ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో కల్వకుర్తి మున్సిపాలిటీఅభివృద్ధి

- 22వ వార్డులో సీసీ రోడ్ పనులు ప్రారంభం
- మున్సిపల్ చైర్పర్సన్ బృంగిరత్నమాల ఆనంద్ కుమార్



**కల్వకుర్తిరూరల్, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** కల్వకుర్తిమున్సిపాలిటీ లోని 22వ వార్డులో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైనా సీసీ రోడ్ పనులను మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ,,కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డిసహకారంతో మున్సిపాలిటీలోని అన్ని వార్డులలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి లు,వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుస్తకాల రాహుల్,కౌన్సిలర్ లు కొల్లోజు రాజేష్ కుమార్,ఎజాస్,గణేష్,హన్మనాయక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు గోరటి శ్రీనివాసులు, చిన్న, మహిళా సంఘశీ నాయకురాలు రేహనా, నాయకులు బంగారి, సంతు యాదవ్,శివ,శేఖర్,శివ,పడకంటి వెంకటేష్,దున్న సురేష్, నవీన్, శివ, బన్నీ తదితరులు ఉన్నారు.

## జాతీయ అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

- పోస్టర్‌ను ఆవిష్కరించిన మల్కాజ్గిరి ఎంపి ఈటల రాజేందర్



**శామీర్‌పేట్, ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** జాతీయ అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ను మల్కాజ్గిరి ఎంపి ఈటల రాజేందర్ శామీర్‌పేట లోని తన నివాసంలో మంగళవారం ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు పై అగ్నిమాపక వారోత్సవాల నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించడం గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు చేస్తున్న ఆ వారోత్సవాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం శామీర్ పేట్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎన్.శివప్రసాద్, ఫైర్ ఫైటర్ నాగి రెడ్డి లు మాట్లాడుతూ.. 1944 ఏప్రిల్ 14న ముంబై ఓడరేవులో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో అమరులైన అగ్నిమాపక సిబ్బందికి నివాళులర్పిస్తూ, ప్రజలలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించడానికి జాతీయ అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20 వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యత



**వెల్దండ, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్సై కురుమూర్తి అన్నారు. ప్రమాదాలపై ప్రజలను చైతన్యం చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, నాయకులపై ఉందన్నారు. మండల కేంద్రంలో మంగళవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమంలో భాగంగా వివిధ పార్టీల నాయకులు, వాహనదారులతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. రోడ్డు నిబంధనలను వాహనదారులు తప్పనిసరిగా పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని అన్నారు. ప్రజలందరూ రోడ్డుపై తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలన్నారు. పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడం మూలంగానే తరచూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు హరికిషన్ నాయక్, నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్, కేసమల్ల కృష్ణ, సర్పంచులు మొక్తాల రమేష్, శ్రీను నాయక్, గన్య నాయక్, అరుణ్ నాయక్, భాగ్యమ్మ పూల్ సింగ్ నాయక్, నాయకులు పుల్లయ్య, కడారి శ్రీను, రమేష్, గుద్దేటి కష్టాల్, బడక రామకృష్ణ, మండల యూత్ అధ్యక్షులు భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి జలాశయం నిర్మాణంతో కల్వకుర్తి ఎడారే..

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**వెల్దండ, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుడుతున్న గొల్లపల్లి జలాశయం నిర్మాణంతో కల్వకుర్తి ప్రాంతం ఎడారిగనే మారిపోతుందని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం వెల్దండ బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడరు. గొల్లపల్లి జలాశయం చేపడితే.. కేఎల్ డి-82 చివరి ఆయకట్టుకు సాగునీరు అందించడం కుదరదన్నారు. ఈ ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని, తక్షణమే జలాశయం నిలుపుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ ప్రాజెక్టుల పూర్తిపై పూసేత్తని ప్రభుత్వం.. కొత్త ప్రాజెక్టుల పేరుతో డబ్బులు దండుకునేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్ర ఏపీ సీఎం 2001లో నని కేవలం లేఖరాలకు ఇచ్చి తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గొల్లపల్లి జలాశయ నిర్మాణాన్ని రద్దు చేయాలని లేని పక్షంలో ఈ ప్రాంత రైతన్నల పక్షాన రాష్ట్రస్థాయిలో ఉద్యమిస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ ఐజాక్, మాజీ ఎంపీటీసీ నాగులు నాయక్, నాయకులు నిరంజన్, శంకర్ నాయక్, అల్వాల్ యాదవ్, రాజు, సామేల్, కొండల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల పనుల కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య నాయకులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్, బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారులు రోడ్డు నియమనిబంధనకు తప్పనిసరిగా పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. మద్యం సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ.. వాహనాలు నడపరాదని రోడ్డు అనేది అందరిదీ. కానీ నియమం



పాటించకపోతే అదే రోడ్డు మన పాలిట యమపాశం అవుతుంది. భారతదేశంలో ప్రతి సంవత్సరం 1.5 లక్షల మందికి పైగా రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారన్నారు. ప్రతి 4 నిమిషాలకు ఒక నిండు ప్రాణం పోతుతుందని అని అన్నారు. ఈ మరణాల్లో 90% నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. డ్రైవింగ్ చేసేటప్పుడు నియమాలు తెలియడం కాదు, పాటించడం ముఖ్యమన్నారు. రోడ్డు మీద హుందాగా, బాధ్యతగా నడపడం మన సంస్కారం, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరు వాహనాలకు ఇన్సూరెన్స్ క్రమం తప్పకుండా తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతవెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్, చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్, ట్రాఫిక్ సిఐ సతీష్, మున్సిపల్ కౌన్సిలర్ లు బండారి శైలజాఆగి రెడ్డి, మద్దెల శ్రీనివాస్, క్రిష్ణా నాయక్, తాళ్ళపల్లి నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, మాజీ సొసైటీ చైర్మన్లు వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు పడాల ప్రభాకర్, రాములు, మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, టేకులపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
15 ఏప్రిల్ 2026

# సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

- యూటీఎఫ్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాదగిరి
- ఘనంగా టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం




**చేర్యాల, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యూటీఎఫ్ 13వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం చేర్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద టీఎస్ సంఘం జెండాను మండల సీనియర్ నాయకులు పూర్వ జిల్లా ఉపాధ్యక్షులు బి.బాల్ రెడ్డి చేత పతావిష్కరణ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాదగిరి హాజరై మాట్లాడుతూ.. 1974 ఆగస్టు 10వ తేదీన అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ సూత్రాలుగా హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా ప్రాంతాలు, క్యాడర్లు, మేనేజ్మెంట్లు, కులాలు, మతాల వారిగా ఉన్న సంఘాల అంతరాలను అధిగమించి రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులందరినీ సమైక్యపరిచి రాష్ట్రవ్యాప్తంగా ఒకే సంఘం ఉండాలనే దృఢ సంకల్పంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్థాపన జరిగిందని ఉమ్మడి రాష్ట్రంలో 40 సంవత్సరాల కాలం పాటు తెలంగాణ రాష్ట్రంలో గత 12 సంవత్సరాలుగా పాఠశాల విద్యారంగ పరిరక్షణ కొరకు, ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం కొరకు స్వతంత్రంగాను, ఐక్యంగాను రాజీలేని సమరశీల పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం టీఎస్ యుటిఎఫ్ సంఘం అని వారు కొనియాడారు.అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో స్థానికత, బలవంతపు రిటైర్మెంట్లు, పని గంటలు, పనిదినాలు పెంచుటకు వ్యతిరేకంగాను, రీగ్రూపింగ్ స్కేల్స్ సాధన, ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీమ్, అప్రెంటిస్ విధానం రద్దు, 2002 డీఎస్ సీ అన్ ట్రైన్ ద్వారా నియమకమైన స్పెషల్ విద్యా వాలంటీర్లకి పాత పెన్షన్ విధానం వర్తింపు, నోషనల్ ఇంక్రిమెంటు, మరియు 2009లో ఉపాధ్యాయులకు 32 వేల పదోన్నతులు ఇప్పించడంలోను ఉమ్మడి రాష్ట్రంలో యూటీఎఫ్ కృషి చేసిందని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం టీఎస్ యుటిఎఫ్ గా ఉద్యోగులకు 30 శాతం ఫిట్మెంట్తో పిఆర్సి సాధన,2024లో పదోన్నతులు సాధించుకోవడం జరిగిందని అన్నారు. జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను విడుదల చేయాలని, పిఆర్సి రిపోర్టును తెప్పించుకొని బహిర్గతపరిచి 50 శాతంతో ఫిట్మెంట్ జూలై 1, 2023 నుండి అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఉపాధ్యాయుల, పెన్షనర్ల పెండింగ్ బిల్లులన్నింటినీ క్లియర్ చేయాలని, విద్యా కమిషన్ రిపోర్టులోని కొన్ని సిఫారసులు పాఠశాల పరిరక్షణకు మరియు ఉపాధ్యాయులకు వ్యతిరేకంగా నూతన జాతీయ విద్యా విధానం 2020కి అనుకూలంగానూ ఉన్నందున ఉపాధ్యాయ సంఘాలతో చర్చించిన తర్వాతనే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని, ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) సీనియర్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని, మోడల్ స్కూల్, గురుకుల ,కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ చేర్యాల మండల అధ్యక్షులు తలారి కనకయ్య, మద్దూరు మండల ప్రధాన కార్యదర్శి కాటం శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు టి.మేరీ సుజాత, పెన్షనర్ల సంఘం నాయకులు కె.రాజిరెడ్డి, కాసం ఉమారాణి, పుట్ట యాదయ్య, మండల కమిటీ సభ్యులు పాక చంద్రమౌళి, పుట్ట మల్లికార్జున్, బొల్లంసంపత్, కొంగరి ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు.

## రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**పెద్దశంకరంపేట, ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని శివయ్య పల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని వాటిని రైతులు సద్వినియోగం చేసుకొని రైతులు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ నారా గౌడ్ సంగమేశ్వర్ మురళి పంతులు రాజేందర్ గౌడ్. దేవేందర్ హరిప్రసాద్ రెడ్డి. పెరుమాండ్లగౌడ్. సంతోషి ప్రవీణ్. శ్రీనివాస్ రవి నాయక్ ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్లు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీసు వాహనం ఢీకొని ఏఎస్ఐ మృతి

- మనూర్ మండల పోలిస్ నేషన్ ముందు (ఏఎస్సై) గోవింద్ నాయక్పై దూసుకెళ్లిన పోలీస్ వాహనం
- రక్తపు గాయాలు కాగా ఏఎస్ఐ గోవింద నాయక్ మృతి



**నారాయణఖేడ్ ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** నారాయణఖేడ్ నియోజకవర్గం మనూరు మండల పోలీస్ స్టేషన్ దగ్గర జరిగింది. మనూర్ ఎస్సై కోటేశ్వరరావు కథనం ప్రకారం.మృతి చెందిన గోవింద్ నాయక్ కుటుంబీకుల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి .సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని డి ఎన్ టీ తాండకు చెందిన గోవింద్ నాయక్ మండల కేంద్రం మనూ ర్ పోలీస్ స్టేషన్లో ఎ ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్నారు సోమవారం రాత్రి పెట్రోలింగ్ కోసం విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ గోవింద్ . కానిస్టేబుల్ వెంకటేష్. పోలీస్ స్టేషన్ ఆవరణలో తాసిల్దార్ కార్యాలయం ముందు నిలబడి పాయింట్ చెక్ చేస్తున్న సమయంలో పెట్రోలింగ్ వాహనం డ్రైవర్ అయిన రామారావు పోలీస్ స్టేషన్ బులోరా వాహనాన్ని ఆ జాగ్రత్తగా . వేగంగా నడుపుతూ వచ్చి ఏఎస్ఐ గోవింద నాయక్ కి వాహనంతో గుద్దడంతో ఏఎస్ఐ గోవింద నాయక్ కింద పడగా రక్తము గాయాలు కావడంతో చనిపోవడం జరిగింది మృతి చెందిన ఏఎస్ఐ గోవింద్ నాయక్ కుమారుడు సుప్రీత్ నాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు మృతి చెందిన గోవింద్ నాయక్ ఇద్దరు కుమారులు . ఒక కుమార్తె కలిగి ఉన్నారు పోస్టుమార్టం నిర్వహించి డి ఎన్ టీ తండాలో అంతక్రియలు నిర్వహించారు. గోవింద్ నాయక్ కుమారుడు సుప్రీత్ నాయక్ . తోపాటు తాండా వాసులు మాట్లాడుతూ.. ఏఎస్ఐ గోవింద్ నాయక్ మృతి కి కారణమైన రామారావుపై చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బాలుర హాస్టల్ పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** నారాయణపేట జిల్లా, ఉట్కూరు మండల కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , జిల్లా ఎస్పీ వినీత్ సంయుక్తంగా పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు వసతి గృహంలోని బాత్రూమ్లు, నివాస గదులు, వంటశాల తదితర సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు. ముఖ్యంగా విద్యార్థులు బాత్రూమ్లను ప్రతిరోజూ సక్రమంగా ఉపయోగిస్తున్నారా లేదా బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందా అని అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో సమావేశమై వారి దినచర్య గురించి తెలుసుకుని,చదువుపై దృష్టి సారించాలని, సమయపాలన పాటించాలని సూచించారు. చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, శారీరక మరియు మానసిక ఆరోగ్యం కోసం క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు.తదుపరి విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వంటల నాణ్యత, ఆహారపు మెనూ గురించి వివరాలు తెలుసుకున్నారు.ఆహారం పోషకాహారంతో కూడి ఉండేలా చూడాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన సినిమా వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూవిద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా వసతి గృహాల్లో అన్ని మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.పరిశుభ్రత, క్రమశిక్షణ, సమయపాలన ప్రతి విద్యార్థి జీవితంలో కీలకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగాలంటే విద్యతో పాటు నైతిక విలువలు కూడా అవసరమని తెలిపారు.క్రమశిక్షణతో జీవనం గడిపితే జీవితంలో విజయాలు సాధించవచ్చని చెప్పారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలకు ఎస్.ఎ. రైటింగ్, లో పాల్గొన్న పిల్లలకు ప్రైజ్ లు డిస్ట్రిబ్యూషన్ చేసినారు. ఈ కార్యక్రమంలో ఉట్కూరు సర్పంచ్ రేణుక, ఈ.డి.ఎస్.సి.కార్పొరేషన్ అబ్దుల్ ఖలీల్, తహసీల్దార్ రవి పరమేశ్, వెంకటేశ్ వార్డెన్, సి.ఐ.ఎస్.ఐ.సంబంధిత శాఖల అధికారులు, వసతి గృహ సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులు, పాస్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి

- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట, ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** నియోజకవర్గంలోని క్రైస్తవులు పాస్టర్ల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అచ్చంపేట శాసనసభ్యులు వంశీకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని శాలెం ఎంబి చర్చి ఆవరణలో నియోజకవర్గంలోని నూతన పాస్టర్ల కమిటీ ని సన్మానించారు. అచ్చంపేట క్రిస్టియన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని క్రైస్తవులు పాస్టర్లు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రస్తుత కమిటీ ద్వారా కార్యక్రమాలు నిర్వహించుకోవాలని వారి ఆధ్వర్యంలోని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని సూచించారు. పాస్టర్లు క్రైస్తవులు ప్రభుత్వమే ఈ ప్రభుత్వానికి వారి సహకారం దీవెనలు ఎప్పటికీ ఉండాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన పాస్టర్ల కమిటీని ఘనంగా సన్మానించారు అదేవిధంగా పాస్టర్ల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సన్మానించారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట నియోజకవర్గం పాస్టర్ల సంఘం గౌరవ అధ్యక్షులు ఆశీర్వాదం,అధ్యక్షులు కే .అబ్రహం, ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్, జాన్ సాలోమోన్ ,ప్రధాన కార్యదర్శి షాలెం రాజు, సహాయ కార్యదర్శులు ఆర్ వెంకటయ్య, సంధ్యారాణి. తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి

- రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి



**పెబ్బేరు ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** గ్రామీణ ప్రాంతాల్లోని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తోమాలపల్లి గ్రామ యువకులకు క్రికెట్ కిట్స్ను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. క్రీడలు శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, గ్రామీణ స్థాయిలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. యువత సమయాన్ని వృథా చేయకుండా క్రీడల్లో నైపుణ్యం సాధించి, రాష్ట్ర మరియు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, కౌన్సిలర్లు జమ్ములమ్మ, పర్వీన్ షకీల్, తాటికొండ కృష్ణ, భాగ్యలక్ష్మి శివ, గ్రామ సర్పంచ్ జి. అశోక్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, నాయకులు తిరుపతయ్య, రంజిత్ కుమార్, వినయ్, రంగన్న యాదవ్,సతీష్, శ్రీను, గంగన్న నాయుడు, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ తప్పనిసరి

- ప్రమాదాల్లో హెల్మెట్తో ప్రాణాపాయం నుండి రక్షణ
- హెల్మెట్ ధరించని కారణంగానే వాహనదారులు మృత్యువాత
- అల్లాపూర్ సర్పంచ్ ఉచితంగా హెల్మెట్ల పంపిణీ
- మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్

**మునిపల్లి, ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్ వాహనదారులకు సూచించారు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని అల్లాపూర్ గ్రామ సర్పంచ్ నారాయణ యాదవ్ తన సొంత నిధులతో గ్రామంలోని ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా హెల్మెట్ లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్ హాజరై హెల్మెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయం నుండి రక్షణ పొంది, సురక్షితంగా గమ్య స్థానాలు చేరుకోవాలని ద్విచక్ర వాహనదారులకు సూచించారు. ప్రతి సంవత్సరం చాలా మంది వాహన దారులు రహదారి ప్రమాదాలలో కేవలం హెల్మెట్ ధరించని కారణంగానే మరణిస్తున్నారన్నారు. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్ ధరిస్తే, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పటికీ చిన్న గాయాలతో ప్రాణాలను రక్షించుకొనే పరిస్థితులు ఉంటాయన్నారు. రహదారి ప్రమాదాల్లో 50శాతం వాహనదారులు హెల్మెట్ ధరించని కారణంగానే మరణిస్తున్నారన్నారు. హెల్మెట్ ధరించుట వలన కలిగే లబ్దిని వాహనదారులకు సూచించారు. సర్పంచ్ నారాయణ యాదవ్ మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు, ప్రజల్లో భద్రతపై అవగాహన కల్పించేందుకు ద్విచక్ర వాహనదారులకు స్థానిక ఎస్సై రాజేష్ నాయక్ చేతుల మీదుగా ఉచితంగా హెల్మెంట్ లు పంపిణీ చేయడం జరిగిందన్నారు.



హెల్మెంట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారు రోడ్డు ప్రమాదంలో గాయాలు, అలాగే కొంతమంది మృతి చెందడం జరుగుతుందని ద్విచక్ర వాహనదారులు ప్రాణ రక్షణ కోసం హెల్మెంట్ తప్పకుండా ధరించాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# రోడ్ సేఫ్టీపై అవగాహన పెంచుకోవాలి

- కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ డీ.వి శ్రీనివాసరావు




**మెదక్, ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** ప్రస్తుత సమాజంలో అతివేగం, నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ఎందరో విలువైన తమ ప్రాణాలను కోల్పోతున్నారని.. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు చేయాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నివారించే ఉద్దేశంతో అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా రాందాస్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ పై జిల్లా అధికారులు, ఆటో డ్రైవర్స్, విద్యార్థుల సమక్షంలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించిన అనంతరం, సెల్ఫీ పాయింట్, ప్రారంభించారు. ఈ సందర్భంగా లిరోడ్డు భద్రత సేఫ్టీ కమిటీ చైర్ పర్సన్ గా కలెక్టర్లి మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం పెంచి రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అతివేగం నిర్లక్ష్యం తోనే రోడ్డు ప్రమాదాలు జాగ్రత్తలతో ప్రాణాలు కాపాడుకోవచ్చు రోడ్ సేఫ్టీ పై అవగాహన పెంచుకోవాలని ప్రస్తుత సమాజంలో అతివేగం, నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ఎందరో విలువైన తమ ప్రాణాలను కోల్పోతున్నారని.. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీడీవి శ్రీనివాసరావు మాట్లాడుతూ మనం తీసుకునే జాగ్రత్తలతోనే రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉంటామన్నారు. అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో చైతన్యం పెంచి రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు సర్పంచ్ అధ్యక్షతన గ్రామానికి రోడ్డు కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గ్రామ సభలో రోడ్డు భద్రత నిబంధనలు ప్రజలకు వివరించడం జరిగిందన్నారు.. పంచాయతీరాజ్, ఆర్అండ్ బీ, రవాణా శాఖ అధికారులు.. రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయాలన్నారు. ప్రాణాల కంటే ఏది విలువైంది కాదని చిన్న చిన్న జాగ్రత్తలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. గ్రామాల్లో అత్యవసర వేళ సంప్రదించాల్సిన అంబులెన్స్, పోలీసుల నెంబర్ పై అవగాహన కల్పించాలని సూచించారు. అందరి భాగస్వామ్యంతోనే రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని.. ప్రతి ఒక్కరూ రోడ్డుపైకి వచ్చినప్పుడు బాధ్యతతో మెలగాలని సూచించారు. అనంతరం ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి, మునిసిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి అధికారి డిఆర్డిఓ శ్రీనివాసరావు, నేషనల్ హైవే డి .ఈ ప్రవీణ్ రెడ్డి ఈఏ ఈ.ఈ కరుణ, తదితరులు పాల్గొన్నారు.

## బార్డర్ చెక్పోస్ట్ వద్ద గోవా అక్రమ మద్యం పట్టివేత




**కృష్ణ, ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** కృష్ణ మండల మండలం గుడేబల్లూరు శివారులో బార్డర్ చెక్ పోస్ట్ వద్ద మంగళవారం ఉదయం అక్రమంగా గోవా నుండి హైదరాబాద్ కు వాహనంలో తరలిస్తున్న గోవా మద్యం సిఐ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్ డిపిఎల్ , 06 బాటిళ్లును సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు, 7 లీటర్ల, బాటిళ్లను సీజ్ చేసి నారయణపేట ఎస్ హెచ్ ఓ ఆఫీస్ కి అప్పగించడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ సీఐ శ్రావణ్ కుమార్, కానిస్టేబుల్ రవి, చందర్, పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల అమలే నిజమైన ఘననివాళి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు బ్యూరో,ఏప్రిల్14 (జనం సాక్షి):** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాల కృషికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆయన చూపిన దారిలోనే ప్రజాస్వామ్య భవిష్యత్తు నిర్మాణమైన దని, మహోన్నత వ్యక్తుల ఆశయాలను అమలు చేయడమే, నిజమైన ఘన నివాళి అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద ఉన్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం బస్ స్టాండ్ కూడలి అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ సమావేశ మందిరం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై సభాస్థలి సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల ఘటించి, జ్యోతి ప్రజ్వనలతో ఉత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు,రాజ్యాంగ నిర్మాణానికి చేసిన కృషి మరువలేనివని, అంబేద్కర్ ఘన కీర్తి ప్రపంచ నలుమూలల వ్యాప్తి చెందడంతో పాటు ప్రపంచానికే మార్గదర్శిగా నిలిచారని కొనియాడారు. డాక్టర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, సామాజిక న్యాయం కోసం చేసిన అసాధారణ కృషి చిరస్మరణీయమైనవని, సమానత్వం, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వం అనే రాజ్యాంగ విలువలను ప్రతి పౌరుడూ జీవితంలో ఆచరిం చాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్పర్సన్ మాట్లాడుతూ 135వ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం సంతోషకరమైన విషయమని మహానుభావుడు చూపించిన మార్గంలోనే కుల, మత వర్ణ వర్గ ప్రాంత భేదాలు లేకుండా అందరూ కలిసి సమాజ అభివృద్ధిలో ముందుకు సాగాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మున్సిపల్ చైర్పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్పర్సన్ అయేషా బేగం, ఆర్డీవో వెంకటేష్, డీఎస్పీ కిషోర్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు, ప్రజా ప్రతిని ధులు, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో మంగళవారం నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా అగ్నిమాపక వారోత్సవాల వాల్ పోస్టర్‌ను స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అగ్నిమాపక అధికారి కె.వి. సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి ఏప్రిల్ 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా వివిధ అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. మొదటి రోజు స్థానిక అగ్నిమాపక కేంద్రంలో స్టాల్ ఏర్పాటు చేసి అగ్నిమాపక అమరవీరులకు మౌనం పాటించి నివాళులు అర్పించినట్లు తెలిపారు. రెండవ రోజు ప్రజా ప్రదేశాల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. మూడవ రోజు గృహాల్లో జరిగే ఎల్పిజి, విద్యుత్ అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని, నాలుగవ రోజు ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఐదవ రోజు పెట్రోల్ బంకులు, ఎల్పిజి గోడౌన్లు పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఆరవ రోజు ఫంక్షన్ హాళ్లు, పాఠశాలలు, కళాశాలలు, సినిమా థియేటర్లు మరియు బహుళ అంతస్తుల భవనాల్లో అగ్ని ప్రమాదాల సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలపై కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. చివరిగా ఏడవ రోజు పాఠశాల, కళాశాల విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేస్తామని తెలిపారు. వారం రోజులపాటు జరిగే అగ్నిమాపక వారోత్సవాలను ప్రజలు భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అదనపు ఎస్పీ నరేష్, బీసీ డెవలప్మెంట్ అధికారి ఇందిరా, స్థానిక అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, మహదేవ్‌పూర్ అగ్నిమాపక అధికారి రవి, సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక న్యాయానికి ప్రతీక అంబేద్కర్

- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**బెల్లంపల్లి, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** సామజిక న్యాయానికి ప్రతీక అంబేద్కర్ అని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ 135వ జయంతి సందర్బంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈసందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక న్యాయానికి ప్రతీకగా, సమానత్వానికి మార్గదర్శిగా నిలిచారని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు. అంబేద్కర్ ఆలోచనలు సమాజ మార్పుకు దిక్సూచిగా నిలుస్తాయని, విద్య మరియు అవగాహన ద్వారానే సమాజంలో నిజమైన అభివృద్ధి సాధ్యమని తెలిపారు. అనంతరం అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో విస్తరించేందుకు సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. యువత, మహిళలు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని సమానత్వం, న్యాయం, హక్కుల పరిరక్షణపై నినాదాలు చేశారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ దావ స్వాతి రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్యకర్తల కృషి వల్ల అధికారంలోకి పార్టీలు

- రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు



**కాటారం ఏప్రిల్ 14 (జనం సాక్షి):** క్రమశిక్షణ, అంకితభావంతో పని చేస్తూ పార్టీ పటిష్టతకు పాటుపడాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం ధనవాడ లోని మంత్రి సగృహంలో ఇటీవల నూతనంగా జిల్లా కాంగ్రెస్ కమిటీకి ఎన్నికైన అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య , ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, కార్యదర్శి అంగజాల అశోక్ లు మంత్రి శ్రీధర్ బాబును శాలువాతో సత్కరించారు. జిల్లా కమిటీలో అవకాశం కల్పించినందుకు మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు గమాట్లాడుతూ ప్రభుత్వ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, ప్రభుత్వం మళ్లీ వచ్చేలా ప్రజాప్రతినిధులు పార్టీ పదవులల్లో ఉన్నవారు కృషి చేయాలని హితువు పలికారు.ఇటీవల ఎంపికైన జిల్లా కమిటీ సభ్యులకు మంత్రి శ్రీధర్ బాబు శుభాకాంక్షలు తెలిపారు.

# చిన్నారుల 'భవిత' భద్రమేనా!

- ఇసుకకు బదులు డస్ట్ వాడకం... బాలకార్మికులతో పనులు...
- వికలాంగ విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కరువు.. కాంట్రాక్టర్ కాసుల కక్కుర్తి...!






**కొత్తగూడ ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** దివ్యాంగ చిన్నారులకు ఉజ్వల భవిష్యత్తును అందించాలని ప్రభుత్వం కోట్లు ఖర్చు చేస్తోంది.ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం సకల సౌకర్యాలతో కూడిన భవనాన్ని నిర్మించాలని సంకల్పించింది. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి చూస్తుంటే ఆ చిన్నారుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వాల్సిన భవనమే వారి ప్రాణాలకు గండంగా మారేలా కనిపిస్తోంది.మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని అంగడి సెంటర్ వద్ద జరుగుతున్న 'భవిత' భవన నిర్మాణ పనులలో నాణ్యత పూర్తిగా కరువైంది.

**నిబంధనలు గాలికే.. కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం:**

ఈ భవన నిర్మాణంలో కాంట్రాక్టర్ లాభార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారు.ఇటుకల మధ్య వాడాల్సిన మేలిరకం ఇసుకను పూర్తిగా పక్కనబెట్టి, దానికి బదులుగా రాళ్ల డస్ట్‌ను వినియోగిస్తున్నారు. సిమెంట్ నిష్పత్తి కూడా నామమాత్రంగానే ఉంచి, డస్ట్‌తో గోడలు నిర్మిస్తున్న వైనంపై స్థానికులు మండిపడుతున్నారు. కనీసం నీటి క్యూరింగ్ కూడా సరిగ్గా చేయడం లేదని,దీంతో గోడలు పట్టు కోల్పోయి స్వల్ప కాలంలోనే పగుళ్లు ఇచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

**మరో దారుణం.. నిర్మాణంలో బాలకార్మికులు!**

ఒకవైపు చిన్నారుల చదువు కోసం భవనం కడుతుంటే, అదే భవన నిర్మాణంలో బాలకార్మికులు దర్శనమివ్వడం స్థానికంగా కలకలం రేపుతోంది. బడిలో ఉండాల్సిన పసిమొగ్గలు, కాంట్రాక్టర్ కక్కుర్తి వల్ల ఇటుకలు మోస్తూ, సిమెంట్ పని చేస్తూ కూలీలుగా మారారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాల్సిన చోటే ఇలా బహిరంగంగా చట్టాల ఉల్లంఘన జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.

**అధికారుల నిర్లక్ష్యం**

వైకల్యంతో ఇబ్బంది పడుతున్న పిల్లలకు అండగా ఉండాలని మంత్రి సీతక్క ఈ భవన నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించారు.అయితే పనులను పర్యవేక్షించాల్సిన ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఏఈ, ఇతర ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కాంట్రాక్టర్‌కు వరంగా మారింది.అధికారుల కళ్ళముందే ఇంత దారుణంగా నాసిరకం పనులు జరుగుతున్నా, బాలకార్మికులతో పనులు చేయిస్తున్నా....అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక పెద్ద ఎత్తున 'కమీషన్ల పర్వం' నడుస్తోందని మండల వ్యాప్తంగా చర్చ జరుగుతోంది.ఈ భవనంలో ఉండే పిల్లలు కనీసం నడవలేని స్థితిలో ఉంటారు.అలాంటి వారి కోసం కట్టే భవనం ఇంత బలహీనంగా ఉంటే రేపు ఏదైనా ప్రమాదం జరిగితే పిల్లలను కాపాడుకునేది ఎలా అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నాణ్యత లేని ఈ భవనం చిన్నారుల పాలిట శాపంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ అడ్డగోలు నిర్మాణం బాలకార్మికుల వినియోగంపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి విచారణ జరిపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, చట్టాలను అతిక్రమిస్తున్న కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని, విధి నిర్వహణలో విఫలమైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### అగ్ని మాపకశాఖ నియమాలు, ప్రమాదాలు జరగకుండా

## తగిన జాగ్రత్తలు పాటించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు, ఏప్రిల్14 (జనం సాక్షి):** అగ్ని మాపకశాఖ నియమాలు పాటిస్తూ.. ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్‌సూచించారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నందు అగ్ని నివారణ పట్ల అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబాయి డాక్ యార్డులో ఒక నౌకకు అగ్ని ప్రమాదం సంభవించి విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన 66 మంది అగ్నిమాపక దళ సిబ్బందిని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక దళ వారోత్సవాలు నిర్వహించబడుతున్నాయి. హోటళ్లలో అగ్నిమాపక పరికరాలు అన్ని వేళలా పని చేసేలా ఉంచాలని,ప్రతి అంతస్తులో మెట్ల ద్వారాలు,అగ్నిమాపక పరికరాల స్థానం తెలిపే ఎస్కేప్ ప్లాన్ ఉంచాలని తెలిపారు.ఎయిర్ కండిషనర్ ద్వారా మంటలు వ్యాప్తి చెందకుండా డ్యాంపర్స్ ఏర్పాటు చేయాలని వాటిని ఆటోమేటిక్ డిటెక్టివ్ సిస్టంకు అనుసంధానం చేయాలని సూచించారు.విద్యుత్ వైరింగ్, స్విచ్ లు,ఇతర పరికరాలు క్రమం తప్పకుండా చెక్ చేసుకోవాలని ఏమైనా లోపాలు ఉంటే సరి చేసుకోవాలని అన్నారు.సిబ్బంది అందరికీ హోటల్ ఎక్విప్మెంట్ పై శిక్షణ ఇవ్వాలని తెలిపారు. తరచూ మాక్ డ్రిల్స్ నిర్వహించాలని అగ్నిప్రమాద లాంటి అత్యవసర సమయంలో ఏ విధంగా ప్రవర్తించాలో శిక్షణ ఇవ్వాలని పేర్కొన్నారు.వంట గదిలో అగ్నిప్రమాదం జరగకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ముఖ్యంగా ఎల్పిజి, సిలిండర్లో ఇతర వస్తువులు భద్రపరిచే చోట తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. హోటల్లో బస చేసే ముందు అని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా ప్రమాద సమయంలో బయటకు వెళ్లే మార్గాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మున్సిపల్ చైర్పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్పర్సన్ అయేషా బేగం, ఆర్డీవో వెంకటేష్, డీఎస్పీ కిషోర్, అగ్నిమాపక శాఖ అధికారి నాగరాజు,స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె.కుమారస్వామి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బావిలో దూకి మహిళ ఆత్మహత్య



**చిట్యాల, ఏప్రిల్ 14 (జనంసాక్షి):** మండలం లోని చల్లగరిగ గ్రామంలో మతిస్థిమితం సరిగా లేని ఓ మహిళ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళ వారం చోటచే సుకుంది. గ్రామస్తులు, చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. చల్లగరిగ గ్రామానికి చెందిన మ్యాదరి మల్లేష్, భార్య మ్యాదరి పద్మ (46) గత కొంతకాలంగా మతిస్థిమితం సరిగా లేక ఇబ్బంది పడుతోంది. సోమవారం ఉదయం కుటుంబ సభ్యులు బయటకు వెళ్లిన క్రమంలో, ఆమె ఇంట్లోంచి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయింది. సాయంత్రం వరకు ఆమె తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు చుట్టుపక్కల వెతికారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం గ్రామ శివారులోని ముచినిపర్తి వెళ్లే దారిలో ఉన్న బావిలో పద్మ మృతదేహం తేలి ఉండటం గమనించారు. మృతదేహాన్ని బయటకు తీసి చిట్యాల సివిల్ హాస్పిటల్ కు పోస్టుమార్టం తరలించారు. మృతురాలి భర్త మల్లేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## గడప గడపకు వస్తా సమస్యలు పరిష్కరిస్తా

- ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు



**ఖానాపూర్ ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** గడప గడపను సందర్శిస్తా క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ ఉద్ఘాటించారు. మంగళవారం మండలంలోని పాత ఎల్లాపూర్ గ్రామంలో సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం సంతోషకరంగా ఉందని అన్నారు. ప్రతి ఒక్క పౌరుడు బాబా సాహెబ్ స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని సూచించారు. బడుగు బలహీన వర్గాల తో పాటు భారతదేశంలోని ప్రతి పౌరుడు అన్ని వర్గాలలో బాబాసాహెబ్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఏదో ఒక అంశాన్ని అనుభవిస్తున్న వారేనని అన్నారు. ప్రభుత్వాలు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి కానీ స్థానికంగా ఉండేది మనం మాత్రమేనని అలాగని ప్రభుత్వ పథకాల వర్తింపులో తమకు అవకాశం రాకపోయినప్పటికీ తమ కుటుంబానికి తాము ఏమి చేస్తున్నామో గమనించుకోవాలని సూచించారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్ని వర్గాలకు అన్ని విభాగాలలో సమన్యాయం చేకూర్చేది ఒక్క కాంగ్రెస్ పార్టీ అన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రశాంత్ రెడ్డితోపాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగల భూషణ్, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, డిసిసి ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రాజురా సత్యం, మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్, ఎంపీడీవో రమాకాంత్, ఎంపీఓ రత్నాకర్ రావుల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో సత్తా చాటిన జాదవ్ రిషి ఆరాధ్య



**నేరడిగొండ ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** మండ లంలోని సావ్రర్ గాం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు జాదవ్ తానాజీ– సుశీల కూతురు జాదవ్ రిషి ఆరాధ్య రాష్ట్ర మాధ్యమిక ఇంటర్మీడియట్ బోర్డు ఇటీవల ప్రకటించిన ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 465 మార్కులు సాధించి సత్తా చాటారు. హైదరాబాదులోనే ఓ ప్రైవేట్ కళాశాలలో చదివే రిషి ఆరాధ్య ఎంపీసీ విభాగంలో ఉత్తమ మార్కులు సాధించడం పై కుటుంబ సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో జిల్లాను అభివృద్ధి చేస్తా

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం స్ఫూర్తితో భూపాలపల్లి జిల్లాను అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చి దిద్దుతామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. డా బిఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ఎస్సి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, ఎస్సి, ఎస్టీ, బిసి సంఘాల ప్రతినిధులతో కలిసి డా బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 7 కోట్లతో అంబేద్కర్ భవనం, 2 కోట్లతో రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కార్పోరేట్ స్థాయిలో విద్యను అభ్యసించేందుకు గణపురం మండలం మైలారంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను నిర్మిస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి నుండి గూడెప్పాడు వరకు 664 కోట్లతో నాలుగు వరుసల రహదారి నిర్మాణం చేయనున్నామని తెలిపారు. బైపాస్ రహదారి నిర్మాణానికి రూ.500 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. డా బిఆర్ వ్రాసిన రాజ్యాంగం చాలా గొప్పదని, చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తామంటే కుదరదని తెలిపారు. జిల్లాలో కూడళ్ల అభివృద్ధికి వ్యాపారులు సహకరించాలని, రహదారుల వెడల్పులో దుకాణాలు పోతే మున్సిపాలిటీ ద్వారా షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించి వ్యాపారాల నిర్వహణకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. రూ.63 కోట్ల నిధులు తీసుకొచ్చి భూపాలపల్లి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తయారు చేసేందుకు చర్యలు తీసుకున్నామని, డా బి ఆర్ అంబేద్కర్ గురించి తెలుసుకునేం దుకు పుస్తకాలు లైబ్రరీలో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భారతదేశంలో ఉండే ప్రతి పుస్తకం భూపాలపల్లి గ్రంథాలయం ఉండేలా చర్యలు తీసుకుంటామని, తన నిధులను గ్రంథాలయానికి కేటాయించి పుస్తకాలు కొనుగోలు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతానని తెలిపారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్, డా బిఆర్ అంబేద్కర్ లపై నిర్వహించిన ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలను అందచేశారు.

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ డా బిఆర్ అంబేద్కర్ మనం చేయాల్సిన పనులు చట్టం ద్వారా తెలియజేశారని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ కల్పించి విద్యా ఉద్యోగాలతో పాటు జీవించే హక్కును కల్పించాలని ఆయన తెలిపారు. ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ రాజ్యాంగ విలువలకు కట్టుబడి జీవించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజా హక్కుల కోసం ఎల్లప్పుడు పోలీస్ శాఖ తరపున కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాశ్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, ఎస్సి అభివృద్ధి అధికారి ఇందిర, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, జిల్లా అధికారులు, ఎస్సి, ఎస్టీ, బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి రెండూ సమాంతరంగా అమలు

- రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**కల్లూరు, ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** ఆర్థిక సవాళ్ల మధ్య సంక్షేమం, అభివృద్ధి రెండూ సమాంతరంగా అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంగళవారం మంత్రి, పొంగులేటి సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో సుమారు 200 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, కల్లూరుసబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏ సి పి వసుంధర యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ దేవి, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహనా బేగం చెన్నూరు సర్పంచ్ వివిధ శాఖల అధికారులతో లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూరాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అంత అనుకూలంగా లేకపోయినా పేదల సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు. యంగ్ ఇండియా పాఠశాలలు అలాంటి ప్రధాన అభివృద్ధి కార్యక్రమాల్లో ఒకటని, ప్రతి పాఠశాల సుమారు 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబడుతున్నదని తెలిపారు. అభివృద్ధి కేవలం కాగితాలపై కాకుండా క్షేత్ర స్థాయిలో కనిపించేలా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ వంటి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు.ఒక కోటి మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని, తొలి సంవత్సరంలోనే నిరుద్యోగ యువతకు 72 వేల ఉద్యోగాలు కల్పించామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు రెండు లక్షల రూపాయల వరకు 20 వేల 654 కోట్ల రుణమాఫీ, రైతు భరోసా ఎకరాకు 12 వేల వరకు పెంపు, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు 500 రూపాయలు బోనస్ అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం కేవలం జీఓలు ఇచ్చిన పంచాయతీ, ఆర్ అండ్ బీ రోడ్ల పనులను ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేస్తోందని,రాబోయే కాలంలో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పారు. యంగ్ ఇండియా పాఠశాలలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.రహదారి పనులు పూర్తి చేయడానికి రైతులు సహకరించాలని, అవసరమైన చోట భూములు ఇచ్చి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అవసరమైన చోట ప్రభుత్వం ప్రత్యామ్నాయ భూములు కూడా కల్పిస్తుందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన జరగడం ఎంతో ఆనంద దాయకమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో సుమారు 100 యంగ్ ఇండియా పాఠశాలలను నిర్మిస్తుండగా, ఖమ్మం జిల్లాలో సుమారు 5 పాఠశాలలు నిర్మాణంలో ఉన్నాయని చెప్పారు. ప్రతి పాఠశాలలో సుమారు 2500 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు.ఈ విద్యాసంస్థలు సమాజంలో బలమైన పునాది వేస్తాయని అన్నారు. ఖమ్మం జిల్లాకు మంజూరైన 5 యంగ్ ఇండియా పాఠశాలలను వీలైనంత త్వరగా పూర్తి చేసే దిశగా కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వజయంతి సందర్భంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన జరగడం చాలా ఆనంద దాయకమని తెలిపారు. ఇంటర్నేషనల్ స్థాయి ఉన్నత ప్రమాణాలతో ప్రభుత్వమే ఇలాంటి పాఠశాలలను నిర్మిస్తుందని ఎవరూ ఊహించలేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇతర మంత్రివర్గం కలిసి ఒకేచోట 2500 మంది విద్యార్థులు చదువుకునేలా ఈ పాఠశాలలను రూపకల్పన చేశారని తెలిపారు.. విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తూ, ప్రభుత్వ విద్యాభివృద్ధికి పలు సంస్కరణాత్మక చర్యలు తీసుకుంటోందన్నారు.యంగ్ ఇండియా పాఠశాల విద్యా అభివృద్ధికి కేంద్ర బిందువుగా మారుతుందని అన్నారు. మంత్రి ప్రత్యేకంగా పర్యవేక్షణ చేసి ఈ పాఠశాలను రికార్డు సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుందర, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పవతి, వాణిశ్రీ, తహసీల్దార్లు బ్రహ్మేశ్వర్ రావు, కరుణాకర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, జినుగు శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ నలజాల కిషోర్, పెద్ద కోరుకొండి సర్పంచ్ దేవరపు నాగమణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు, పొట్రు అర్జున్ రావు, భాగం ప్రభాకర్, బొల్లం రామారావు,ముచ్చవరం వైస్ సర్పంచ్ వైకంటి శ్రీనివాసరావు, దిరిసాల నరసింహారావు, కె.వి.ఆర్, పసుమర్తి మోహన్రావు, శిరసాని జమలయ్య, నల్లజాల మంగపతి, కాకర్లరామకృష్ణరావూరివెంకటేశ్వరరావు,మాదిరాజు అన్నం రాజు, మర్సకట్ల బాల శౌరి, వేమి రెడ్డి వెంకటరెడ్డి, మచ్చ వెంకటేశ్వరరావు, బొల్లం శంకర్, పలువురు కల్లూరు మున్సిపాలిటీ కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం పరిరక్షణ అందరి బాధ్యత



**వెల్దుర్తి, ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ అన్నారు. వెల్దుర్తి మండలం లోని షేరి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, తూప్రాన్ సీఐ రంగా కృష్ణ, వెల్దుర్తి ఎస్సై రాజు, యువతతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. . అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆయన అడుగుజాడలో నడవాలని సూచించారు. శేరి గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రంగి కృష్ణ అన్నదాన కార్యక్రమంలో ఏర్పాటు చేశారు. అలాగే వెల్దుర్తి లో ఉదయం యువకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ సీనియర్ నాయకులు నంబూద్రి తలారి మల్లేశం జగ్గా శంకరయ్య గౌడ్ నాలచరువు కిష్టా గౌడ్ విజయేందర్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులతోపాటు అంబేద్కర్ సంఘ యువజన నాయకులు పాల్గొన్నారు.

## కలంతో యుద్ధం చేసిన మహాయోధుడు అంబేద్కర్

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి, ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా భువనగిరి జిల్లా కేంద్రంలో పలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, కత్తి గాని గన్ను గాని కాకుండా కలం, పెన్నుతోనే సమాజంలోని అసమానతలపై పోరాడి విజయం సాధించిన మహాయోధుడు అంబేద్కర్ అని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలకు హక్కులు సాధించిన ధీరుడిగా ఆయన చరిత్రలో నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు దర్గాయి హరిప్రసాద్, పచ్చల కట్ట సోమేశ్వరాలయం చైర్మన్ కొల్లూరి రాజు, 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విగ్నేష్, యువజన కాంగ్రెస్ నాయకులు పడిగల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేష్ చిస్తి, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్, కౌన్సిలర్లు సుమయ్య తబస్సుం, తాహీరా బబ్లు, జంగిటి వినోద్, గుర్రాల శ్రీనివాస్, అలాగే నాయకులు దర్గాయి గణేష్, జాలిగం శివ, నీలం నరసింహ, దర్గాయి శ్యామ్ కుమార్, కుతాడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహానుభావుడి విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టం



**చండూరు, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నానని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన రాజ్యాంగాన్ని రచించాడని, బిఆర్ అంబేద్కర్ పెట్టిన రిజర్వేషన్ల బిక్ష వల్ల ఈరోజు ఎంతోమందికి సర్పంచులు గాని ఇతర ఉన్నత పదవులు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్, చండూరు మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం, సర్పంచ్ బొమ్మల సుగుణమ్మ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్రం మాధవి వెంకటరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, యువజన అధ్యక్షులు ఉజ్జిని అనిల్ రావు, బిఆర్ఎస్ నాయకులు ఎత్తపూ మధుసూదన్ రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దగోని వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు కట్కూరి సత్తయ్య, ఉప సర్పంచ్ సరికొండ ముత్యాలు, అంబేద్కర్ విగ్రహ నిర్వాహకులు పందుల రాజు, బొమ్మల సురేష్, బొల్లెద్దు శశిధర్, పందుల రమేష్, బొల్లెద్దు వెంకటేష్, పందుల రవి, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లు,వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యశోదలో అరుదైన చికిత్సతో మహిళకు ప్రాణభిక్ష

- విఎస్ఇసిఎండి ద్వారా 29 ఏళ్ల మహిళకు చికిత్స విజయవంతం
- సోమాజిగూడ యశోధ హాస్పిటల్ క్రిటికల్ కేర్ వైద్యులు డా. ఎం. కార్తిక్ వెల్లడి



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** హైదరాబాదులోని సోమాజిగూడ యశోధ హాస్పిటల్ వైద్యుల బృందం ఆద్వర్యంలో అరుదైన చికిత్సతో మహిళకు ప్రాణాలు పోయడం జరిగిందని క్రిటికల్ కేర్ వైద్యులు డా. ఎం. కార్తిక్ తెలిపారు. మంగళవారం రోజు కరీంనగర్ లోని యశోధ హాస్పిట లో విలేకరుల సమావేశంలో క్రిటికల్ కేర్ వైద్యులు డా. ఎం. కార్తిక్ మాట్లాడుతూ... ఇసీఎంఒ వంటి అత్యాధునిక చికిత్సలు కొన్ని ఎంపిక చేసిన ఆసుపత్రుల్లో మాత్రమే అందుబాటులో ఉంటాయని తెలిపారు. 29 సంవత్సరాల మహిళ కు అత్యాధునిక జీవనాధార చికిత్స అయిన విఎస్ – ఇసీఎండీ (వెన్ ఆర్టీరియల్ ఎక్ స్ట్రాకాకార్పోరంబుల్ మెంబ్రేన్ ఆక్సిజినెషన్) ద్వారా చికిత్సను విజయవంతం చేసి రక్షించడం జరిగిందని తెలిపారు. ఈ రోగి రాత్రి సమయంలో అత్యంత విషమ పరిస్థితిలో ఆసుపత్రికి తీసుకువచ్చారని, ఆమెకు సెప్టిక్ షాక్ కారణంగా గుండె పనితీరు దెబ్బతిందని, రక్తపోటు ప్రమాదకరంగా తగ్గిపోయిందని గుర్తించినట్లు పేర్కొన్నారు. రక్తపోటును నిలబెట్టిందుకు అధిక మోతాదులో మందులు అవసరమయ్యాయని తెలిపారు. పరిస్థితి తీవ్రతను గుర్తించిన క్రిటికల్ కేర్ బృందం, కార్డియోథొరాసిక్, పల్మనాలజీ విభాగాల వైద్యులతో కలిసి డా. ఎం.వి. రావు మార్గదర్శకత్వంలో వెంటనే (ఇసీఎంఒ) గుండె, ఊపిరితిత్తుల పనిని తాత్కాలికంగా భర్తీ చేసే ప్రత్యేక జీవనాధార యంత్రం ద్వారా చికిత్సను ప్రారంభించినట్లు తెలిపారు. దీంతో శరీరం నుండి రక్తాన్ని తీసి, ఆక్సిజను జోడించి, కార్బన్ డయాక్సైడ్ను తొలగించి మళ్లీ శరీరంలోకి పంపుతుందన్నారు. దీనివల్ల గుండె, ఊపిరితిత్తులు విశ్రాంతి తీసుకుని కోలుకునే అవకాశం లభిస్తుందన్నారు. అదే సమయంలో యాంటీబయోటిక్స్ వంటి చికిత్సలు అసలు ఇన్ఫెక్షన్లను తగ్గిస్తాయని, ఇసీఎంఒ యంత్రం రోగి ప్రాణాలను నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించిందన్నారు. 6 రోజుల తరువాత రోగి గుండె పనితీరు మెరుగుపడడంతో ఇసీఎంఒ తొలగించడం జరిగిందని, అనంతరం రోగిని స్థిర స్థితిలో డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు. తీవ్రమైన పరిస్థితుల్లో ఉన్న రోగులను ఇసీఎంఒ సౌకర్యం ఉన్న ఆసుపత్రులకు సమయానికి తరలించడం ముఖ్యమని తెలుసుకోవాలని కోరారు. ఈ కేసులో ఇసీఎంఒ యంత్రం రోగి ప్రాణాలను నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించింది. 6 రోజుల తరువాత రోగి గుండె పనితీరు మెరుగుపడడంతో హెచ్ సీఎంఒ తొలగించారు. అనంతరం రోగిని స్థిర స్థితిలో డిశ్చార్జ్ చేశారు. తీవ్రమైన పరిస్థితుల్లో ఉన్న రోగులను ఇసీఎంఒ సౌకర్యం ఉన్న ఆసుపత్రులకు సమయానికి తరలించడం ఎంత ముఖ్యమో ప్రజలు తెలుసుకోవాలని ఆయన తెలిపారు.

## నల్లగొండలో 4 మోడల్ స్కూల్స్ కడుతా..

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ ప్రతినిధి, ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే చిన్న రాష్ట్రాలు వచ్చాయని, అందువల్లనే అభివృద్ధి సాధ్యమైందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం డిఈఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, విద్య కోసం ఎంతో కృషి చేసిన అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని నల్గొండ జిల్లాలో విద్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలను 13 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడమే కాకుండా ,ఇంటర్ జూనియర్ కళాశాలను అభివృద్ధి చేయడం జరిగిందని, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, అంబేద్కర్ స్ఫూర్తితో అందరూ చదువుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి ,విశాంత ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, వివిధ దళిత సంఘాల నాయకులు, తదితరులు ఈ సమావేశంలో మాట్లాడారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్ జ్జిల్లా అధికారులు, వివిధ దళిత సంఘాల నాయకులు, తదితరులు, ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.

## అట్టహాసంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**పాపన్నపేట, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ, జయంతి వేడుక మంగళవారం పాపన్నపేటలో గ్రామ సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో అట్టహసంగా జరిగింది. కార్యక్రమానికి మెదక్ మాజీ ఎమ్మెల్యే,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హన్మంత్ రావు హాజరై తహశీల్దార్ కార్యాలయ సమీపన నూతన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మహనీయుడి విగ్రహానికి పూల మాలలు వేసి,సమాజం కోసం ఆయన చేసిన సేవాలను గుర్తు చేసుకున్నారు. అంతకముందు జై భీమ్ నినాదాలతో ద్విచక్ర వాహన ర్యాలీ చేపట్టారు. గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు గురుమూర్తి గౌడ్,ఆకుల శ్రీనివాస్,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి,అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్,మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు నీరుడి వెంకటేశం,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు దనుబాబు,బాచారం బాబు,ఎర్రోళ్ల రాజు,ప్రశాంత్,ప్రదీప్ కుమార్,హరీష్,శివ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** బడుగు, బలహీన వర్గాల వారికి రాజ్యాంగాన్ని నిర్మించి మనిషి జీవితంలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని, చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యమని నిరూపించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కు రుణపడి ఉంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం సభా వేదికపై ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి మున్సిపల్ చైర్ పర్సన్,జిల్లా ఎస్పీతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.విద్యాభ్యాసం నుండే కుల వివక్షత ఎదుర్కొన్నారని, అలాంటి వివక్షతను తొలగించాలన్న ఆలోచనతో చాలా మార్పులు వచ్చాయని తెలిపారు.ప్రజా సంక్షేమం, ప్రజా అభివృద్ధికి హక్కులు కల్పించే లక్ష్యంతో బడుగు బలహీన వర్గాల వారికి సమాన హక్కులు సాధించాలన్న ధ్యేయంతో రాజ్యాంగాన్ని నిర్మించిన అంబేద్కర్ కు రుణపడి ఉంటామన్నారు.ప్రపంచంలో ఉన్న గొప్ప చదువులు చదివారని అన్నారు.రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి సరైన ప్రజా ప్రతినిధిని ఎన్నుకునే హక్కు కల్పించారని తెలిపారు. అందరికి సమానంగా మానవహక్కులు కల్పించారని అన్నారు.సామాజిక, ఆర్థిక సమానత్వం రావడానికి మనమందరం ఇంకా కృషి చేయాలని, హక్కుల కోసం అందరూ బాధ్యత వహించాలని పేర్కొన్నారు.విద్య, ఆరోగ్యం గురించి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు.వెనుకబడిన, బడుగు, బలహీన, వెనుకబడిన, మైనార్టీల వర్గాల కోసం తెలంగాణ ప్రభుత్వం సూర్యాపేట జిల్లాలో 3 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టిందని, తొండ, చిలుకూరు, గడ్డిపల్లిలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం ఒక్కొక్క స్కూల్ కు రూ. 200 కోట్ల ఖర్చు చేస్తుందని వివరించారు.ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు అత్యాధునిక సదుపాయాలతో వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు.జిల్లా ఎస్పీ కె.నరసింహ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి,గొప్ప మహనీయుడని కొనియాడారు.బడుగు, బలహీన,మైనారిటీ వర్గాలతో పాటు స్త్రీలకు అనేక హక్కులు కల్పించారన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారానే ఈ స్థానంలో ఉన్నానని తెలిపారు.మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది మాట్లాడుతూ బడుగు, బలహీన, అణగారిన వర్గాల వారి కోసం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని అన్నారు. మహిళా రిజర్వేషన్లు, మహిళలు చదువుకోవడానికి కూడా అనేక అవకాశం కల్పించారన్నారు.జిల్లా కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాచరచన, ఉపన్యాస పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత గురించి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా రవాణా అధికారి రోడ్డు భద్రతపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించి తదుపరి ఫ్లెక్సీలు, చార్టులు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఆర్టీవో జయప్రకాశ్ రెడ్డి,ఎస్సీ సంక్షేమ అధికారి కొల్లి లత, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, జిల్లా అధికారులు,సూర్యాపేట తహసీల్దార్ కృష్ణయ్య, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,డిసిసి జిల్లా ప్రెసిడెంట్ గుడిపాటి నర్సయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, నాయకులు బొల్లెద్దు వీరయ్య, చింతలపాటి చిన్న శ్రీరాములు, జీడి బిక్షం, ములకలపల్లి రాములు, డాక్టర్ రామ్మూర్తి,పల్లెటి లక్ష్మణ్, టిఎస్జీవోస్ సెక్రటరీ దున్న శ్యామ్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు




**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** భారతరత్న, రాజ్యాంగ పితామహులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంతో పాటు నగరంలోని కోర్ట్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించడం జరిగింది. డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం రోజు జిల్లా కాంగ్రెస్ ఎస్.సి.సెల్ అధ్యక్షులు కొర్వి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం హాజరై, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ సత్తు మల్లేశం, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, రాష్ట్ర ఆర్టిఏ మెంబర్ నవీన్, జిల్లా ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్‌లతో పాటు పలువురు ముఖ్యనేతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. అనంతరం నగరంలోని కోర్ట్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు, దళిత సంఘాల నాయకులతో కలిసి పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించినారు. అనంతరం మేడిపల్లి సత్యం జయంతి కార్యక్రమానికి హాజరైన ప్రజలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.




# మెటాకు మరో సీఈఓ..

## జుకర్‌బర్గ్‌కు పోటీగా వచ్చేదెవరో తెలుసా..?

**వాషింగ్టన్:**మెటాకు మరో సీఈఓ రానున్నారు. జుకర్‌బర్గ్‌కు పోటీగా ఈ టెక్ సంస్థ ను నడపనున్నారు. ఇంత సడన్‌గా మెటా ఈ మార్పునకు ఎందుకు సిద్ధమవుతోందని అనిపిస్తోంది కదా. ఇక్కడే అసలు ట్విస్ట్ ఉంది.మెటాకు మార్క్ జుకర్‌బర్గ్ సీఈఓగా ఉన్నారు. శరవేగంగా అన్ని రంగాలకు విస్తరిస్తోన్న కృత్రిమ మేధ విస్తృత వినియోగంపై ఆయన ఆధ్వర్యంలోని సంస్థ ప్రధానంగా దృష్టిసారించింది. సెలబ్రిటీ ఇన్‌స్పైర్డ్ చాట్‌బాట్లపై ప్రయోగాలు చేసింది. అయితే ఇప్పుడు రియల్ టైమ్ కమ్యూనికేషన్ కోసం ఫొటోరియలిస్టిక్, 3డీ ఏఐ క్యారక్టర్స్ అభివృద్ధి చేసే పనిలో పడిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇందులోభాగంగా జుకర్‌బర్గ్ హావభావాలు, గొంతు, ఆయన ఇచ్చే ప్రకటనలను అనుకరించేలా ఏఐ జుకర్‌బర్గ్‌ను రూపొందించే పనిలో పడిందట. దాంతో పని ప్రదేశంలో ఆయన లేకపోయినా ఉద్యోగులకు ఆ లోటు తెలియకుండా ఉండేందుకే ఈ ఆలోచన చేస్తున్నారని తెలుస్తోంది.

తన ఏఐ వర్షన్‌కు శిక్షణ, టెస్టింగ్ అంతా జుకర్‌బర్గే ఇస్తున్నారట. అందుకోసం వారానికి 5 నుంచి 10 గంటలు కేటాయిస్తున్నారని మీడియా కథనాలు వెల్లడించాయి. ఇదిగాక ఆయన 'సీఈఓ ఏజెంట్' ప్రాజెక్ట్ పైనా పని చేస్తున్నారు. సమాచారాన్ని వేగంగా సేకరించి, తనకు సపోర్ట్‌గా ఉండేందుకు ఈ ప్రాజెక్ట్‌ను తీర్చిదిద్దుతున్నారు.

రక్షణ చర్యలు లేకపోతే ఏఐతో కొత్త సమస్యలు

మెటా ఏఐ వైపు వేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే భారీస్థాయిలో పెట్టుబడులు పెట్టింది. ఓపెన్ ఏఐ, గూగుల్ వంటి పోటీ సంస్థలను దాటుకొని, పర్సనల్ సూపర్‌ఇంటెలిజెన్స్‌ను అందిస్తామని ప్రకటించింది. అలాగే ఓపెన్ సోర్స్ ఏజెంటిక్ సాఫ్ట్‌వేర్, కస్టమ్ బిల్ట్ ఆటోమేషన్ ఏజెంట్స్ వంటి ఏఐ టూల్స్‌ను వాడేలా ఉద్యోగులను మెటా ప్రోత్సహిస్తోంది. ప్రొడక్ట్ మేనేజర్ల ఏఐ నైపుణ్యాలను పరీక్షిస్తోంది. దాంతో ఉద్యోగ కోతలు ఉండొచ్చనే భయం వారిలో నెలకొంది. శిక్షణ, నైపుణ్యాల అభివృద్ధి కోసమే తాము టెస్టింగ్ చేస్తున్నామని, తొలగింపుల కోసం కాదని సంస్థ చెప్తోంది. కానీ.. ఇటీవల రియాల్టీ ల్యాబ్స్, సేల్స్, రిక్రూటింగ్, ఫేస్‌బుక్ విభాగాల నుంచి 700 మందికి పైగా ఉద్యోగులకు మెటా ఉద్వాసన పలికినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.



# గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి నిధుల ప్రవాహం

## ఏడాదిలో 6 రెట్లు జంప్




**ఢిల్లీ:** గతేడాదితో పోలిస్తే పసిడి ధర అమాంతం పెరగడంతో దీంట్లో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. పెద్ద మొత్తం పెట్టి భౌతిక బంగారం కొనలేని వారు.. చిన్న మొత్తంతో గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెట్ ఫండ్ల (గోల్డ్ ఈటీఎఫ్‌లు) కొనుగోలుకు మొగ్గు చూపుతున్న వారి సంఖ్య భారీగా పెరుగుతోంది. ఈ క్రమంలోనే మార్చితో ముగిసిన త్రైమాసికంలో గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి రూ.31,561 కోట్ల విలువైన పెట్టుబడులు తరలివచ్చాయి. గతేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే ఈ మొత్తం ఆరు రెట్లు పెరగడం గమనార్హం. అంతకుముందు త్రైమాసికంలో రూ.23,132 కోట్లతో పోల్చినా గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి 36 శాతం మేర పెట్టుబడులు పెరగడం గమనార్హం.ఈ ఏడాది జనవరి నెలలో అత్యధికంగా రూ.24,040 కోట్లు గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి రాగా.. ఫిబ్రవరిలో రూ.5,255 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. మార్చి నెలలో ఈ మొత్తం తగ్గి రూ.2,266 కోట్లు మాత్రమే పెట్టుబడులు వచ్చినట్లు అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ (యాంఫీ) డేటా వెల్లడించింది. ఈ ఏడాది ఆరంభంలో బంగారంలో బలమైన వృద్ధి తర్వాత ధరలు నార్మల్ అవడం, కొత్త కేటాయింపుల్లో కొంత తగ్గుదల వంటి కారణాలు మార్చిలో ప్రతిఫలించినట్లు అనలిస్టులు పేర్కొంటున్నారు.రిస్క్‌ను తట్టుకునే పెట్టుబడి సాధనంగా బంగారానికి పేరుండటం, పోర్ట్‌ఫోలియో రీబ్యాలెన్సింగ్, బంగారం ధరలు అసాధారణంగా పెరగడం వంటి కారణాలతో మిగిలిన నెలలతో పోలిస్తే జనవరిలో పెద్ద మొత్తంలో నిధులు రావడానికి కారణమయ్యాయని మార్నింగ్ స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ ఇండియాలో సీనియర్ అనలిస్ట్ నేహల్ మేశ్రమ్ వెల్లడించారు. మార్కెట్ ఒడుదొడుకులు ఉన్నా మార్చిలో గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి నిధుల ప్రవాహం కొనసాగడం సానుకూలాంశం అన్నారు. గోల్డ్ ఫండ్స్ నిర్వహణలోని ఆస్తుల విలువ మొత్తం గతేడాది రూ.58,888 కోట్లుగా ఉండగా.. ఏడాదిలో మూడు రెట్లు పెరిగి రూ.1.71 లక్షల కోట్లకు పెరిగింది.

# చర్చలు విఫలం.. మార్కెట్ ప్రతికూలం

- 1600 నుంచి -700కు కోలుకున్న సెన్సెక్స్
- ఎఫ్ఐఐ విక్రయాలు: రూ.1,244.03 కోట్లు
- డీఐఐ కొనుగోళ్లు: రూ.2,051.92 కోట్లు



**న్యూఢిల్లీ:**అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు విఫలమవడం, హర్మూజ్ దిగ్బంధనానికి ట్రంప్ ఆదేశాలు ఇవ్వడం వంటి కారణాలతో పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీనికి తోడు చమురు ధరలు పెరగడమూ స్టాక్ మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపింది. సెన్సెక్స్ ఒక దశలో 1,600 పాయింట్లు నష్టపోగా, తర్వాత కోలుకొని 700 పాయింట్ల నష్టానికి పరిమితం కావడం ఊరటనిచ్చే విషయం. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 52 పైసలు తగ్గి 93.35 వద్ద ముగిసింది. బ్యారెల్ బ్రెంట్ ముడి చమురు 4.04 శాతం పెరిగి 99.22 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా, జపాన్, హాంకాంగ్ నష్టపోగా, షాంఘై సూచీ స్వల్పంగా పెరిగింది. ఐరోపా మార్కెట్లు ప్రతికూలంగా కదలాడాయి.బీఎస్ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.2.1 లక్షల కోట్లు తగ్గి, రూ.449.13 లక్షల కోట్ల (4.81 లక్షల కోట్ల డాలర్ల)కు పరిమితమైంది.

సెన్సెక్స్ ఉదయం 75,937.16 పాయింట్ల వద్ద ప్రతికూలంగా ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కదలాడిన సూచీ ఇంట్రాడేలో 77,063.41 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని, 75,868.32 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని నమోదు చేసింది. చివరకు 702.68 పాయింట్ల నష్టంతో 76,847.57 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 50 సైతం 207.95 పాయింట్లు కోల్పోయి 23,842.65 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో ఈ సూచీ 23,907.40-23,555.60 పాయింట్ల మధ్య కదలాడింది.

సెన్సెక్స్ 30షేర్లలో 26 నష్టపోయాయి. మారుతీ సుజుకీ 4.61%, బజాజ్ ఫైనాన్స్ 2.8%, ఇండిగో 2.78%, రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.64%, టీసీఎస్ 2.05%, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 2.02%, ఐటీసీ 1.82%, ఎ్టర్నల్ 1.69%, హెచ్‌సీఎల్ టెక్ 1.45%, టైటన్ 1.45%, హెచ్‌యూఎల్ 1.3%, ఎం అండ్ ఎం 1.28%, ఇన్ఫోసిస్ 1.16%, బజాజ్ ఫిన్‌సర్వ్ 1.1%, ట్రెంట్ 1.09% చొప్పున తగ్గాయి. ఐసీఐసీఐ బ్యాంక్ 2.16%, ఎన్‌టీపీసీ 1.54% మేర పెరిగాయి.

రంగాల వారీ సూచీలకొస్తే వాహన, ఇంధన, సేవలు, చమురు-గ్యాస్, ఐటీ, బీఎస్ఈ ఫోకస్డ్ ఐటీ రంగాలు డీలా పడ్డాయి. టెలికాం, యుటిలిటీస్, విద్యుత్ రంగాలు రాణించాయి. బీఎస్ఈలో 1,754 షేర్లు సానుకూలంగా, 2,640 షేర్లు ప్రతికూలంగా ముగిశాయి. 170 షేర్లలో ఎలాంటి మార్పు లేదు.

నేడు మార్కెట్లకు సెలవు: డా.బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా మంగళవారం స్టాక్ మార్కెట్లు, కరెన్సీ మార్కెట్లకు సెలవు. కమొడిటీ మార్కెట్లు సాయంత్రం 5 గంటల నుంచి పని చేస్తాయి.

# స్లిమ్ డిజైన్, బిగ్ బ్యాటరీతో రియల్‌మీ నార్జో 100 లైట్

**న్యూఢిల్లీ:**చైనాకు చెందిన మొబైల్ తయారీ సంస్థ రియల్‌మీ నార్జో సిరీస్‌లో కొత్త ఫోన్ తీసుకొచ్చింది. నార్జో 100 లైనప్‌లో తొలి ఫోన్ నార్జో 100 లైట్ 5జీని మంగళవారం లాంచ్ చేసింది. 7000 ఎంఏహెచ్ బ్యాటరీతో స్లిమ్ డిజైన్‌లో, బడ్జెట్ ధరలో ఈ ఫోన్‌ను విడుదల చేసింది. సింగిల్ ఛార్జ్‌తో 10 గంటల పాటు వీడియో ప్లేబ్యాక్, 70 గంటల మ్యూజిక్ వినొచ్చని కంపెనీ చెబుతోంది.రియల్‌మీ నార్జో 100 లైట్ 6.8 అంగుళాల ఎల్‌సీడీ స్క్రీన్‌తో వస్తోంది. 144 రిఫ్రెష్ రేట్, 900 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో డిస్‌ప్లే పనిచేస్తుంది. ఆండ్రాయిడ్ 16తో పనిచేసే రియల్‌మీ యూఐ 7.0తో పని చేస్తుంది. ఐపీ 64 రేటింగ్ కలిగిఉంది. మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ప్రాసెసర్‌ను అమర్చారు. రియల్‌మీ ఎయిర్‌ఫ్లో వేపర్ ఛాంబర్ కూలింగ్ సిస్టమ్ అమర్చారు.కెమెరా విషయానికొస్తే.. ఇందులో 13 ఎంపీ ప్రధాన కెమెరాతో పాటు సెకండరీ కెమెరా కూడా ఇచ్చారు. ముందువైపు 5 ఎంపీ కెమెరా ఉంది. వాటర్‌డ్రాప్ స్టయిల్‌నాచ్ ఇచ్చారు. ఇందులోని 7000 ఎంఏహెచ్ బ్యాటరీ 15వి వైర్డ్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. 8.45 ఎంఎం మందం కలిగిన ఈ ఫోన్ బరువు 212 గ్రాములు. ఈ ఫోన్ మూడు వేరియంట్లలో లభిస్తుంది. 4జీబీ+ 64జీబీ వేరియంట్ ధర రూ.13,499, 4జీబీ+ 128జీబీ వేరియంట్ ధర రూ.14,499, 6జీబీ+ 128జీబీ వేరియంట్ ధర రూ.16,499గా నిర్ణయించారు.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 4.37 | ₹ 4.32 |

**బంగారం ధరలు** (10 గ్రాములు)
హైదరాబాద్

| ₹ 1,40,100 | ₹ 1,52,840 |
|---|---|
| (22 క్యారెట్లు) | (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 2,65,000

# హర్మూజ్ దెబ్బకు ప్రపంచం విలవిల

## ఇక్కడేమైనా జరిగితే.. ప్రపంచానికి ఉక్కపోతే..!



**న్యూఢిల్లీ:**ప్రపంచంలో అత్యధిక సరకు రవాణా జల మార్గాల్లోనే జరుగుతుంది. ప్రపంచ వాణిజ్యానికి ఈ మార్గాలు జీవనాడుల్లాంటివి. ఇక్కడ ఏ చిన్న ఇబ్బంది తలెత్తినా.. ఆర్థిక వ్యవస్థలకు ఉక్కపోత మొదలవుతుంది. తాజాగా ఒక్క హర్మూజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతకే చమురు రవాణా 20శాతం స్తంభించింది. ఇక ఎల్పీజీ, ఎరువులు, ప్లాస్టిక్, హీలియం, ఇతర పెట్రో ఉత్పత్తులకు కటకట మొదలైంది. ప్రపంచ వ్యాప్తంగా ఇలాంటి సముద్ర మార్గాలు మరిన్ని ఉన్నాయి. వీటిల్లో చోటు చేసుకొనే చిన్న అలజడి కూడా స్టాక్ మార్కెట్లను కుప్పకూల్చగలదు. అవేంటో తెలుసా..!

**పనామా కాల్వ..!**

అట్లాంటిక్-పసిఫిక్ సముద్రాలను కలుపుతూ ఉత్తర-దక్షిణ అమెరికా మధ్య నిర్మించిన కాల్వ ఇది. అమెరికా నుంచి ఆసియా మార్కెట్ల వైపు సరకు రవాణాకు అత్యంత కీలకమైంది. ఏటా 13,000కు పైగా రవాణా నౌకలు ఈ మార్గంలో ప్రయాణిస్తాయి. ముఖ్యంగా అమెరికా, చైనా,జపాన్, చిలీ, దక్షిణ కొరియా తదితర దేశాలకు కీలకమైంది. ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టాక ఈ కాల్వను స్వాధీనం చేసుకోవడానికి తీవ్రంగా యత్నించారు. కానీ, పనామా ప్రతిఘటనతో ట్రంప్ యత్నాలు ప్రస్తుతానికి నెమ్మదించాయి. మళ్లీ ఎప్పుడైనా ఇవి తెరపైకి రావొచ్చు. ఇక వరదలు, కరవు, పొగమంచు, ధూళిమేఘాలు, నౌకల మరమ్మతుల సౌకర్యాలు లేకపోవడం ఈ మార్గంలో ప్రధాన ఇబ్బందులు.

**సూయజ్ కాల్వ..!**

మధ్యధరా సముద్రం నుంచి ఎర్ర సముద్రాన్ని కలుపుతూ ఈజిప్ట్ భూభాగంలో మానవ నిర్మిత కాల్వ ఇది. 1869లో అందుబాటులోకి వచ్చింది. దాదాపు 200 మీటర్ల వెడల్పుతో 163 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. దీనిని దాటేందుకు 15 గంటలకు పైగా సమయం పడుతుంది. ప్రపంచ వాణిజ్యంలో 12%, కంటైనర్ ట్రాఫిక్‌లో 30% శాతానికి ఈ మార్గమే దిక్కు. ఏటా 19,000కు పైగా నౌకలు ప్రయాణిస్తాయి. 2021లో ఎవర్ గివెన్ అనే అతి భారీ నౌక ఈ కాల్వలో అడ్డంతిరగడంతో రవాణాకు తీవ్ర అంతరాయం కలిగింది. దీనిని సరిచేశాక ప్రపంచ దేశాలు ఊపిరి పీల్చుకొన్నాయి.

**మలక్కా జలసంధి..**

భౌగోళికంగా ఇండోనేసియా, మలేసియా, సింగపూర్ మధ్య ఉంది. భారత్‌కు అతి సమీపంలోని కీలక జల మార్గం కూడా ఇదే. పసిఫిక్-హిందూ మహా సముద్రాలను కలుపుతుంది. దీనిలో అతి ఇరుకైన మార్గం 1.5 నాటికల్ మైళ్లు ఉంది. 30%శాతం ప్రపంచ వాణిజ్యం ఈ మార్గంలోనే జరుగుతుంది. ఇక ప్రపంచ ఫ్యాక్టరీ చైనాకు చేరే ఇంధనానికి ఈ మార్గమే దిక్కు. ఇక 40% కంటైనర్లు ఈ జలాల్లోనే ప్రయా ణిస్తాయి.

**హర్మూజ్ జలసంధి..**

ఇరాన్-ఒమన్-యూఏఈలో ఈ జలసంధి తీరాలున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా సరఫరా అయ్యే 20శాతం ఎల్ఎన్‌జీ, రోజుకు 2 కోట్ల బ్యారెళ్ల చమురు ఈ మార్గం నుంచి వెళుతుంది. గల్ఫ్ దేశాల ఎగుమతులు, దిగుమతులకు ఈ మార్గమే జీవనాడి. ఇరాన్-ఇరాక్ మధ్య, ఇరాన్ అమెరికా మధ్య ఉద్రిక్తతల సమయంలో ఈ జలసంధి దాదాపు మూతపడింది. ప్రస్తుతం అమెరికా, ఇరాన్ రెండూ దీనిలో రవాణాను అడ్డుకొంటున్నాయి.

**బాబ్ ఎల్ మండెప్ జలసంధి..**

ఇది యెమన్-జిబూటీ, ఎరిత్రియా తీరాలను పంచుకొంటోంది. ఎర్ర సముద్రాన్ని గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌తో కలుపుతుంది. ప్రపంచ వాణిజ్యంలో 12%, కంటైనర్ ట్రాఫిక్‌లో 30% ఈ మార్గం నుంచే వెళుతుంది. కానీ, ఈ ప్రదేశంలో ఇరాన్ మద్దతుదార్లైన హూతీల దాడులు నౌకాయానాన్ని కఠినంగా మార్చేశాయి. 2023లో 26,000 నౌకలు ప్రయాణించగా.. 2025 నాటికి వాటి సంఖ్య 12,700కు పడిపోయింది. చాలా నౌకలు కేప్ ఆఫ్ గుడ్ హోప్ మార్గాన్ని ఎంచుకొంటున్నాయి.

**తుర్కియే జలసంధులు..**

నల్లసముద్రం-మధ్యదరా సముద్రాన్ని కలుపుతూ తుర్కియేలో బాస్ఫరస్,డర్డనెల్స్ జల సంధులు ఉన్నాయి. నల్ల సముద్రం నుంచి అంతర్జాతీయ సముద్ర జలాల్లోకి నౌకలు చేరాలంటే ఈ మార్గాల్లో ప్రయాణించాల్సిందే. ఆసియా-ఐరోపాను అనుసంధానించే కీలక మార్గాల్లో ఇది కూడా ఒకటి. ప్రపంచ చమురులో 3%, గోధుమల రవాణా 25% ఈ మార్గం నుంచే జరుగుతుంది. తుపానులు, పొగమంచు, యుద్ధాలు ఈ మార్గంలోని ప్రధాన సమస్యలు.

# లీటర్ పెట్రోల్‌పై రూ.18, డీజిల్‌పై రూ.35 నష్టం



ఢిల్లీ: అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వరంగ చమురు కంపెనీలు భారీ నష్టాలను చవిచూస్తున్నాయి. ధరలు పెరిగినా దేశీయంగా ధరలు పెంచకపోవడంతో లీటర్ పెట్రోల్‌పై రూ.18, లీటర్ డీజిల్‌పై రూ.35 చొప్పున నష్టాలు చవిచూస్తున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. దశాబ్దం క్రితమే చమురు ధరలను డీరెగ్యులేట్ చేసినప్పటికీ ప్రభుత్వరంగ చమురు సంస్థలైన ఐఓసీ, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్.. 2022 ఏప్రిల్ నుంచి పెట్రోల్, డీజిల్ ధరలను స్థిరంగా కొనసాగిస్తున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయంగా బ్యారెల్ చమురు ధర 100 డాలర్లు దాటింది. తాజాగా ఇరాన్-అమెరికా యుద్ధ ప్రభావంతో ఓ దశలో బ్యారెల్ చమురు 120 డాలర్లకు చేరుకుంది. ఈ క్రమంలో మూడు చమురు కంపెనీలు కలిపి రోజుకు రూ.2400 కోట్ల మేర నష్టాలు భరించాల్సి వచ్చింది. అయితే, ప్రభుత్వం మధ్యలో జోక్యం చేసుకోవడం చమురు సంస్థలకు కొంత ఊరట కలిగింది. పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు రూ.10 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించడంతో ఈ నష్టం రోజుకు రూ.1600 కోట్లకు తగ్గింది.జనవరి, ఫిబ్రవరి నెలల్లో చమురు కంపెనీలకు వచ్చిన లాభాలు మార్చి నెలలో ఒక్క దెబ్బకు తుడిచిపెట్టుకుపోయినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. దీంతో జనవరి- మార్చి త్రైమాసికంలో నష్టాలను ప్రకటించే అవకాశం ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధర 135-165 డాలర్లు మధ్య ఉంటే లీటరు పెట్రోల్‌పై రూ.18, లీటరు డీజిల్‌పై రూ.35 చొప్పున నష్టాలు చూవిచూస్తాయని మాక్వరీ గ్రూప్ పేర్కొంది. క్రూడాయిల్ ధర 10 డాలర్లు పెరిగితే చమురు మార్కెటింగ్ కంపెనీలు లీటరుకు రూ.6 చొప్పున నష్టపోతాయని తెలిపింది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిశాక పెట్రోల్ ధరలు పెంచే అవకాశం ఉందని అభిప్రాయపడింది.

# రారెత్తిస్తున్న ఎండలు

దిశానిర్దేశర చేశారు. అలాగే, ఉపాధి హామీ కార్మికులకు ప్రత్యేక సూచనలు చేశారు. పనిస్థలాల్లో తాగునీటి వసతి ఏర్పాటు తప్పనిసరని తెలిపారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో పని చేసే ప్రాంతాల్లో ఆయా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కార్మికుల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్‌తోపాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్ జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. మంగళవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో.. బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్‌తోపాటు నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొన్నది. గురువారం నుంచి ఎండలు మరింత తారెత్తించే అవకాశమున్నట్లు వాతావరణశాఖ తెలిపింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 3 గంటలవరకు బయటకు రావద్దని సూచించింది.

# ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనపై అధికారులు విచారణ ప్రారంభించారు. ప్రమాదానికి గల అసలు కారణాలు ఏమిటి అనే దానిపై పరిశీలన కొనసాగుతోంది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందించనున్నట్లు అధికారులు తెలిపారు.

# ఏఐకి శిక్షణ ఇస్తే.. గంటకు రూ.14వేలు..!

**న్యూఢిల్లీ:**ఏఐలో సరికొత్త టూల్స్ అందించేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంపెనీలన్నీ పోటీ పడుతున్నాయి. ఆ టూల్స్‌ను ట్రైన్ చేయడం.. ఇప్పుడు సరికొత్త జాబ్ మార్కెట్‌ను సృష్టిస్తోంది. వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఈ రంగంలోకి లింక్డిన్ అడుగుపెట్టాలనుకుంటోంది. అందులోభాగంగా 'ఏఐ లేబర్ మార్కెట్ ప్లేస్'ను పరీక్షిస్తోంది. దీని వేదికగా నిపుణులు.. ఏఐ టూల్స్‌ను మెరుగుపర్చి డబ్బు సంపాదించుకోవడానికి వీలు కలగనుంది. ప్రస్తుతం ఈ మార్కెట్ ప్లేస్ అభివృద్ధి ప్రక్రియ ప్రారంభదశలోనే ఉంది. ఇది గనుక వాడుకలోకి వస్తే.. కోడింగ్, ఫైనాన్స్, నర్సింగ్ సహా పలు రంగాలకు చెందిన వృత్తి నిపుణులు ఏఐ చాట్‌బాట్‌లతో కనెక్ట్ అవుతారు. వాటి సమాధానాలు, కచ్చితత్వాన్ని వారు సమీక్షిస్తారు. ఇందుకుగానూ నిపుణులు తమ స్కిల్స్‌ను బట్టి గంటకు రూ.3,300 నుంచి రూ.14,000 సంపాదించే అవకాశం ఉందని లింక్డిన్‌లోని లిస్టింగ్స్ బట్టి తెలుస్తోంది. భాషా నిపుణులకు ఈ వేదిక ఆదాయవనరుగా మారనుంది. ఏఐ సిస్టమ్స్‌లో లోపాలను గుర్తించే రెడ్ టీమ్ టెస్టర్లు గంటకు 40 నుంచి 50 డాలర్లు సంపాదించవచ్చని పేర్కొంది.

రక్షణ చర్యలు లేకపోతే ఏఐతో కొత్త సమస్యలు

ఈ ఏఐ ప్లాట్‌ఫామ్‌లను సృష్టించే రంగంలో ఇప్పటికే తీవ్ర పోటీ ఉంది. మెర్కర్, సర్జ్ ఏఐ వంటి సంస్థల్లోకి భారీ పెట్టుబడులు వచ్చాయి. ఈ ఏఐ ట్రైనింగ్ ఇండస్ట్రీ ప్రస్తుతం ఫ్రీలాన్స్ కంట్రిబ్యూటర్లపై ఆధారపడుతోంది. డేటా గోప్యత, భద్రతాపరమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో ప్రముఖ సంస్థ మైక్రోసాఫ్ట్ నేతృత్వంలోని లింక్డిన్ ఈ రంగంలోకి ఎంటర్ అవుతోంది.

# డీల్‌పోయే.. ఖర్చు మిగిలే

## హోటల్ బిల్లు కట్టలేక పాక్ అవస్థలు..!

అమెరికా-ఇరాన్ మధ్య చర్చలకు మధ్యవర్తిత్వం వహించిన పాకిస్థాన్ ఇప్పుడు మరోసారి వార్తల్లో నిలిచింది (జూ-ఎతీజీని ఎజీశ్రీఎబ). ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతోన్న ఆ దేశం.. చర్చల ఫలితంతో సంబంధం లేకుండా ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటోంది.దీనికి సంబంధించిన మీడియా కథనాల ప్రకారం..పశ్చిమాసియా ఘర్షణలకు ముగింపు పలికి అంతర్జాతీయంగా ఖ్యాతి తెచ్చుకోవాలని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం భావిస్తోంది. అందుకోసం అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలకు ఆతిథ్యం ఇచ్చింది. అందుకు ఇస్లామాబాద్‌లోని సెరెనా హోటల్ (రావతీవనిజీ ఊనీబివశ్రీ) వేదికైంది. అటు యూఎస్.. ఇటు ఇరాన్ నుంచి భారీ సంఖ్యలో ప్రతినిధులు వచ్చారు. చర్చల్లో ఎలాంటి ఫలితం రాలేదు కానీ.. హోటల్ బిల్లులు మాత్రం మోగిపోయాయని నిఘా వర్గాలను పేర్కొంటూ కథనాలు వచ్చాయి. ఆ బిల్లుల్ని పాక్ ప్రభుత్వం చెల్లించలేదట. సమస్యను పరిష్కరించేందుకు హోటల్ యజమాని రంగంలోకి దిగాల్సి వచ్చిందని రాసుకొచ్చాయి. రెండు దేశాలకు ఆతిథ్యం ఇచ్చినప్పుడు వచ్చే రొటీన్ ఖర్చులు కూడా చెల్లించడంలో పాక్ విఫలమైందని పేర్కొన్నాయి. పాక్ దౌత్య ఆశయాలకు, అంతర్గతంగా నెలకొన్న ఆర్థిక అస్థిరతలకు మధ్య ఎంతో దూరముందని విశ్లేషకులు భావిస్తున్నారు.ప్రస్తుతం పాకిస్థాన్ ఆర్థిక సమస్యల నుంచి తాత్కాలికంగా గట్టెక్కేందుకు అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఎఓఈ)ని ఆశ్రయించిన సంగతి తెలిసిందే. మరోవైపు ద్రవ్యోల్బణం ఏడు నుంచి తొమ్మిది శాతం మధ్య ఉంది.

# లైంగిక వేధింపుల వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నాం

## దర్యాప్తు జరుగుతోంది: టాటా సన్స్ ఛైర్మన్



ఢిల్లీ: టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) నాసిక్ క్యాంపస్‌లో లైంగిక వేధింపుల ఫిర్యాదులు, ఆరోపణలు రావడం తీవ్ర ఆందోళనకరమని టాటా సన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ అన్నారు. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపారు. వాస్తవాలను కనుగొనేందుకు, ఈ ఘటనకు బాధ్యులైన వ్యక్తులను గుర్తించేందుకు సంస్థకు చెందిన చీఫ్ ఆపరేటింగ్ అధికారి ఆరతి సుబ్రమణియన్ నేతృత్వంలో దర్యాప్తు ప్రక్రియనూ ప్రారంభించామని తెలిపారు. 'ఈ ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఆరోపణలు వచ్చిన ఉద్యోగులపై ఇప్పటికే చర్యలు చేపట్టాం. ప్రస్తుతం జరుగుతున్న దర్యాప్తు ప్రక్రియకు కంపెనీ పూర్తి స్థాయిలో సహకారం అందిస్తుంద'ని చంద్రశేఖరన్ చెప్పారు. ఏ రూపంలోనైనా ఉద్యోగుల ప్రవర్తన సరిగ్గా లేకుంటే అస్సలు సహించకూడదనే విధానాన్ని కంపెనీ పాటిస్తోందని వెల్లడించారు. దర్యాప్తులో ఎవరైతే తప్పు చేశారని తేలితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

# ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోం

**మాజీ ఎమ్మెల్యేపై, ప్రస్తుత ఎమ్మెల్యే మల్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 14 ( జనం సాక్షి ) :** గత 15 ఏళ్ల పాటు ఎమ్మెల్యేగా ఉండి ఎన్నో అవినీతి, అక్రమాలకు పాల్పడి ఇప్పుడు వేదాలు వల్లిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పై స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే పై బీఆర్ఎస్ నేతలు, మాజీ ఎమ్మెల్యే విమర్శలకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు... మూడు సార్లు ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గ అభివృద్ధికి గణనీయమైన పనులు చేయలేదని విమర్శించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో విఫలమయ్యారని పేర్కొన్నారు. ఎంతసేపు దోచుకోవడం దాచుకోవడమే పరమావధిగా పనిచేశారని మండిపడ్డారు. ఎమ్మెల్యేగా అధికారాన్ని అడ్డుపెట్టుకొని తండ్రి కొడుకులు అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ ప్రాంతంలో అంది వచ్చిన వనరులను కొల్లగొట్టి భూ కబ్జాలు అవినీతి అక్రమాలకు పాల్పడి కోట్ల రూపాయలు దండుకున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దోచుకున్న సొమ్ముతో జల్సాలు చేసి నియోజకవర్గ ప్రజలను అవినీతి అక్రమాలతో నట్టేట ముంచారని అభివృద్ధికి అమడ దూరంలో నిలిపారని దుయ్యబట్టారు. అదే సమయంలో, తాము అధికారం చేపట్టిన కేవలం రెండేళ్లలోనే అభివృద్ధి పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లి ప్రజలకు స్పష్టమైన మార్పు చూపించామని ఆయన తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వంలో నియోజకవర్గం అభివృద్ధి దిశగా పలు కీలక చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఫార్మాసిటీ భూముల్లో బినామీ పేర్లతో కోట్ల రూపాయలు కొల్లగొట్టింది అవాస్తవమా తేల్చి చెప్పాలని ప్రశ్నించారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఆటంకం కలిగించే ఆరోపణలు మానుకుని, ప్రజల సంక్షేమంపై దృష్టి పెట్టాలని మాజీ ఎమ్మెల్యేకు సూచించారు. ప్రభుత్వంపై తమపై ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేవలం తమ ఉనికిని చాటుకునేందుకే అసత్య ఆరోపణలు చేస్తున్నారని ప్రజలు దీనిని గమనిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ జడ్పిటిసి భూపతి గల్ల మహిపాల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, కౌన్సిలర్లు ఇందూరి శ్రీనివాస్, రాఘవేందర్ రావు, రాందాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ పోరాటం ప్రపంచానికి స్ఫూర్తి

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

**తాండూరు, ఏప్రిల్ 14 (జనంసాక్షి):** అణగారిన వర్గాల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా తాండూరు పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లోని అంబేద్కర్ విగ్రహానికి మరియు అంబేద్కర్ పార్క్‌లోని విగ్రహానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భారత రాజ్యాంగాన్ని రచించి 'అందరి నోటా అందరి వాడు'గా గుర్తింపు పొందిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ అన్నారు. ప్రపంచ యూనివర్సిటీల్లో ఉన్నత విద్య అభ్యసించి, విదేశాల్లో సంపద సంపాదించే అవకాశాలు ఉన్నప్పటికీ తన జీవితాన్ని దేశ సేవకు అంకితం చేశారని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, అసమానతలు లేని సమాజం నిర్మాణం కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదన్నారు. అంబేద్కర్ ఆశయాల మేరకు ప్రభుత్వం పనిచేస్తుందని, విద్యతో వికాసం, వికాసంతో ప్రగతి, ప్రగతితో సమానత్వం వస్తుందన్న ఆయన ఆలోచనతో రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. డ్రగ్స్, మత్తు పదార్థాలు, వ్యసనాలకు బానిసలు కాకుండా అంబేద్కర్ చూపించిన మార్గంలో యువత ముందుకు సాగాలని సూచించారు. బాబాసాహెబ్ ఆశయ సాధన కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని, ఆ దిశగా అందరూ కలిసి ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం అనంతరం అంబేద్కర్ పార్క్‌లో ఎమ్మెల్యే స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో టెర్రస్‌పై నుంచి జారి యువకుడి మృతి

**రాజేంద్రనగర్ , ఏప్రిల్ 14(జనంసాక్షి) :** నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదవశాత్తు ఓ యువకుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఖానాపూర్ గ్రామానికి చెందిన గౌతమ్ కుమార్ (21), తన అన్న రామ్‌సూరత్ వద్దకు వచ్చి ప్రెస్టీజ్ క్లైర్‌మాంట్‌లో పెయింటర్‌గా పనిచేస్తున్నాడు.
సోమవారం రాత్రి మద్యం సేవించిన గౌతమ్, భవనం టెర్రస్‌పై నిద్రపోయాడు. అర్ధరాత్రి వర్షం ప్రారంభమైన సమయంలో గదికి తిరిగి రాకపోవడంతో స్నేహితులు వెతకగా, అతను టెర్రస్‌పై నుంచి కిందపడినట్లు గుర్తించారు. తీవ్ర గాయాలతో ఉన్న అతన్ని ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌కు తరలించగా, వైద్యులు మృతిగా ప్రకటించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# అగ్నిప్రమాదాలపై అప్రమత్తత అవసరం

**చేవెళ్ల, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** అగ్నిప్రమాదాల నివారణలో ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని అగ్నిమాపక సీఐ రవీందర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతవెంకట్ రెడ్డి తెలిపారు. మంగళవారం అగ్నిప్రమాద వారోత్సవాల్లో భాగంగా అగ్నిమాపక కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14న ముంబై విక్టోరియా డాక్ యార్డ్ ప్రమాదంలో మృతిచెందిన సిబ్బందిని స్మరించుకుంటూ ఏప్రిల్ 14-20 వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక సిబ్బందికి నివాళులు అర్పించారు. అగ్ని ఉపయోగకరమైనదే అయినా నిర్లక్ష్యం చేస్తే ప్రమాదకరమని హెచ్చరిస్తూ ఎలక్ట్రికల్ పరికరాలు సక్రమంగా వినియోగించాలని, గ్యాస్ లీకేజీ సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్కూల్స్, హాస్పిటల్స్, షాపింగ్ మాల్స్‌లో ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బండారి శైలజఆగిరెడ్డి, సుచితా బల్వంత్ రెడ్డి, మంగలి కళ్యాణియాదగిరి, కృష్ణ నాయక్, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ లు వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, పెంటయ్య గౌడ్, బేగరి రాములు, లొంక శ్రీనివాస్ గౌడ్, పడాల ప్రభాకర్, మధుసూధన్ గుప్తా, టేకులపల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు మల్ గారి కార్తీక్ రెడ్డి, లియాకత్ పాల్గొన్నారు.

# అంబేద్కర్.. అందరివాడు

- వారి ఆలోచన విధానాలను ముందుకు తీసుకెళ్తాం
- జయంతి వేడుకల్లో మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** అంబేద్కర్ ఆలోచన విధానాలను ముందుకు తీసుకెళ్తామని కేవలం దళితులకు సంబంధించిన వారే కాదు అని, అన్ని వర్గాలకు అన్ని కులాలకు సంబంధించినటువంటి వారు అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం మంథని పట్టణంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ ప్రతినిత్యం అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగాన్ని చేతిలో పెట్టుకొని వాటికి అనుగుణంగా ముందుకు పోవాలని తెలిపారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందరికీ మేలు జరగాలి అందరు బాగుండాలని కోరుకుంటున్నాం అని అన్నారు. గత 10 సంవత్సరాల కాల హయంలో ఇందిరమ్మ ఇండ్లు లేని వారికి బడుగు బలహీన వర్గాలకు ఇండ్లు ఇచ్చే కార్యక్రమం చేస్తా ఉన్నాం, మంథని పట్టణంలో బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు మీద పోటీ పరీక్షలకు సన్నధమయ్యే వారి కోసం మంథనిలో బిఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ పెట్టడం జరుగుతుందని తెలిపారు. మా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని నియోజకవర్గ కేంద్రాలలో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. పోటీ పరీక్షలకు సమర్ధమయ్య విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలిగిన అధ్యాపకులతో విద్యాబోధన చేపించడం జరుగుతుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అంబేద్కర్ చూపించిన సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తామని వారి ఆశయం సాధనలో తమ వంతు కృషి చేస్తామని అన్నారు.

# తెలంగాణ జాగృతి పార్టీలో పలువురు చేరిక



**మొయినాబాద్, ఏప్రిల్ 14, జనంసాక్షి:** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు తెలంగాణ జాగృతి పార్టీలో మంగళవారం చేరారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిల్కూరు గ్రామానికి చెందిన జీ. శ్రీను, కె. రాజు, కె. రాములు, ఎండీ అజీమ్, బి. మంకల్, మహేష్,సత్యనారాయణ, వి. రవితో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు చిల్కూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర జాగృతి రంగారెడ్డి జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు కుమ్మరి శివశంకర్ కండువా కప్పి తెలంగాణ జాగృతి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు కుమ్మరి శివశంకర్ మాట్లాడుతూ.. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క తెలంగాణ రాష్ట్ర సమస్యలపై పోరాటం చేస్తున్నారన్నారు. సామాజిక తెలంగాణ ధ్యేయంగా రాష్ట్ర సమస్యలపై అనేక పోరాట కార్యక్రమాలకు ఆకర్షితులై తెలంగాణ జాగృతి పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, వారి ఆశయాలకు అనుగుణంగానే ఈ పార్టీ రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో రానున్న రోజుల్లో తెలంగాణ జాగృతి బలమైన రాజకీయ శక్తిగా అవతరిస్తూ.. తెలంగాణ రాష్ట్రంలో జాగృతి పార్టీ అధికారం చేపడుతుందని, ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# బురాన్‌పూర్ గ్రామంలో పారిశుధ్యం పడకేసింది

- గ్రామ కాలువలు చెత్తతో నిండి దుర్వాసన
- పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం .. జీపీ నిధులు అడ్డగోలుగా స్వాహా
- ప్రశ్నించిన వారికి కేసు పెడతానని బెదిరింపులు
- సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసినా లెక్కలు చూపడం లేదు



**వికారాబాద్/దుద్యాల, ఏప్రిల్ 14 (జనంసాక్షి):** బొంరాస్‌పేట మండలం బురాన్‌పూర్ గ్రామంలో పారిశుధ్య పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. గ్రామ పంచాయతీ కార్యదర్శి బండి యాదయ్య పట్టించుకోకపోవడంతో గ్రామంలోని కాలువలు చెత్త, మురుగుతో నిండిపోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. గ్రామవాసుల ఆరోపణల ప్రకారం, పంచాయతీ కార్యదర్శి అలక్ష్యం వల్ల పారిశుధ్య పనులు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడ్డాయి. ఎస్‌సి కాలనీ వైపు వెళ్లే దర్గా దగ్గర రోడ్డు మీద మురుగునీటి కాలువ కోసం వేసిన సీసీ బెడ్ తవ్వి వదిలేయడంతో ప్రమాదం పొంచి ఉంది. ప్రభుత్వం విద్యుత్ ఆదా చేయాలని సూచిస్తున్నా, గ్రామంలో నిరంతరం విద్యుత్ బల్బులు వెలుగుతూ ఉండటం గ్రామవాసులను మరింత ఆగ్రహపడేలా చేస్తోంది.
గ్రామవాసులు సమస్యను ఎత్తి చూపినప్పుడు కార్యదర్శి బండి యాదయ్య వారిని బెదిరించినట్లు ఆరోపణలు వచ్చాయి. "ప్రశ్నిస్తే కేసు పెడతాను" అని బెదిరింపులు చేస్తున్నట్లు గ్రామవాసులు ఫిర్యాదు చేశారు.
ఇంకా తీవ్రంగా, గ్రామ పంచాయతీ నిధులు అడ్డగోలుగా వాడుకోబడుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసినా జీపీ నిధుల లెక్కలు ఇప్పటివరకు చూపించకపోవడం గ్రామవాసుల్లో తీవ్ర అనుమానాలు రేకెత్తిస్తోంది. గ్రామవాసులు మండల, జిల్లా అధికారుల దృష్టి ఆకర్షించి, వెంటనే పారిశుధ్య పనులు చేపట్టాలని, నిధుల దుర్వినియోగం పై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# అరైవ్ అలైవ్ రహదారి భద్రతను ఉద్యమంగా స్వీకరించాలి : డీజీపీ శివధర్ రెడ్డి





**కామారెడ్డి, ఏప్రిల్ 14 (జనంసాక్షి):**
అరైవ్ అలైవ్ రహదారి భద్రతా కార్యక్రమాన్ని ఒక సాధారణ కార్యక్రమంగా కాకుండా ఒక ఉద్యమంగా స్వీకరించాలని తెలంగాణ డీజీపీ బి. శివధర్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కామారెడ్డిలోని కళాభారతి ఆడిటోరియంలో రహదారి భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డీజీపీ శివధర్ రెడ్డి పాల్గొన్నారు.
కార్యక్రమంలో ఐజి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఏఎస్పీ చైతన్య రెడ్డి, అడిషనల్ ఎస్పీ నరసింహ రెడ్డి, బాన్స్‌వాడ డీఎస్పీ విఠల్, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్, ఆర్‌డీఓ ఎన్.వి. గిరి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.
డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ, రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. బైక్‌పై ప్రయాణించేటప్పుడు డ్రైవర్‌తో పాటు పిల్లలు సహా అందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, 4-5 సంవత్సరాల చిన్నారులకు కూడా హెల్మెట్ పెట్టడం చాలా ముఖ్యమని సూచించారు. వాహనం నడిపేటప్పుడు డ్రైవర్ మాత్రమే కాకుండా పక్కన కూర్చున్న వారు కూడా సీట్ బెల్ట్ ధరించాలని గుర్తు చేశారు. "ఇంటి నుంచి బయటకు వెళ్లిన ప్రతి ఒక్కరూ సురక్షితంగా తిరిగి ఇంటికి రావాలి" అనే అరైవ్ అలైవ్ సందేశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని డీజీపీ ఆకాంక్షించారు. రోడ్డు ప్రమాదాలు తీవ్ర సమస్యగా మారుతున్న నేపథ్యంలో అందరి సహకారంతో అవగాహన పెంచి అనేక ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ఇంటి నుంచి బయటకు వెళ్లినవారు సురక్షితంగా తిరిగి వస్తారని, "ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం.. సమాజంలో ప్రమాదాలను అరికడదాం" అనే సందేశంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ రూట్ డ్రైవింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్ ఉల్లంఘన వంటి అంశాలపై నాటిక రూపంలో ప్రదర్శనలు జరిగాయి. జిల్లాలో జరిగిన నిజ సంఘటనల ఆధారంగా రూపొందించిన ఈ నాటకాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.
జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ, ఏప్రిల్ 13 నుంచి 18 వరకు నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో సుమారు 300 మందికి హెల్మెట్లు పంపిణీ చేయడంతో పాటు, ట్రక్, లారీ డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి 161 మందికి ఉచితంగా కళ్లజోడ్లు అందజేశారు. జిల్లాలోని బ్లాక్ స్పాట్లను గుర్తించి భద్రతా చర్యలు చేపట్టడం వల్ల 2025లో రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయని వెల్లడించారు.
కార్యక్రమంలో 50 మంది ప్రాణాలను రక్షించిన వంకాయల రవిని డీజీపీ శివధర్ రెడ్డి చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతదేశానికి రాజ్యాంగం ఒక్కటే శరణ్యం

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- సజ్జన్‌పల్లి గ్రామంలో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆవిష్కరణ



**మొయినాబాద్ ఏప్రిల్ 14 (జనంసాక్షి):** భారతదేశానికి రాజ్యాంగం ఒకటే శరణ్యం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే ఈరోజు వ్యవస్థ నడుస్తుందని వారన్నారు మొయినాబాద్ మండల పరిధిలో సజ్జన్ పల్లి గ్రామంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసభ అంబేద్కర్ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, చేవెళ్ల ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.రత్నం రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలిగంటి మస్తాన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగం లిఖించి గ్రామస్థాయి నుంచి రాష్ట్రపతి స్థాయి దాకా ప్రజాప్రతితులు అవ్వగలుగుతున్నారంటే అది రాజ్యాంగం వల్లనే అని అన్నారు అంబేద్కర్ అనే వ్యక్తి అందరివాడు కొందరు వాడు కాదు అని అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు, కరొళ్ల సత్యం,కత్తుల కృష్ణ, కోటిజుట్టు శ్రీనివాస్,బొగ్రాన్ ప్రభాకర్, బేగరి ప్రభాకర్, ఏర్పుల మల్లేష్ రామస్వామి,పానగరి యాదగిరి,మాల సునీల్, కిరణ్, వినోద్ కుమార్, కమ్మదం నర్సింహా, దయాకర్,కళాకారులు, శివ, రమేష్ ప్రశాంత్, భారత్ పాల్గొన్నారు

*శంకరపట్నం : మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్, తహశీల్దార్ సురేఖ, ఎంపీడీవో కృష్ణప్రసాద్ పాల్గొని అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకున్నారు.*

# సిద్దు జొన్నలగడ్డతో ఫ్రీడమ్ ఆయిల్ కొత్త టీవీ ప్రకటన

**ఖైరతాబాద్, ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** భారత దేశంలోని ప్రముఖ వంట నూనె బ్రాండ్‌లలో ఒక టైన ఫ్రీడమ్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్, ప్రముఖ న టుడు సిద్దు జొన్నలగడ్డ నటించిన తమ కొత్త టీవీ ప్రకటనను విడుదల చేసినట్లు జెమిని ఎడిబల్స్, ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ వారి సేల్స్, మార్కె టింగ్ విభాగ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి.చంద్ర శేఖర రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నా రు. జెమిని ఎడిబల్స్, ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ హెడ్ చేతన్ పింపాల్‌ఖుటే తో కలసి ఆయన మాట్లాడుతూ ఈ ప్రచారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగు కుటుంబాల వంట గదుల లోని ఉత్సాహభరితమైన వాతావరణాన్ని కళ్ళకు కట్టినట్లు చూపిస్తుందన్నారు. 'ఫ్రీడమ్‌తో ఇంటిం టా, నెం.1 వంట' అనే ఆకట్టుకునే, సులభంగా అర్థ మయ్యే నినాదంతో రూపొందించబడిన ఈ ప్రచా రం, ఈ ప్రాంతంలోని కుటుంబాలతో ఫ్రీడమ్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌కు ఉన్న బలమైన అనుబంధా న్ని నొక్కి చెబుతుందన్నారు. ప్రతిరోజూ వంటను ప్రత్యేకంగా మార్చే, అర్థవంతమైన క్షణాల ద్వారా కుటుంబాల ను దగ్గర చేసే ఈ బ్రాండ్, ఎలా ఒక నమ్మకమైన ఎంపికగా నిలుస్తుందో ఇది వెల్లడిస్తుం దని చెప్పారు.

**అణగారిన వర్గాల సంక్షేమ అభివృద్ధి కోసం అంబేద్కర్**

# చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకం

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి .**



**తాండూరు, ఏప్రిల్ 14 (జనం సాక్షి):** అణగారిన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా తాండూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్ మరియు అంబేద్కర్ పార్క్‌లో గల అంబేద్కర్ విగ్రహాలకు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భారత రాజ్యాంగాన్ని రచించి అందరి నోటా అందరి వాడుగా గుర్తింపు పొందిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. ప్రపంచ యూనివర్సిటీల్లో ఉన్నత విద్య అభ్యసించి, విదేశాల్లో సంపద సంపాదించే అవకాశాలు ఉన్నప్పటికీ తన జీవితాన్ని దేశ సేవకు అంకితం చేశారని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, అసమానతలు లేని సమాజం కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదన్నారు. అంబేద్కర్ ఆశయాల మేరకు ప్రభుత్వం పనిచేస్తుందని, విద్యతోనే వికాసం, వికాసంతోనే ప్రగతి, ప్రగతితోనే సమానత్వం వస్తుందన్న ఆయన ఆలోచనతో రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. డ్రగ్స్, మత్తు పదార్థాలు, వ్యసనాలకు బానిసలు కాకుండా అంబేద్కర్ చూపించిన బాటలో ముందుకు సాగాలని యువతకు సూచించారు. బాబాసాహెబ్ ఆశయ సాధన కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని, ఆ దిశగా అందరూ కలిసి ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం అనంతరం పార్క్‌లో అందరితో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# నర్సింలు కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తా

**ప్రభుత్వ పరంగా అందాల్సిన సదుపాయాలు వెంటనే అందేలా చొరవ : పట్నం మహేందర్ రెడ్డి.**

**తాండూరు ఏప్రిల్ 14(జనంసాక్షి) :** తన భద్రత సిబ్బందిలో పనిచేస్తూ విధుల అనంతరం అదనపు విధులకు వెళుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఏఆర్ జవాన్ నర్సింలు కుటుంబాన్ని శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పరామర్శించారు. వారం రోజులపాటు మహేందర్ రెడ్డి వద్ద విధులను నిర్వహించిన అనంతరం తాండూరులో సాగుతున్న భద్రేశ్వర స్వామి జాతర అదనపు వీధుల నిర్వహించేందుకు కోసం వెళ్తున్న నర్సింలు యాలాల మండలం లక్ష్మీ నారాయణ పూర్ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో మహేందర్ రెడ్డి మంగళవారం బషీరాబాద్ మండలం రెడ్డి ఘనపూర్ గ్రామానికి వెళ్లారు. నర్సింలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నర్సింలు తల్లిదండ్రులు బాలయ్య, భీమమ్మ, భార్య నవనీత, సోదరుడు అశోక్, కుటుంబ సభ్యులను పలకరించారు. ఈ సందర్భంగా గత కొన్ని రోజులుగా వికారాబాద్ ఏఆర్ ఇన్చార్జ్ వేధింపులు తమకు పెరిగాయని కుటుంబ సభ్యులు మహేందర్ రెడ్డి కి ఫిర్యాదు చేశారు. కనీసం గర్భవతి అయిన భార్యను ఆసుపత్రికి తీసుకువెళ్లేందుకు నర్సింలు కు సెలవు ఇవ్వలేదని కుటుంబ సభ్యులు వాపోయారు. సదరు అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే 7 నెలల గర్భవతి అయిన నవనీత ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా పంచేస్తుందని, ఆరోగ్య పరిస్థితిలు దృష్టిలో ఉంచుకుని ఆమెకు సమీప పాఠశాలకు డిప్యూటేషన్ వేయించాలని వారు ప్రాధేయ పడ్డారు. సంబంధిత అధికారులతో మాట్లాడి నవనీతకు న్యాయం చేస్తానని మహేందర్ రెడ్డి తెలిపారు. తాను వ్యక్తిగతంగా నర్సింలు కుటుంబానికి సహాయం చేస్తానని అలాగే ప్రభుత్వ పరంగా అందాల్సిన సదుపాయాలు వెంటనే అందేలా చూస్తానని మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రచార కమిటీ సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు, సీనియర్ నాయకుడు శంకర్ రెడ్డి, గ్రామ పెద్దలు సుదర్శన్ గౌడ్, సైదప్ప, నాగప్ప, రాములు, తాండూర్ నాయకులు బిర్కిట్ రఘు, బీదర్ రాజశేఖర్, సిద్దు, కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం పట్టణ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ తదితరులు ఆయనతో ఉన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు పాటుపడాలి : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** వేములవాడలో మంగళవారం అంబేద్కర్ జయంతి వేడుకలను అంబేద్కర్ సంఘంల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహనికి పూలమాలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయన్నారు.స్వాతంత్ర్యశీ తర్వాత భారత దేశానికి గొప్ప రాజ్యాంగానికి అందించిన మహనీయడు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. సమాజంలో ఉన్న అసమాన తలను తొలగించేందుకు ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని,ఓటు అనే ఆయుధాన్ని మనకు అందించారన్నారు. ప్రతి ఒక్క పౌరుడికి తమ హక్కులను కల్పించారని, అంబేద్కర్ ఆశయ సాధనకు పాటు పడాలన్నారు.ప్రజా ప్రభుత్వంలో వేములవాడలో అంబేద్కర్ చౌరస్తాను ఆధునీకరించడం జరిగిందని,అంబేద్కర్ జయంతి సందర్భంగా యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, కౌన్సిలర్లు, అంబేద్కర్ సంఘంల నాయకులు,సభ్యులు పాల్గొన్నారు.

# యువత మత్తుకు బానిస కావొద్దు





- మైనర్లకు వాహనాలు ఇస్తే కడుపు కోత తప్పదు
- ప్రమాద రహిత జిల్లాగా అభివృద్ధి చేద్దాం..
- సమిష్టిగా అందరు సహకరించాలి
- తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 14 (జనం సాక్షి):** రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేసి తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ప్రజలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్ కార్యక్రమం రెండో రోజుకు చేరుకుంది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని, వికారాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు వికారాబాద్ పట్టణంలోని యెన్నెపల్లి చౌరస్తాలో భారీ అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహం సాక్షిగా, ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తామని అధికారులతో కలిసి ప్రజలందరూ రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరుకా గా, జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. డా. బిఆర్ అంబేద్కర్ కి నివాళులు అర్పించి ఇట్టి కార్యక్రమం ప్రారంబించడం జరిగింది.స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, రహదారి ప్రమాదాలకు 'మద్యం సేవించి వాహనం నడపడం' ప్రధాన కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూనే, మానసిక దృఢత్వంతో బాధ్యతగా వాహనాలు నడపాలని సూచించారు. "మారుమూల ప్రాంతాల వరకు ట్రాఫిక్ నియమాలపై అవగా హన పెంచాలి. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నాను.అందరూ బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాద రహిత జిల్లా సాధ్యమవుతుంది" పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరుడు క్రమ శిక్షణతో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పిలుపునిచ్చారు. రహదారి భద్రతను మెరుగుపరిచేందుకు అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తున్నామని, గ్రామ స్థాయిలో కూడా రోడ్డు సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేశామని తెలిపారు.జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై సామాజిక చైతన్యం తీసుకురావడంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, డ్రైవర్ల సంఘాలు మరియు స్వచ్ఛంద సంస్థలు చురుగ్గా పాల్గొనాలని కోరారు. జిల్లాలోని గత ప్రమాద గణాంకాలను పరిశీలించి, అత్యధికంగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించామని, అక్కడ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. పౌరుల ప్రాణాల రక్షణే ధ్యేయంగా పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని, ప్రమాద రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం అని స్పష్టం చేశారు.



## కార్యకర్తలకు ధైర్యం చెప్పాలని ఉద్దేశమే..!

### ఎమ్మెల్యే మక్కాన్సింగ్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు వివరణ

**మంథని, (జనంసాక్షి) :** తమ సహచరులు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ సోమవారం మాట్లాడిన తీరు.. అక్కడున్న కొత్త మంది కార్యకర్తలను బెదిరింపులకు గురిచేస్తున్నారని వారికి తెలుపగా వారు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఉన్నారని కార్యకర్తలకు ధైర్యం చెప్పాలని ఉద్దేశంతో అన్నారని ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ శాంతి పరులు అని, వేరే ఉద్దేశం ఏమీ లేదని మంథనిలో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ వివరణ ఇచ్చారు.

## ప్రతి ఆడబిడ్డ కళ్ళలో సంతోషం చూడడమే లక్ష్యం

- రామగుండం ఎమ్మెల్లే ఎంఎస్ రాజ్ ఠాకూర్
- ప్రజా సేవకునిగా.. అభివృద్ధికి వారధిగా ఎల్లవేళలా అండగా ఉంటా



**అంతర్గాం, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** స్థానిక గాంధీనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం అంతర్గం మండలంకు చెందిన 26 కళ్యాణ లక్ష్మి, 2 షాదీ ముబారక్ చెక్కులను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పంపిణీ చేశారు. ఎక్కడ కూడా పేద కుటుంబం లేకుండా చేయడమే నా లక్ష్యం అన్నారు.అంతర్గం మండలంలో రెండు కోట్లతో పాలకుర్తి మండలం లో రెండు కోట్లతో మహిళ భవన్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేస్తామని ఎం ఎస్ రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు. రామగుండం నగరానికి అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్నామన్నారు. ప్రతి నిరుపేద కుటుంబాలను గుర్తించి తెలంగాణ ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి అందే విధంగా చేస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి గల్లీలో రోడ్లు..డ్రైనేజీ, లైటింగ్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారూ.జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు కూడా సహకరించాలనీ కోరారు. రామగుండంలో 1ఞ800 విద్యుత్ పవర్ ప్లాంట్ తీసుకో వస్తున్నామని, అదేవిధంగా సింగరేణి 25 కోట్ల నిధులతో సింగర్ అనే క్వార్టర్స్ ఏరియాలో రూట్స్, డ్రైనేజి వేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య,కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులు, అధికారులు,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## సిలిండర్ల కోసం గ్రామస్తుల హడావిడి

### వాహనాన్ని చుట్టుముట్టి సిలిండర్లను తీసుకెళ్లిన వైనం





**శివ్వంపేట ఏప్రిల్ 14 జనంసాక్షి :** మండల పరిధిలోని దొంతి గ్రామంలో గ్యాస్ సిలిండర్ల కొరత ఉద్రిక్త పరిస్థితులకు దారితీసిందనీ శ్రీ వెంకటరమణ భారత్ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది వినియోగదారులకు సిలిండర్లు పంపిణీ చేయడానికి గ్రామానికి చేరుకున్న సమయంలో ఈ ఘటన ఆదివారం జరిగింది. గ్రామంలోని పలువురు లబ్ధిదారులు గ్యాస్ కోసం ముందుగా బుకింగ్ చేసుకోవడానికి ప్రయత్నించినప్పటికీ బుకింగ్ నమోదు కాకపోవడంతో సిలిండర్లు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. ఈ సమయంలో సిలిండర్ల లోడ్ తో గ్రామానికి వచ్చిన గ్యాస్ వాహనాన్ని కొందరు గ్రామస్తులు ఒక్కసారిగా ముందుకు వచ్చి అడ్డుకొని, సిలిండర్లను వాహనం చూట్టు ముట్టి సిలిండర్లను తీసుకెళ్లినట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది. అయితే విషయం తెలుసుకున్న పోలీసులు వెను వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని ఆరా తీశారు. అయితే ప్రాథమికంగా మూడు సిలిండర్లు తీసుకెళ్లినట్లు గుర్తించగా, వాటిలో రెండు సిలిండర్లను పోలీసులు రికవరీ చేసినట్లు తెలిపారు. మరో సిలిండర్ ఇంకా రికవరీ చేయాల్సి ఉందన్నారు. గ్యాస్ బుకింగ్ వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోవడం వల్ల గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ ఉన్నతాదికారులు స్పందించి, ఈ గ్యాస్ కొరత సమస్యను పరిష్కరించి, వినియోగదారులకు న్యాయం చేయాలని, అలాగే సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని దొంతి గ్రామస్థులతో పాటు మండల ప్రజలు కోరుతున్నారు. యుద్ధం కారణంగా భారతదేశంలో గ్యాస్ కొరత ఏర్పడుతుందని అభద్రతాభావంతో ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా చాల గ్రామాలలో గ్యాస్ సిలిండర్ల కోసం గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద, సిలిండర్ల గోదాముల వద్ద జనం పెద్ద ఎత్తున గుమిగూడి క్యూలైన్లు కడుతున్నారు.

## ప్రాణం విలువైంది.. రోడ్డు భద్రత అందరి బాధ్యత

### సురక్షిత, రోడ్డు ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించాలి : పెద్దపల్లి డీసీపీ రామ్‌రెడ్డి



**గోదావరిఖని, మార్చి 21 (జనం సాక్షి):** వాహనదారులు సురక్షితంగా ప్రయాణించి ప్రాణాలతో ఇంటికి చేరుకోవాలని, రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.

రామగుండం పోలీస్ కమిషనరేట్ గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇంద్రనగర్‌లో అరైవ్ లైవ్ కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని పట్టణంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని గోదావరిఖని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, రామగుండం మేయర్ మహంకాళి స్వామి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఏసీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి నుంచి వాహనం మీద బయలుదేరి పని ముగించుకుని మరలా తిరిగి ఎలాగైనా కాదు.. ప్రాణాలతో సురక్షితంగా ఇంటికి చేరుకోవాలన్నారు. ఇటీవల గోదావరిఖనిలో జరిగిన పలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం డ్రైవర్ల నిర్లక్ష్యమేనని తెలిపారు. ర్యాష్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా బైక్ నడపడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, సెల్‌ఫోన్ ఉపయోగించడం వంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తున్నాయని చెప్పారు. వాహనదారులు తమ భద్రత కోసం, తమ కుటుంబాల కోసమే ట్రాఫిక్ నియమాలు పాటించాలని కోరారు. డీసీపీ రామ్ రెడ్డి మాట్లాడుతూ రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రాంగ్ రూట్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్‌ఫోన్ ఉపయోగించడం వంటి చర్యలను పూర్తిగా నివారించాలని సూచించారు. ప్రజల సహకారం లేకుండా పోలీసుల ప్రయత్నాలు ఫలించవని, అందరూ కలిసి పనిచేస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాల వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టి గంజాయి రహిత ప్రాంతంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

రామగుండం మున్సిపల్ 46వ డివిజన్ పోలీస్ ఆఫీసర్ రమేష్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా నిర్లక్ష్యమైన డ్రైవింగ్ చేస్తూ ప్రాణాలను కోల్పోయి గాయాలపాలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ఏసీపీ ఎం.రమేష్, బ్లూ క్లాత్స్, పెట్రో కార్ సిబ్బంది, 46వ డివిజన్ అధ్యక్షుడు అనిల్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని, మిగతా వారితో పాటించేలా చేస్తామని ప్రమాద రహిత ప్రాంతంగా ఏర్పాటుకు తమ వంతు కృషి చేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు.

### గ్రామీణ క్రీడాకారుల్లో ప్రతిభను

## వెలికి తీసేందుకు ప్రోత్సాహం అందిస్తాం

- ఐపీఎల్ తరహాలో కేపీఎల్ నిర్వహించడం అభినందనీయం
- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** గ్రామీణ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వపరంగా, తమ వంతు ప్రోత్సాహం అందిస్తామని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులు ప్రతిభను వెలికి తీసేందుకు ఐపీఎల్ తరహాలో కమాన్ పూర్ ప్రీమియర్ లీగ్ ( కేపీఎల్ ) క్రికెట్ పోటీలను నిర్వహించడం అభినందనీయమని, ఫ్రాంచైజ్ లను నిర్వాహకులను మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకంగా అభినందించారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల స్టేడియంలో శ్రీపాదరావు స్మారక కమాన్ పూర్ లీగ్ (కేపీఎల్) పోటీలను ఆయన బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎనిమిది జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ... తాను బ్యాడ్మింటన్ రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్నానని క్రీడలను ప్రోత్సహించడమే తమ ధ్యేయమని అన్నారు, కమాన్ పూర్ లో స్థల సేకరణ చేస్తే ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తానని అన్నారు,. మనదేశంలో క్రికెట్ ప్రాచుర్యం పొందిందని చాలామంది భారతీయులు క్రికెట్ ను అభిమానిస్తారని పేర్కొన్నారు. 28 రోజులపాటు కమాన్ పూర్ మండల కేంద్రంలో కేపీఎల్ పోటీలతో యువతకు ఉత్సాహాన్ని అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఈ కార్యక్రమంలో ఫ్రాంచైజీలు సయ్యద్ అన్వర్, ఇనగంటి రామారావు, ముస్త్యాల దామోదర్, అంబీరు శ్రీనివాస్, పీట్ల గోపాల్, రెబల్ రాజ్ కుమార్, కుక్క కుమార్, మెహరాజ్ మహమ్మద్, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, సర్పంచులు రంగు సత్యం ,శీలారపు మల్లయ్య, బంగారు కళ్యాణి ,పోనగంటి కుమార్, ఉప సర్పంచ్ లు రఫిక్ సోహెల్, ఒడ్నాల శ్రీనివాస్, అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## గ్యాస్ కోసం వినియోగదారులకు తప్పని తిప్పలు



**పుల్కల్, ఏప్రిల్ 14 (జనంసాక్షి):** గ్యాస్ కోసం వినియోగదారులకు తిప్పలు తప్పడం లేదు. మంగళవారం ఉదయం 4 గంటల నుంచే మండలంలోని గొంగులూరు లో ఉన్న గోదాంకు అధిక సంఖ్యలో బారులు తీరారు. షాప్ నిర్వాహకులు తగినంత స్టాకు అందుబాటులో లేకపోవడం వల్లనే ఇబ్బందులు ఎదురవుతున్నాయని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేశారు.గోదాం వద్ద వినియోగదారులు గంటల తరబడి క్యూలో నిలబడ్డారు.అంతటితో ఆగకుండా రెవెన్యూ అధికారులకు నిర్వాహకుల పై ఫిర్యాదు చేశారు. తగినంత గ్యాస్ అందజేయకపోవడం వల్లే ఎన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసేదేమీ లేక నా యొక్క తాసిల్దార్ సతీష్ కుమార్ వెంటనే గ్యాస్ గోదాం వద్దకు చేరుకుని స్మరణ సాయి గ్యాస్ ఏజెన్సీస్ వాళ్లను వినియోగదారులకు తగినంత గ్యాస్ అందజేయాలని వారికి సూచించారు. వినియోగదారుల బాధలు తెలుసుకొని డిసిఎస్ఓ తో ఫోన్లో మాట్లాడి వినియోగదారులకు తగినంత గ్యాస్ సిలిండలను సప్లై చేయాలన్నారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తదితకుండ 40 నుంచి 50 సిలిండర్ లు నిల్వ ఉంచాలన్నారు. గ్యాస్ బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు సమయానికి డెలివరీ అందించాలని వారికి సూచించారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి : ఎమ్మెల్యే కాలె యాదయ్య

**శంకర్ పల్లి, ఏప్రిల్ 14(జనం సాక్షి) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన "రన్ ఫర్ నాలెడ్జ్" కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగపురం టవర్ నుండి శంకర్‌పల్లి అంబేద్కర్ విగ్రహం వరకు, అంబేద్కర్ అభిమానులు,నాయకులు,ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ...డాక్టర్ అంబేద్కర్ ఆలోచనలు, విద్యపై ఆయన ఇచ్చిన ప్రాధాన్యత ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా ఉండాలని, సమాజంలో సమానత్వం మరియు విద్యాభివృద్ధి కోసం ఆయన చూపిన మార్గాన్ని అందరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# రోడ్డు నిబంధనల పాటనే ప్రాణరక్ష

- కరీంనగర్ జిల్లాలో ఘనంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమం
- గతేడాది 200 మంది మృతి - హెల్మెట్ తప్పనిసరి అన్న సీపీ గౌస్ ఆలం
- ప్రమాద బాధితులను ఆదుకుంటే రూ. 25 వేల రివార్డు



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా, జిల్లా పోలీస్ శాఖ, రెవెన్యూ, రవాణా శాఖల సమన్వయంతో మంగళవారం కరీంనగర్ కోర్టు చౌరస్తాలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం విశిష్ట అతిథులుగా పాల్గొని, రహదారి భద్రతపై ప్రజలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీపీ గౌస్ ఆలం 'అరైవ్ అలైవ్' కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ చిత్రా మిశ్రా అందరితో రోడ్డు నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై సీపీ ఆందోళన వ్యక్తం చేశారు. గతేడాది జిల్లాలో రోడ్డు ప్రమాదాల వల్ల 200 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో అధిక శాతం ద్విచక్ర వాహనదారులే ఉండటం విచారకరం అని, హెల్మెట్ ధరించకపోవడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం వల్లే ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని, పోలీసుల నిరంతర నిఘా, చర్యల వల్ల జిల్లాలో ప్రమాదాల రేటు 17 శాతం తగ్గిందని తెలిపారు. ప్రమాదం జరిగిన 'గోల్డెన్ అవర్'లో బాధితులను ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడిన వారికి ప్రభుత్వం రూ. 25 వేల నగదు బహుమతి అందజేస్తుందని సీపీ తెలిపారు.

రహదారి ప్రమాద బాధితుల కోసం ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సీపీ వివరించారు. ఎంపిక చేసిన ఆసుపత్రుల్లో ప్రమాద బాధితులకు రూ. 1.5 లక్షల వరకు ఉచిత నగదు రహిత చికిత్స అందుబాటులో ఉందని, హిట్ అండ్ రన్ కేసుల్లో బాధితులకు ప్రభుత్వం తరపున ప్రత్యేక ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, పోలీస్ సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకున్నారు.

# రామగుండం ఎమ్మెల్యేపై బిఆర్ఎస్ ఫిర్యాదు

- ప్రజా పాలనా.. ప్రజల పాలిట ప్రజా కంటక పాలనా
- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి



**గోదావరిఖని, జనంసాక్షి :**

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నియంత పాలనకు.. ప్రజా కంటక పాలనకు నిదర్శనం రామగుండం నియోజకవర్గంలో ప్రజలను, వ్యాపారులను బెదిరిస్తూ, అక్రమంగా అర్ధరాత్రి కూల్చివేతలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వ్యాల్ల హరీష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మంథనిలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి అండదండలతో మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో మా పాలనను ఎదిరించిన, మేము చేసే పనులను ప్రశ్నించిన అడ్డంగా నరుకుతామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గూండా లాగ మాట్లాడడం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధిగా కాకుండా చట్టాన్ని ఉల్లంఘించి ప్రవర్తించడం నేరమని వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ మేరకు మంగళవారం గోదావరిఖని వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసేందుకు వెళుతుండగా ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఫిర్యాదు తీసుకునేందుకు కూడా స్థానిక పోలీసులు భయభ్రాంతులకు గురవడం శోచనీయమని అన్నారు. రామగుండంలో ప్రజా పాలన గాడి తప్పిందని, ఓటేసినందుకు ప్రజలను నరకడమా.. ప్రశ్నించే ప్రతిపక్ష గొంతులను నరకడమా..? కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలని హరీష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఒకపక్క రామగుండంలో చీకటి అధికారులను పంపించి ఇల్లు కూలుస్తామని బెదిరిస్తున్నారని గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్లో ద్వారా ఎమ్మెల్యే మాటకు ఎదురు చెబితే చంపుతామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రామగుండం నియోజకవర్గం ఉద్యమాలకు పురిటి గడ్డ అని ప్రశ్నించే తత్వం మొదలైతే రాజ్ ఠాకూర్ తట్టుకోలేడని గతంలో ఏం జరిగిందో ఎమ్మెల్యేకు భజన చేసే కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలని అన్నారు. ప్రజలే కదా అని చిన్న చూపు చూస్తే ప్రజా ఉద్యమాలు నడిపిన గడ్డ గోదావరిఖని అడ్డా అనేది గుర్తుతెరగాలని ప్రజలకు సేవ చేసే ప్రతినిధిగా మాట్లాడాలి తప్ప పదవి ఉంది అని అహంకారంతో గూండా గిరి లా మాట్లాడితే.. ప్రజలు సహించరని అవకాశం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో... బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహిద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్, బొబ్బిలి సతీష్, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, నడిపల్లి సాయి, రోడ్డ సంపత్, రాజకుమార్, సురేందర్ సాయిచరణ్ , చిట్టవేణి వేణు, సార్ల ఉదయ్, నరేష్, కొండా సురేష్, పోయిల రవి, అనిల్, యుగంధర్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతికూలతలపై స్ఫూర్తిదాయక విజయానికి అంబేద్కర్ జీవితం నిదర్శనం

## రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా

- లోక్‌భవన్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు
- అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులు అర్పించిన గవర్నర్



**హైదరాబాద్, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** ప్రతికూలతలపై స్ఫూర్తిదాయక విజయానికి అంబేద్కర్ జీవితం నిదర్శనమని రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం లోక్‌భవన్‌లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్‌ను భారతదేశపు గొప్ప పుత్రులలో ఒకరిగా, రాజ్యాంగ ప్రధాన రూపశిల్పిగా అభివర్ణించారు. 'ప్రతికూలతలపై మానవ స్ఫూర్తి సాధించిన విజయానికి అంబేద్కర్ జీవితం నిదర్శనం అన్నారు. దార్శనిక సంఘ సంస్కర్త, ప్రముఖ న్యాయకోవిదుడైన ఆయన న్యాయం, సమానత్వం, అణగారిన వర్గాల సాధికారతకు జీవితాన్ని అంకితం చేశారు. పేదలు, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు ఆయన విశేష కృషి చేశారని కొనియాడారు. రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమమైనదని పేర్కొన్న గవర్నర్, రాజ్యాంగ ఆదర్శాల పట్ల ప్రతి పౌరుడూ నిబద్ధతను పునరుద్ఘాటిం చాలన్నారు. "బాబాసాహెబ్ ప్రతిపాదించిన ఐక్యత, సౌభ్రాతృత్వ స్ఫూర్తితో ముందుకు సాగాలి. దేశ వైభవాన్ని పునరుద్ధరించడానికి, అందరికీ న్యాయమైన, సమ్మిళిత సమాజాన్ని నిర్మించడానికి సమిష్టిగా కృషి చేద్దాం" అని యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిఎం దాన కిషోర్, లోక్‌భవన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంబ్కేదర్ సిద్ధాంతం వల్లే స్వరాష్ట్రం

- అంబేద్కర్ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి
- మంత్రి లక్ష్మణ్ కుమార్



**హైదరాబాద్ (జనంసాక్షి) :** చిన్న రాష్ట్రాల ఏర్పాటు దేశాభివృద్ధికి దోహద పడుతుందన్న అంబేద్కర్ పేర్కొన్న సిద్ధాంతం ప్రకారమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు దొరల, నియంతృత్వ పాలనకు ముగింపు పలికి మార్పు కోరుకుని ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. తమ ప్రభుత్వంలో దళిత వర్గాల నాయకులకు పెద్దపీట వేస్తున్నామని, తాను ఒక సాధారణ కార్యకర్త నుంచి మంత్రి స్థాయికి ఎదిగానని, ఇదే నిదర్శనమన్నారు. మంగళవారం డా. బీ.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకల సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ దగ్గర అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రభుత్వం నిర్వహించింది. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ ప్రభుత్వం దళిత, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించేందుకు డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామన్నారు. తెలంగాణలో దళిత, గిరిజన, బీసీ, మైనార్టీ వర్గాలకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి నియోజకవర్గంలో సుమారు 25 ఎకరాల్లో రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చెప్పారు. ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా దళిత విద్యార్థులు సివిల్స్ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబర్చి ఐఏఎస్, ఐపీఎస్ తో పాటు గ్రూప్-1, 2, 3, 4 వంటి పోటీ పరీక్షల్లో విజయాలు సాధిస్తున్నారని మంత్రి కొనియాడారు. 125 ఏళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి రూ.1000 కోట్ల నిధులు కేటాయించిం దన్నారు. తెలంగాణ పాఠ్యాంశాల్లో అంబేద్కర్ చరిత్రను చేర్చాలని సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి విజ్ఞప్తి చేశారు. ఇది భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ లు మాట్లాడారు. కాగా, ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ దళిత జాతులకు చెందిన సాంప్రదాయ కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా కొమ్ము నాట్యం, డప్పు కళాకారుల ప్రదర్శన లు, మాదిగ దండోరా, బుర్రకథ, ఓగుడు, జాంబపురాణం వంటి ఎస్సీ కమ్యూనిటీ కళలు, వాటి వైవిధ్యభరిత రూపాలు ప్రేక్షకు లను విశేషంగా ఆకట్టుకు న్నాయి. ప్రముఖ ప్రజా గాయకులు ఏపూరి సోమన్న, పల్లె నర్సింహులు, 57 ఉపకులాల సాంస్కృతిక కళారూపాలు ఆటపాటలతో సభను ఉత్సాహ భరితంగా మార్చాయి. అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంఎస్ఎస్ స్థాపకులు బైరీ నరేష్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పీఠికను పఠించారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.


# యూపీలో కార్మికుల కనీస వేతనంపై 3వేలు పెంపు

## కార్మికుల ఆందోళన నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయం

**లక్నో, ఏప్రిల్14 (జనంసాక్షి) :** ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కార్మికుల కనీస వేతనాలను రూ.3వేలు వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. కనీస వేతనం పెంచాలంటూ నోయిడా, ఘజియాబాద్‌లోని కార్మికులు చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. నోయిడా, ఘజియాబాద్‌లలోని నైపుణ్యం లేని కార్మికుల నెలవారీ వేతనాలు రూ.11,313 నుంచి రూ.13,690కి పెంచింది. ఇవి ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించింది. ఇతర రంగాల కార్మికులకు కూడా వేతనాలు పెంచుతున్నట్లు పేర్కొంది. అయితే, మున్సిపల్ కార్పొరేషన్లు, జిల్లాల్లో ఈ వేతన పెంపు వేరువేరుగా ఉంటుందని స్పష్టంచేసింది. ఇది తాత్కాలిక నిర్ణయం మాత్రమేనని.. వేతన మండలి సమగ్ర సమీక్ష తర్వాత దీనిపై పూర్తి నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించింది. నోయిడాలో మంగళవారం కూడా ఆందోళనలు చెలరేగాయి. తక్కువ వేతనాలకు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్న కార్మికులు, పోలీసుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో కొందరు రాళ్ల దాడికి పాల్పడ్డారు. రంగంలోకి దిగిన పోలీసులు నిరసనకారులను చెదరగొట్టి ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించారు. వేతనాలు పెంచాలంటూ సోమవారం నోయిడాలో వేల మంది కార్మికులు ఆందోళన చేపట్టారు. కొంతసేపటికే అవి హింసాత్మకంగా మారాయి. పోలీసుల పైకి రాళ్లు రువ్వడంతో సహా కార్లు తగలబెట్టడం, రహదారులను దిగ్బంధించడం వంటివి చోటుచేసుకున్నాయి. పరిశ్రమలోని సీసీటీవీ దృశ్యాల ఆధారంగా హింసాత్మక ఘటలనకు పాల్పడిన 300 మందికి పైగా నిరసనకారులను పోలీసులు అరెస్టు చేశారు. మరో 100 మందిని విచారణ కోసం అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. కాగా.. ఇక్కడ ఇటీవల పాకిస్థాన్ ఉగ్రవాదులతో సంబంధాలున్నాయనే ఆరోపణలతో కొందరు వ్యక్తుల అరెస్టులు జరిగాయి. ఈ క్రమంలో తాజా ఘర్షణల్లో పాక్ ప్రమేయం ఉందేమోనన్న కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నామని ఉత్తరప్రదేశ్ కార్మికశాఖ మంత్రి అనిల్ రాజ్‌భర్ పేర్కొన్నారు.

# విదేశీ ఉద్యోగాల పేరుతో మోసాలు

- ముఠా గుట్టురట్టు చేసిన పోలీసులు



**హైదరాబాద్, ఏప్రిల్14 (జనంసాక్షి) :** విదేశీ ఉద్యోగాల పేరుతో మోసాలు చేస్తున్న ముఠా గుట్టురట్టు చేశారు . ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ ద్వారా విదేశీ ఉద్యోగాల ప్రచారం చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు కేటుగాళ్లు. ఎటువంటి అనుమతులు లేకుండా ఓవర్సీస్ కన్‌స్టలెన్సీలను నడుపుతూ గ్రీస్, రుమేనియా దేశాల్లో ఉద్యోగాల పేరుతో లక్షలు దండుకుంటున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే విదేశీ ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ట్రివియల్ చాప్టర్ సంస్థకు చెందిన నిరుపమ, అరుణ్ రాజ్ లను జూబ్లీహిల్స్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. గ్రీస్, రొమేనియా ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి రూ.50 వేల నుంచి రూ4 లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు గుర్తించారు. బాధితులను నమ్మించేందుకు నకిలీ వర్క్ ఆథరైజేషన్ లెటర్ ఇస్తూ మోసం చేస్తున్నారు. లైసెన్స్ లేకుండానే ఓవర్సీస్ కన్‌స్టలెన్సీ నడుపుతున్న ఈ ముఠా.. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ ద్వారా విదేశీ ఉద్యోగాల ప్రచారం చేస్తూ నిరుద్యోగులను ఆకర్షిస్తున్నారు. ఈ కేసులో మరో 8మంది నిందితులకోసం గాలింపు చర్యలు చేపట్టారు పోలీసులు. ఇప్పటికే కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా ఈ ముఠాపై పలు కేసులు ఉన్నట్లు గుర్తించారు. విదేశాల్లో ఉద్యోగ ఆఫర్లు నకిలీవో, ఒరిజినల్ వో పోర్టల్‌లో ఏజెంట్ల వివరాలు చెక్ చేసుకోవాలని నిరుద్యోగులకు పోలీసులు సూచిస్తున్నారు.

# రిక్షా, ట్యాక్సీ డ్రైవర్లకు మరాఠీ రావాల్సిందే..

- మహారాష్ట్ర ప్రభుత్వం ఆదేశం.. మే 1 నుంచి అమలు

**ముంబై (జనంసాక్షి) :** మాతృభాష అమలు విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై మహారాష్ట్రలో రిక్షాలు, ట్యాక్సీలు నడిపే డ్రైవర్లకు మరాఠీ భాష రావాల్సిందే అంటూ ఆదేశాలు జారీ చేసింది. అయితే, ఈ నిర్ణయం మాతృభాషను అమలు చేయాలనే ఆలోచనకన్నా.. ప్రయాణికులు పడుతున్న ఇబ్బందుల్ని దృష్టిలో పెట్టుకుని తీసుకున్నట్లుగా కనిపిస్తోంది. మహారాష్ట్రలో మే 1 నుంచి రిక్షాలు, ట్యాక్సీలు నడిపే డ్రైవర్లకు మరాఠీ భాషపై కనీస అవగాహన ఉండాలని రాష్ట్ర మంత్రి ప్రతాప్ సర్నాయక్ తెలిపారు. ఈ అంశంపై రాష్ట్రవ్యాప్త కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. రవాణా శాఖ దీనిపై స్పెషల్ డ్రైవ్ చేపడుతుందని, ఈ మేరకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. కనీస మరాఠీ భాష మాట్లాడటం, అర్థం చేసుకోవడం రాని డ్రైవర్ల లైసెన్సులు రద్దు చేస్తామని ఆయన హెచ్చరించారు. "మే 1న మహారాష్ట్ర దినోత్సవం. ఆ రోజు నుంచి రాష్ట్రంలో లైసెన్స్ కలిగిన డ్రైవర్లకు మరాఠీ తెలిసి ఉండాలి. దీనిపై రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు చేపడతాం. 59 ప్రాంతీయ, ఉప ప్రాంతీయ కార్యాలయ పరిధిలో రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లు టెస్టులు పాసవ్వాలి. మరాఠీ రాయడం, చదవడం వచ్చి ఉండాలి" అని మంత్రి ప్రతాప్ సర్నాయక్ అన్నారు. డ్రైవర్లతో కమ్యూనికేషన్ సందర్భంగా ప్రయాణికుల నుంచి వచ్చిన వేలాది ఫిర్యాదుల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# అజ్మీర్ దర్గాకు కల్వకుంట్ల కవిత చాదర్

## రాజకీయ పార్టీ ఏర్పాటు నేపథ్యంలో చాదర్ పంపిన జాగృతి అధ్యక్షురాలు




**హైదరాబాద్ (జనంసాక్షి) :** రాజస్థాన్‌లోని అజ్మీర్ దర్గాకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చాదర్ పంపారు. మంగళవారం బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి మైనార్టీ నాయకులకు అందజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అజ్మీర్ షరీఫ్ లోని ఖ్వాజా గరీబ్ నవాజ్ (ర.అ) దర్గాను దర్శించుకుని మొక్కు చెల్లించుకుంటానని తెలిపారు. తెలంగాణ ప్రజల పోరాట పటిమ, ఖ్వాజా గరీబ్ నవాజ్ సహా ఆ దేవుళ్ల ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అజ్మీర్ దర్గాకు వెళ్లి మొక్కు చెల్లించుకున్నానని, తెలంగాణలో కొత్త రాజకీయ శక్తిగా జాగృతి ఆవిర్భవించబోతున్న నేపథ్యంలో ఖ్వాజా గరీబ్ నవాజ్ ఆశీస్సులు తీసుకోవడానికి చాదర్ పంపుతున్నానని తెలిపారు. తెలంగాణ జాగృతి మైనార్టీ నాయకులు అజ్మీర్ కు వెళ్లి ఈ చాదర్ ను సమర్పిస్తారని, ఖ్వాజా గరీబ్ నవాజ్ ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సుఖ సంతోషాలు వెల్లివిరియాలని కోరారు.

# ఎయిర్‌పోర్టుల నిర్మాణంలో తెలంగాణకు అన్యాయం

- పలుమార్లు కోరినా పట్టించుకోని కేంద్రప్రభుత్వం
- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**పెద్దపల్లి, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** తెలంగాణకు కేంద్రం ఎలాంటి నిధులు మంజూరు చేయాడంలేదని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. కొత్త విమానాశ్రయాల గురించి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని.. ఈ విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 9 విమానాశ్రయాలు ఉండగా తెలంగాణకు కేవలం ఒకటే విమానాశ్రయం ఉందని.. అయినా కేంద్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. మంగళవారం మంథని పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి, శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి తెలంగాణకు ఎన్ని నిధులు కేటాయించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు రావలసిన నిధుల పట్ల కేంద్ర మంత్రులు ప్రశ్నించడం లేదన్నారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన కేంద్ర మంత్రులు అమరావతి అభివృద్ధికి నిధులు కేటాయించాలని పార్లమెంట్‌లో మాట్లాడుతున్నారే తప్ప తెలంగాణ గురించి మాట్లాడడం లేదని ఆరోపించారు. రామగుండంలో సింగరేణి కార్మికుల కోసం ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయడం లేదని ఆరోపించారు. దీనిపై పార్లమెంట్లో గళం విప్పుతామని తెలిపారు. సింగరేణి రిటైర్డ్ కార్మికుల పెన్షన్లు పెంచడం కొరకు పోరాటం చేస్తామని తెలిపారు. కొన్ని రోజులుగా విద్యుత్ కార్మికులు చేస్తున్న సమ్మె గురించి సీఎం రేవంత్ కి వివరించి.. వారి సమస్యలు నెరవేరే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# అంబేద్కర్ రాజ్యాంగం పేదవాడి చేతిలో బ్రహ్మాస్త్రం

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**తిప్పర్తి,ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో 70 లక్షల రూపాయల వ్యయంతో తిప్పర్తి జంక్షన్ లో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ల కాంస్య విగ్రహాలను ఆయన ఆవిష్కరించారు. అంతేకాక 10 కోట్ల 75 లక్షల రూపాయల వ్యయంతో సుందరీకరించిన తిప్పర్తి జంక్షన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహిళల ఓటు హక్కు , అందరి చదువు కోసం ఎంతో కృషి చేశారని, అభివృద్ధి చెందేందుకు చదువే ముఖ్యమని అన్నారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని అందరూ చదువుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, విద్యాభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని, నల్గొండ నియోజకవర్గానికి సంబంధించి నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బీసీ కాలనీలో నిర్మిస్తున్న యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఈ డిసెంబర్ చివరినాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించే ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే నియోజకవర్గానికి ఒకటి చొప్పున పబ్లిక్ స్కూల్ కూడా ఏర్పాటు చేయనున్నామని, గ్రామాలకు బస్సులు ఏర్పాటు చేసి వారి ఇంటి వద్ద నుండి విద్యార్థులను తీసుకువెళ్లి తీసుకువచ్చేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. ముందుగా నియోజకవర్గానికి ఒక పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తామని, ఇకపై ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీష్ మీడియం రెండు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. తిప్పర్తి మండలంలో రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరిగిందని, లబ్ధిదారులకు 135 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వగా, మరో 100 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, మొత్తం మొత్తం 235 ఇండ్లు నెల రోజుల్లో లబ్ధిదారులకు ఇవ్వనున్నామని తెలిపారు. అలాగే కోటి రూపాయల వ్యయంతో తిప్పర్తి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించడం జరుగుతున్నదని, ఇటీవలే 5 మహిళా సంఘాలకు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంజూరు చేయడం జరిగిందని, రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. రోడ్లు, సంక్షేమ కార్యక్రమాలు అమలతో పాటు, ప్రత్యేకించి పిల్లల చదువు కోసం తన వంతు సహకరిస్తానని, అభివృద్ధితోపాటు ,విద్య అత్యంత అవసరం అని అన్నారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయానికి ప్రతీక అని, అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారని, విద్య ,స్త్రీ పురుష సమానత్వానికి కృషి చేశారని అన్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తిని ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ముందుకు తీసుకు వెళు తున్నామని చెప్పారు . నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకిరి రమేష్, సర్పంచు రజిత ,వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, తదితరులు మాట్లాడారు.రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి, డి ఈ గణేష్ ,డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి, పాశం రామ్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నిధుల దుర్వినియోగంపై కలెక్టర్ సీరియస్

- ముగ్గురు పంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్

**నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లాలో ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సస్పెండ్ చేశారు. ప్రభుత్వం జారీ చేసిన 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లు, ఈ-గ్రామ్ స్వరాజ్ పోర్టల్ మార్గదర్శకాలను పాటించకుండా నిధుల దుర్వినియోగానికి పాల్పడుతూ, విధి నిర్వహణలో తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శించి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వంగూరు మండలం పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎ÷ం పంచాయతీ కార్యదర్శి పి.కిషన్, కొల్లాపూర్ మండలం పరిధిలోని సింగోటం గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎఎఎ పంచాయతీ కార్యదర్శి పి. అర్జునయ్య, అలాగే కొల్లాపూర్ మండలం అంకిరావుపల్లి గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎఎఎ పంచాయతీ కార్యదర్శి ఆర్. ప్రేమచంద్‌లను విధుల నుండి సస్పెండ్ సస్పెండ్ చేశారు. అదేవిధంగా పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించిన కారణంగా వంగూరు, కొల్లాపూర్ మండలాల పంచాయతీ అధికారులకు షోకాస్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఓఆర్ఆర్‌పై ప్రమాదం

- ఇద్దరు మృతి



**హైదరాబాద్, ఏప్రిల్14 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా పెద్దఅంబర్‌పేట వద్ద ఔటర్ రింగ్‌రోడ్డు పై ప్రమాదం జరిగింది. మొక్కలకు నీళ్లు పోస్తున్న ట్యాంకర్‌ను కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా.. ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు.

# నేడు ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల

**అమరావతి, ఏప్రిల్14 (జనంసాక్షి) :** ఏపీలో ఇంటర్ ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను బుధవారం ఉదయం 10.31గంటలకు విడుదల కానున్నాయి. ఈ విషయాన్ని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఫలితాలను వెబ్‌సైట్లలోనూ పొందొచ్చు. అలాగే, మనమిత్ర ద్వారా వాట్సప్‌లోనూ (9552300009) ఈ ఫలితాలు పొందొచ్చని మంత్రి పేర్కొన్నారు. ఏపీలో ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభమైన ఇంటర్ పబ్లిక్ పరీక్షలు మార్చి 23 వరకు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ప్రథమ సంవత్సరంలో తీసుకొచ్చిన సంస్కరణల కారణంగా పరీక్షల నిర్వహణకు నెల సమయం పట్టింది. దీంతో మూల్యాంకనం పూర్తి కావడంలో కొంత ఆలస్యమైనప్పటికీ అనుకున్న సమయానికన్నా ముందే ఫలితాలను విడుదలకు సిద్ధం చేయడం విశేషం. ఏపీ ఇంటర్ ఫలితాలతో పాటు దీనికి సంబంధించిన అప్‌డేట్స్‌ను వెబ్‌సైట్ ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at Flat No. 301, 8-2-273, 276 & 277, 3rd Floor,Pavani Estate, Indradhanush Complex,Road No. 2, Banjara Hills,Hyderabad – 500034, Telangana, Editor : M.M.RAHMAN RNI No. APTEL/2013/50370